స్వాతంత్ర్య సమరానికి ఆక్షరాయుధాలు అందించిన ఆంగ్రేజ్ దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
ఉదయం

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ ఆదివారం 30-7-89 సంపుటం:76 సంచిక:119 పుటలు:8+ ఆహ్లాదవేదిక- పుటలు:16 పేజీలు వెల:రు.1.75 పైసలు

3 22139

రాజీవ్ గాంధీ దేశద్రోహి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 : బోఫోర్స్ ఆయుధాల కొనుగోళ్లలో ముడుపులు తిని తనను తాను అమ్ముకొని దేశాన్ని తాకట్టు పెట్టిన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి దేశద్రోహి అని దేశాన్ని పరిపాలించే హక్కు, అర్హత లేని రాజీవ్‌గాంధి గద్దె నుండి దిగాలని నేషనల్ ఫ్రంట్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అన్నారు.

శనివారం ఉదయం బేగంపేట విమానాశ్రయంలో ఢిల్లీ నుండి వచ్చిన మాజీ లోక్ సభ సభ్యులకు ముఖ్యమంత్రి స్వాగతం పలికిన అనంతరం వివిధ పార్టీల కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించారు.

దేశంలో ఉన్నత పదవిలో ఉన్న "మహోన్నత వ్యక్తి" బోఫోర్స్ ఆయుధాల కొనుగోళ్లలో అవినీత అక్రమాలకు పాల్పడ్డారని కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదిక నిరూపించిందని, ఇక ఎంతమాత్రం రాజీవ్‌గాంధీకి పరిపాలించే హక్కు, అర్హత లేదని ఆయన అన్నారు.

"ప్రధాని అవినీతి- అక్రమాలకు అందరూ తల వంచుకుంటున్నారు. ఎవరు ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారో అందరూగుర్తించారు" అని ముఖ్యమంత్రి అన్నారు.

"ఇప్పటికైనా రాజకీయం కళ్లు తెరవాలి. ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరించాలి. కమిషన్‌లు, ముడుపుల విధానానికి, భ్రష్టుపట్టిన పద్ధతులకు స్వస్తి చెప్పాలి" అని ఆయన కోరారు.

రాజకీయం అనేది ఒక వ్యక్తికో సంకాదని, జాతీయ విధానం అని నాతమ్ముళ్లు నిరూపించారు. లోక్‌సభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన త్యాగమూర్తులను మీ అందరి సమక్షంలో అభివందిస్తున్నాను" అని ముఖ్యమంత్రి ఉద్రేకంగా అన్నారు.

నమస్యలను రాజకీయంగా పరిష్కరించాలని అంటూ "మనవారిని గౌరవంగా పార్లమెంటుకు పంపాము. దేశంకోసం వారు తమపదవులను త్యాగం చేసి వీరులుగా తిరిగి వచ్చారు. అపూర్వంగా జాతి గౌరవాన్ని నిలబెట్టారు" అని అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాజీనామా చేయాలని పార్లమెంటులో ప్రతిధ్వనించిన ప్రతిపక్షాల డిమాండ్ త్యాగాలు దేశంలో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చాయి. దేశ చరిత్రలోనే ఇది కనివిని ఎరగని అపూర్వ సంఘటన" అని ఆయన అన్నారు.

దేశంలో 82 కోట్లమంది ప్రజలకు ప్రతినిధిగా ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తి కామనలకోసం దేశాన్ని అమ్మిన దేశద్రోహి రాజీవ్‌గాంధి అని మరోసారి ముఖ్యమంత్రి ఉద్వేగ స్వరంతో అన్నారు.

ప్రజాస్వామ్యానికి గ్రహణం పట్టిందని ఈ గ్రహణం నుండి బయట పడాలని తాను ఏనాడో విజ్ఞప్తి చేశాను. ఆ విజ్ఞప్తికి ప్రతిపక్షాలు స్పందించాయి. ఎన్నికలు వస్తున్నాయి. మొనక్ల పండుగ ముందున్నది. మన మంతా రాజకీయ విజ్ఞత ప్రదర్శించాలని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, ఆయన మంత్రి వర్గ సహచరులు, తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు జనతాదళ్ రాష్ట్ర శాఖాధ్యక్షుడు శ్రీ పి. బాబుల్ రెడ్డి, బి. జె.పి. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అశోక్ గజపతిరాజు, తె.దె. పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ప్రభృతులు లోక్‌సభ మాజీ సభ్యులకు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం

(మిగతా 8 వ పేజీలో)

ఎన్టీఆర్ ఆరోపణాస్త్రం

ఎన్టీఆర్ సి.ఐ.ఏ.ఏజెంట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 : ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు సి.ఐ.ఎ. ఏజెంటని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆరోపించారు. ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ దేశద్రోహి అని ముఖ్యమంత్రి పేర్కొనడం పట్ల తీవ్రంగా స్పందిస్తూ శనివారం ఆయన ఈ విధంగా ఆరోపించారు.

శ్రీ రామారావు సి.ఐ.ఎ. ఏజెంటుకాపడం వల్లనే భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఏలేకరులతో చెప్పారు. ముఖ్యమంత్రి ఏజెంటు అని చెప్పడానికి ఉదహరణ వివరిస్తూ అమెరికా 220వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని మనదేశంలోని అమెరికా రాయబారి శ్రీ రామారావు సహాయంతో హైదరాబాద్‌లో జరిపారని ఆయన అన్నారు.

దీనిని బట్టి శ్రీ రామారావుకు సి.ఐ.ఎ.తో ఎంతగట్టి సంబంధాలు వున్నాయో ఋజువు అవుతున్నదని శ్రీ వెంగళరావు చెప్పారు. అమెరికా రాయబారి, మద్రాసులో అమెరికా కాన్సల్ జనరల్ హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చినా శ్రీ ఎన్.టి.ఆర్.ను కలుసుకోకుండా వెళ్లరని ఆయన తెలిపారు. వీరిరువురు హైదరాబాద్‌లోని ఒక దినపత్రిక (ఆంధ్రపత్రిక కాదు) కార్యాలయంలో కూడా గంటసేపు గడిపారని ఆయన చెప్పారు.

శ్రీ రామారావు సి.ఐ.ఎ. ఏజెంటని స్పష్టం చేసేందుకు ఆధారాలు వుంటే కేంద్రం బయటపెట్టవచ్చు కదా అంటే ముందు శ్రీ రాజీవ్ గాంధీ దేశద్రోహి అనడానికి గల సాక్ష్యాలను ఆయన్ను బయటపెట్టమనండి. మేము కూడాబయటపెడతాము అని ఆయన అన్నారు.

శ్రీ రాజీవ్ గాంధిని దేశద్రోహి అని, అవినీతి పరుడు అనే నైతిక హక్కును శ్రీ రామారావు కోల్పోయారని ఆయన విమర్శించారు. సుప్రీంకోర్టు ఒక కేసులో వ్యతిరేకంగా తీర్పు యిస్తే మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి రాజీనామా చేశారని, విమల్‌లాల్ కమీషన్ వేస్తే ఐదు నిముషాలలో తాము రాజీనామా చేశామని ఆయన చెప్పారు.

శ్రీ రామారావుపై ఏడు ఆరోపణలు హైకోర్టులో ఋజువు అయ్యాయని, అధికార దుర్వినియోగానికి, బంధు ప్రీతికి పాల్పడినట్లు స్పష్టమైన ఫుటికీ చీమకుట్టినట్లుగా కూడా లేదని శ్రీ వెంగళరావు అన్నారు. దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా మొద్దులాగ పదవి అంటిపెట్టుకని కూర్చున్నాడు అని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ వి.పి.సింగ్ కేంద్ర మంత్రి వర్గంలో వుండగా శ్రీ రామారావు పన్ను ఎగగొట్టారని తనతో స్వయంగా చెప్పి పైళ్లలోనుంచి కాగితాలు తీసి యిచ్చారని, ఇటువంటి అవినీతి పరుడా శ్రీ రాజీవ్ గాంధీని విమర్శించేది అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ రామారావు ఇక్షా 50 వేల చదరపు మీటర్ల భూమిని పట్టణ ఆస్తుల చట్టం నుంచి మినహాయింపు తీసుకున్నారని, నాచారం భూమికి మినహాయింపును తిరస్కరిం

(మిగతా 8 వ పేజీలో)

జలగం ప్రతివిమర్శ

నరేన్‌తో తెగతెంపులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29: చిన్నబ్బడు నరేన్ రాజన్‌తో తాను సంబంధాలు తెంచుకున్నానని, అతనితో విదాకులు తీసుకునేందుకు తన భార్యతరు కోర్టులో కేసు కూడా దాఖలు చేసిందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తెలిపారు. నరేన్ రావ్ వ్యవహారంలో తనకు సంబంధం అంటకడుతూ వస్తున్న వార్తలు పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. తనకు కొడుకులు కాని అల్లుళ్లు కాని లేరని, తిన్నది జీర్ణమవుతుందో లేదో చెప్పగలవు కనుక ఈ సంగతి చెప్తామని గురువారాంనాడు విలేకరులతో ఆయన అన్నారు. అందువల్ల తన అల్లుళ్లు కొడుకులు అనే దృష్టితో ఎవరూ చూడకూడదు. తనకు అటువంటి దృష్టి లేదని ఆయన అన్నారు.

నరేన్ రాజన్ పేరుమోసిన వ్యక్తి కావడం వల్ల అతనితో సంబంధాలు తెంచేసుకున్నామని ఆయన అన్నారు.

బగత్ వచ్చింది దోశ్యం చెప్పడానికా?

ఈ ప్రభుత్వం త్వరలోనే పతనమవుతుందని కేంద్ర సమాచార ప్రసారాల శాఖ మంత్రి శ్రీ పి.వి. జి. ఎల్. భగత్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ ఆయన వచ్చింది రాష్ట్రంలో పరదల పరిస్థితిని చూడడానికా లేక ఈ ప్రభుత్వం పడిపోతుందని దోశ్యం చెప్పడానికా అని శ్రీ రామారావు ప్రశ్నించారు.

శ్రీ భగత్ తనకంటే సీనియర్ రాజకీయవేత్త అయినందువల్ల ఇంతకంటే తానేమీ వ్యాఖ్యానించలేనని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎంత త్వరలో పడిపోతుందా అని ఎదురు చూస్తున్నారని శ్రీ భగత్ వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేశారు. రాజీనామా చేసిన పార్లమెంటు సభ్యులు రాష్ట్ర పర్యటనలో బి.జె.పి.తో తమ పార్టీ పొత్తుపడని సి.పి.ఎం. చేసిన ప్రకటన గురించి ప్రస్తావించగా ఈ విషయం వారితో పదిలిపెడుతున్నామని, వారు జాతీయ స్థాయిలో తమకు సహకరించినందుకు కృతజ్ఞతలని ముఖ్యమంత్రి అన్నారు.

మాజీ ఎమ్‌పీలకు ఘనస్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29: బోఫోర్స్ ఆయుధాల కొనుగోళ్లలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని 'కాగ్' నివేదికలో వెల్లడైనందున ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి రాజీనామా చేయాలని ప్రతిపక్షాల డిమాండును వ్యతిరేకించినందుకు నిరసనగా లోక్‌సభ సభ్యత్వాలకు రాజీనామా చేసి నగరానికి శనివారంనాడు ఉదయం ఢిల్లీ నుండి వచ్చిన తెలుగుదేశం, బి.జె.పి., జనతాదళ్ సభ్యులకు బేగంపేట విమానాశ్రయంలో అఖండస్వాగతం లభించింది.

రోడ్లు, ప్రాజెక్టులమరమ్మతులకు 50కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 : ఇటీవల వర్షాల వల్ల దెబ్బతిన్న ఇరిగేషన్ వనరులు, రోడ్లు మున్నగు వాటి మరమ్మత్తుల కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నపోయ, పునరావాస కార్యక్రమాల గురించి శాసన సభలోని అన్ని పక్షాల నాయకులతో శనివారం ఉదయం జరిపిన చర్చల అనంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు విలేకరులకు ఈ విషయం తెలిపారు. 450 కోట్ల నపోయం కోరుతూ కేంద్రానికి తాత్కాలిక నివేదిక పంపామని అయితే తక్షణ నపోయంగా 50 కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి సి.పి.ఐ.నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, సి.పి. ఎం.నాయకుడు శ్రీ రాఘవరెడ్డి, బి.జె.పి.నాయకుడు శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు, జనతా నాయకుడు శ్రీ నర్సిరెడ్డి, మజ్లిస్ నాయకుడు శ్రీ అమానుల్లా ఖాన్ హాజరయ్యారు. కాంగ్రెస్ తరపున శ్రీ బాగారెడ్డి హాజరుకాలేదు.

ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ జి.ఆర్.నాయర్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ సంతానం, నపోయ, పునరావాస శాఖ కమీషనర్ శ్రీ గోపాలరావు తదితర ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

కేంద్రానికి వారం రోజుల్లో పూర్తి నష్టం గురించిన తుది నివేదిక పంపిస్తామని, ఇందు కోసం వరదప్రాంతాలలో పర్యటించి ప్రభుత్వానికి సూచనలు చెయ్యాలని వివిధ పక్షాల నాయకులను తాము కోరామని శ్రీ రామారావు చెప్పారు. నపోయ కార్యక్రమాలకు ప్రత్యేకించి ఇరిగేషన్ వనరులు, రోడ్లు, వంతెనలు బాగు చేసే కార్యక్రమాల్ని పర్యవేక్షించేందుకు అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ సంతానం అధ్యక్షతన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసామని, ఇందులో శ్రీ టి.గోపాలరావు, శ్రీ శివరామకృష్ణయ్య, శ్రీ రాఘవన్ సభ్యులుగా వుంటారని ఆయన ప్రకటించారు.

వరద నష్టాలకు సంబంధించి అందిన వివరాల ప్రకారం మెదక్, కరీంనగర్, నల్గొండ, గుంటూరు, మహబూబ్ నగర్ జిల్లాలలో కూడా బాగా నష్టం జరిగిందని, అందువల్ల ఆ జిల్లాలకు కోటి రూపాయల చొప్పున డబ్బు మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇదికాక నల్గొండ జిల్లాకు 2వేలు, కరీంనగర్, గుంటూరు, మెదక్, మహబూబ్ నగర్, అనంతపురం జిల్లాలకు వేయి చొప్పున ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసామని, హైదరాబాద్ నగరంలో అదనంగా మరొక వేయి ఇళ్లను నిర్మిస్తామని ఆయన చెప్పారు. తాము ఇదివరకు పర్యటించిన 7 జిల్లాలకు 8 కోట్లు ప్రకటించామని ఇప్పుడు ఇస్తున్న మరో 5 కోట్లతో కలిపి మొత్తం 13 కోట్లు మంజూరు చేస్తున్నామని ఆయన వివరించారు కేంద్ర నపోయం లేకపోతే పునరుద్ధరించడం రాష్ట్రం వల్ల అయ్యే పని కాదని ఆయన తెలిపారు.

తుది నివేదిక అఖిలపక్ష నాయకులను తీసుకొని వెళ్ళి తాము ప్రధానికి సమర్పిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

చర్చలుప్రారంభం: సేనతిరుగుముఖం

న్యూఢిల్లీ, జులై 29: భారత-శ్రీలంక ఒప్పందం, శ్రీలంక నుంచి భారత శాంతి పరిరక్షక దళాల ఉపసంహరణ తేదీల పైన ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు శనివారం ఇక్కడ చర్చలు ప్రారంభించారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీలంక విదేశాంగమంత్రి శ్రీ రంజన్ విజెరత్నేల నాయకత్వంలోని ఉన్నతాధికార ప్రతినిధివర్గాలు ఆ ఒప్పందాన్ని, మొత్తం సమస్యలను చర్చిస్తున్నాయి. ఢిల్లీలో చర్చలు ప్రారంభమయ్యాక శ్రీలంక నుంచి నేడు 800 మంది ఐ.పి.కె.ఎఫ్. సైన్యం ఉపసంహరించబడుతున్నదని అధికారవర్గాలు తెలిపాయి. ఇందుకోసం శ్రీలంకలో భారత నౌక ఒకటి సిద్ధంగా ఉంది.

భారత ప్రతినిధి వర్గంలో రక్షణమంత్రి శ్రీ కె.సి.పంత్, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ నరేష్‌చంద్ర, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎస్.కె. సింగ్, విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శులు శ్రీ కులదీప్ నయ్యర్, శ్రీ అఫ్తాబ్ సేఠ్, ప్రధాని కార్యాలయంలో సంయుక్త కార్యదర్శి శ్రీ జి. పార్థసారథి ఉన్నారు.

శ్రీలంక ప్రతినిధి వర్గంలో శ్రీ వి.జె. రత్నేతోబాటు శ్రీలంక ఉన్నత విద్యామంత్రి శ్రీ ఎ. సి.ఎస్. హమీద్, విదేశాంగ కార్యదర్శి శ్రీ బెర్నార్డ్ తిలకరత్నే, శ్రీలంక అధ్యక్షుని ప్రత్యేకదూత శ్రీ బ్రాడ్‌మెన్ వీరమాన్ ఉన్నారు.

ఇదిలాఉండగా ఐ.పి.కె.ఎఫ్. ఉపసంహరణపైన, శ్రీలంకలోని ఈశాన్య ప్రాంతంలో మొత్తం వర్గాల రక్షణ పట్ల తన మౌలిక అంశానికి సంబంధించి, ఈశాన్య రాష్ట్ర మండలికి అధికారాల బదిలీకి భారతదేశం కట్టుబడి ఉన్నదని అధికారవర్గాలు తెలిపాయి. రెండవ దఫా చర్చలు సోమవారం ఇక్కడ జరుగుతాయి.

ఐ.పి.కె.ఎఫ్. తిరుగుముఖం

ఇదిలాఉండగా శ్రీలంకలోని ట్రింకోమలీలో 600 మంది భారత సేన 'ఐ.ఎన్.ఎస్. నగర్'లో ఎక్కి బయలుదేరడంతో శ్రీలంక నుంచి ఐ.పి.కె.ఎఫ్. ఉపసంహరణను భారత్ తిరిగి ప్రారంభించింది.

ఉపసంహరణ కార్యక్రమంలో ఐ.పి.కె.ఎఫ్. కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఎ.ఎల్. కల్కట్, శ్రీలంక తాత్కాలిక అర్థిక మంత్రి శ్రీ జాన్ అమరతుంగే, శ్రీలంక రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ సెవల్ల అట్టగెల్లె సైన్యాధ్యక్షుడు వోమిల్టన్ వనసింహే, ఈశాన్య రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వరదరాజ పెరుమాళ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కాగా 5 గంటల తరువాత నౌక బయలుదేరింది.

జెట్టివద్ద లెఫ్టినెంట్ జనరల్ శ్రీ కల్కట్ విలేకరులతో మాట్లాడుతూ ఐ.పి.కె.ఎఫ్. పాత్రలో మార్పు ఏది

(మిగతా 2వ పేజీలో)

నీటి వనర్ల నిర్లక్ష్యానికి మూల్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 29 : పేద్దవుపిటి వనర్లు, మురుగునీటి కాలువల నిర్వహణను గత ఐదారేండ్లుగా నిర్లక్ష్యంచేస్తూ వస్తున్నందువల్లనే భారీ వర్షాల వలన వచ్చిన వరదలు ఇంతటి వీభత్సాన్ని సృష్టించి కోట్లాది రూపాయలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తి పాస్తులకు నష్టం కలిగిందని కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు పేర్కొన్నారు.

శ్రీ పిన్నమనేని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చనుమోలు వెంకటరావు శనివారం పత్రికలవారితో మాట్లాడుతూ జిల్లాకు సంభవించిన వరద నష్టం పట్ల తీవ్ర వ్యాకులత వ్యక్తం చేసారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

గతంలో ఎప్పుడూలేనంతగా వరద నష్టం కలిగిందని, 86 నుంచి వరుసగా నాలుగు సంవత్సరాలు వచ్చిన ముంపు బెడదతో రైతాంగం సామాన్య ప్రజ ఇక కోలుకొనే స్థితి లేకుండా పోయిందని తనకు తెలిసి గత మూడు నాలుగు దశాబ్దాలలో ఇలా వరుసగా నాలుగేండ్లు దెబ్బ తగలడం ఇదేనని శ్రీ పిన్నమనేని అన్నారు.

నిధులు లేక నీటి పారుదుల మురుగుపారుదల వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ వచ్చారని, దెబ్బతిన్న కట్టను ఓ వంద రూపాయలతో మట్టితో గట్టిచేయకపోవడంవలన ఇప్పుడు 20 వేల నుంచి లక్ష రూపాయలు పెడితేగాని ఒక్కొక్క గండి పూడ్చాల్సిన స్థితి వచ్చిందని ఆయన అన్నారు.

ఎకరాకు నిర్వహణ గ్రాంటుగా కేటాయించే రు 20 లు చాలవని, ప్రస్తుత ధరవరల దృష్ట్యా రు 40 లకు పెంచాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం 82లో శ్రీ చనుమోలు మంత్రిగా ఉన్నప్పుడు రు 20 లకు పెంచితే 16 ది గూడా మూడు నాలుగేళ్లకుగాని ఈ ప్రభుత్వం అమలులోనికి తేలేదని ఆయన అన్నారు.

గత నాలుగైదు ఏండ్లలో కూడా పడిన గండ్లను తాత్కాలికంగా పూడ్చడం మినహా గట్లను పటిష్టం చేయడం, ప్రమాణాలకు తగిన విధంగా అభివృద్ధి పరచడం జరగడం లేదని ఆయన అన్నారు.

"డ్రాప్స్" వద్ద తలుపులన్నీ తుప్పు పట్టి పడిపోతున్నాయేగాని, వాటికి వేసవిలో ఇంత రంగు, తారు పూసే పనులు కూడా జరగడం లేదని శ్రీ పిన్నమనేని అన్నారు.

పోలుకొండ రెగ్యులేటర్‌కు రేకులు పోతే తిరిగి వెయ్యలేదని ఆయన చెప్పారు.

క్షణం మెరక ప్రాంతాల్లో ప్రభుత్వం సామాజిక నారుమడులు వేయించాలని, ఆగస్టు నెలాఖరుకైనా తిరిగి నాట్లు పడకపోతే సీజను వృధా అయినట్లేనని ఆయన అన్నారు.

రెండున్నర, మూడు క్షణల ఎకరాల్లో తిరిగి నాట్లు వేయాల్సివస్తుందని, అప్పటికే క్షణ ఎకరాలు నాట్లు

(మిగతా 8 వ పేజీలో)

వరదనీటి తాకిడికి పాడైపోయిన మాచవరం—విజయవాడ రోడ్డు.

అష్టపది

శ్రీలంకను వదలిపెట్టి
మరలిందోయ్ శాంతిదళం!
నౌకలలో నిండెనోయి
అమూల్య త్యాగ పరిమళం!!

ప్రేమదాన చూసుకొని
తమిళపులుల మేళం!
అనుభవమే నేర్పుతుంది
వేయాల్సిన తాళం!!

- మధుర

టి.వీ. సీరియల్ మహాభారత్ 4వ పేజీలో

మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి



ఫారెక్స్ పోషకాహారాల శ్రేణిలో ఇప్పుడు కలవు: 1. పాలతో కూడిన ఫారెక్స్ సిరియల్ 2. ఫారెక్స్-వెజ్ 3. ఫారెక్స్-ఎగ్

ఏజెంట్లు కావలెను

1990క్యాలెండర్లు, కీ చెయిన్లు, డైరీలు, నావల్టీస్‌కు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావ లెను. ఆకర్షణీయమైనకమీషన్,బోనస్.
Sakthi Trading Corporation,
Po t Box No.95,Sivakasi.

Educational

రిప్పి డెన్స్ ద్వారా డాక్టర్లు కంటి. ఆర్ ఎ.పి./ఫార్మాసిస్ట్.వివిధ మెడికల్ కోర్సులు వివరములకు Principal, I E I Medical College& Ho pital,Newtola,Saristabad Pat -800 001 కి వ్రాయండి.

ఏజెంట్లు కావలెను

1990 బొమ్మల క్యాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్స్‌కు ఆర్డర్లు బుక్ చేయు ఏజెంట్లు కావలెను. యెక్కువ కమిషన్ బోనస్, దరఖాస్తు చేయండి.
RAJ TRADING COMPANY
Post Box. 132. Sivakasi-626123

పరుడు కావలెను

పరాశర గోత్రం వారు ఇంజనీరు/ఆఫీసరు అయిన ఆంధ్ర బ్రాహ్మణ యువకుల నుండి హైదరాబాద్‌లో ఆస్తి కలిగి, సంగీతంలో గ్రాడ్యుయేట్ అయిన 5'6' ఎత్తున్న అందమైన 26 సంవత్సరముల బ్రాహ్మణ యువతికి వివాహ అభ్యర్థనలు కోరబడుచున్నవి. కాస్త భేదం పట్టింపులేదు. సంప్రదించండి: బాక్స్ నం. 1768 C/o ఆంధ్రపత్రిక. హైదరాబాద్.

ఆగ్నేయరైల్వే
టెండర్లు

వాల్తేరు డివిజనులోని మెయిన్ లైనుపై శ్రీకాకుళంరోడ్‌వద్ద పైపు I క్వార్టర్లు 10 యూనిట్లు మరియు పైపు II క్వార్టర్లు 25 యూనిట్లు నిర్మాణమునకుగాను అనుభవంగల కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు (Tender Notice No. 29 / 89 / ml / wat / Engg) కోరబడుచున్నవి. టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావతు సొమ్ము రు. 20,000/-. సుమారు పని విలువ రు. 15,00,000/-.

టెండర్లు తేది 8-8-1989 సా. 3-00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు సా. 3-30 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు ఫారములు (ఇతరులకు మార్చుకొనరాదు) వివరములకు సెట్టు 18 రు. 50 పై (యాభయి రూపాయలు మాత్రం)లు డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, ఆగ్నేయరైల్వే/ వాల్తేరు వారికి గాని లేదా వాల్తేరు డివిజనులో వాల్తేరు మినహా ఏదేని స్టేషను మాస్టరుకు చెల్లించి నదరు రసీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదారుని కార్యాలయమునుండి ఫారములు పొందవచ్చును.

టెండరు ఫారములు పొందుటకు టెండర్లు యిటువంటి పనుల నిర్వహణలో అనుభవమున్నవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఒక్కొక్కటి రు. 5 లక్షలు విలువగల భవన నిర్మాణ పనులను నిర్వహించిన అనుభవము, అవసరమైన యోగ్యతలు దాఖలుపర్చినపుడు మాత్రమే టెండరు ఫారములు జారీ చేయబడును.

టెండరు ఫారములు టెండరు తెరచు తేదీకి ముందు రోజు అనగా 7-8-1989 సా. 5-00 గంటలకు జారీ చేయబడును.

టెండరు ఫారముల ఖరీదుకు మని ఆర్డర్లు అంగీకరించబడవు.

డివిజనల్ రైల్వే మేనేజరు,
(ఇంజనీరింగ్),వాల్తేరు.
Engg. 224 / dt. 21.7.89.

GOVT. EMPLOYEES
in the age-group of 21 to 50 years, can obtain **PERSONAL LOANS** upto Rs. 25,000/- on interest @ 10% per annum (FLAT) repayable in 24 months.
LOKEPRIYA LEASING CO. PVT. LTD.
POST BOX NO. 11226
BOMBAY—400 020

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

నం. CW/148/WV/4177 తేది : 18-7-89

కాకినాడ-విజయవాడ సెక్షన్ మీద యీ క్రింద గల పనిని చేయుటకై సంబంధిత కమ్ రేటుపద్ధతిమీద సీలువేసిన టెండర్లు 28-8-1989 నాడును, 1గంట వరకు యీ క్రింది సంతకం దాడునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	పనిసుమారు విలువ	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము
		రూ.	రూ.
1)	కాకినాడ-విజయవాడ సెక్షన్ MDR యార్డు పరాపరి సైడింగువద్ద క్లాస్ II 52కేజీ పట్టాలు మరియు క్లాస్ II CST-9 స్లీపర్లతో బ్రాడ్‌గేజ్‌నకు సంబంధించిన CRT పని	95.000	2.380

1) టెండరు ఫారముల సెట్టు ఒకటికి రూ. 30 (ముప్పది రూపాయిలు మాత్రం) మరియు ఎ.పి.టి.ఎస్.టి. క్రింద రూ. 1-95 (ఒక రూపాయి పదిహేను పైసలు మాత్రం)లను డివిజనల్ క్యాషియర్ దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్, గుంతకల్లు, విజయవాడ, హుబ్లీవారికి లేదా మ. రైల్వేపై గల ఏ స్టేషన్‌మాస్టరువద్ద రైవేమా చెల్లించి రసీదును టెండరు ఫారమును జారీచేయవసిందిగా సంపు అభ్యర్థనను జతపర్చి పంచి యీ క్రింది సంతకందారుని కార్యాలయంనుండి వ్యయంగా 25-8-89నాడు సా॥ 5-30 గంటల వరకు పొందిన నిర్ణీత ఫారములందే టెండర్లు వుండవలెను. ఈ కార్యాలయం వారిగా చెల్లింపు అంగీకరించబడదు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. దరావత్తు సొమ్ము 28.8.89 నాడు మ॥ 3 గంటలకు ముందుగా చెల్లించవలెను.

2) టెండర్లలో దరావత్తు సొమ్ము జతపర్చని టెండర్లు తిరస్కరింపబడుదుము.

3) టెండర్లు 28.8.89 నాడు సా. 3గం.లకు యీ క్రింది సంతకం దాడుని కార్యాలయంలో తెరవబడును. ఆ సమయంలో టెండరుదారు లెవరైనా హాజరుకావదలచిన పక్షంలో హాజరుకావచ్చు.

డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/బి.జి.
సికింద్రాబాదు

PUB 263/89-90

న్యాయస్థానాల తీర్పులు పరిశీలించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 : న్యాయస్థానాలు ఇస్తున్న తీర్పులు ఎలా ఉంటున్నాయో ఆ తీర్పులలోని అంతర్యాలేమిటో పరిశీలించమని ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు న్యాయవాదులకు పిలుపిచ్చారు.

గండిపేటలోని తెలుగువిజయం ప్రాంగణంలో శనివారంనాడు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్‌ను ప్రారంభిస్తూ శ్రీ ఎన్.టి.ఆర్. పై విధంగా చెప్పారు. "ఎన్.టి.ఆర్. బ్రహ్మర్షి విశ్వామిత్రపై రిట్‌లు వేయటమెందుకు? ఎన్.టిఆర్.పై 197 ఆరోపణలు చేస్తే 190 ఆరోపణలు న్యాయస్థానం త్రోసిపుచ్చి ఏడింటిని స్వీకరించిందే?" అలాటి ఆరోపణలు చేసిన వారిపై ఏం చర్య తీసుకున్నారు, న్యాయశాస్త్ర కోవిదులైన మీరు ఈ విషయాలను గూర్చి ఆలోచించండి" అని ఆయన చెప్పారు.

ఈ విషయాల్లో తమకు ఖచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయని, అయినప్పటికీ ఈ విషయమై న్యాయశాస్త్ర పండితులైన మీరు యోచించాలని, అప్పుడే తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుందని ఆయన అన్నారు.

తనకు ఆంధ్రప్రదేశ్‌లోని ఆరున్నర కోట్ల ప్రజలు, దేశంలోని 72 కోట్ల మంది ప్రజలు సమానమేనని శ్రీ ఎన్.టి.ఆర్. పేర్కొంటూ నీతి, నిజాయితీ ఎక్కడుంటే అక్కడ తాను శిరసువంచి నమస్కరిస్తానని చెప్పారు.

"న్యాయాన్ని ఉద్ధరించండి కాని పరిపాలన యంత్రాంగానికి అవరోధాలు కల్పించకండి" అంటూ ఆయన ఒక సందర్భంగా మొదటి నుంచీ తలవంచకుండా ప్రధాన మంత్రిని ఎదిరిస్తూ తెలుగుదేశం పార్టీ ముందుకు సాగిపోతోంది. ఆయన దయాభిక్ష మాకు అవసరంలేదు.

ఆయన మనల్ని చేయగలిగిందేమి లేదు. ఈ దీక్షతోనే మీరంతా ముందుకు సాగాలి అని కోరారు.

కేంద్ర సహాయ సహకారాలు లేవని, ఎల్.టి.టి.ఇ.పై తన కార్యకలాపాలు కొనసాగిస్తుందని అన్నారు.

కొందరు సైనికులు నౌక ఎక్కేముందు, తాము రెండేళ్లుగా శ్రీలంకలో ఉన్నామని తిరిగి తమ దేశానికి వెడుతున్నందుకు సంతోషంగా ఉన్నదని పత్రికలవారితో అన్నారు.

రాజకీయ పరిష్కారం అసంపూర్తిగా ఉండరాదని, ఈ చర్చల్లో ఇ.పి.ఆర్.ఎల్.ఎఫ్. మరియు ఇతర తమిళ గ్రూపులు కూడా ఉండాలని శ్రీ పెరుమాళ్ కోరారు.

ప్రాంతీయ ప్రభుత్వాలకు పూర్తి అధికారాలు బదలాయించే తమిళులకు పూర్తి రక్షణ కల్పించేవరకు భారత సైన్యం వైదొలగ రాదని ఆయన కోరారు.

తమ చొరవ లేనిదే రెండు ప్రభుత్వాలు ఈ సమస్యపై సరైన అవగాహనకు రాలేవని చెప్పారు. దీనిపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి ఒక లేఖ వ్రాస్తున్నట్లుగా శ్రీ పెరుమాళ్ చెప్పారు.

పెరుమాళ్ హెచ్చరిక

ప్రాంతీయ ప్రభుత్వం లేకుండా తమిళుల సమస్యపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నా అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని శ్రీలంక ఈశాన్య రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వరదరాజ పెరుమాళ్ ట్రింకోమలీలో హెచ్చరించారు.

శ్రీ పెరుమాళ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత, శ్రీలంక ప్రభుత్వాలు ఈ విషయమై ప్రాంతీయ ప్రభుత్వాన్ని సంప్రదింపుల్లో కలుపుకోనట్లైతే తాము స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవలసి వస్తుందని చెప్పారు.

తిరుపతిలో 7బంగారు బిస్కెట్లు స్వాధీనం

తిరుపతి, జులై 29 : కేంద్ర ఎక్సైజ్ అధికారులు దక్షిణాఫ్రికా గుర్తులు కలిగిన 7 బంగారు బిస్కెట్లను ఒక వ్యక్తి వద్ద నుండి స్వాధీనపర్చుకున్నారు. గత గురువారం నాడు 25 సంవత్సరాల వయస్సు గల్గిన మహేష్ అనే వ్యక్తి వద్ద నుండి వీటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రు. 2.16 లక్షలు ఉంటుందని అంచనా.

స్వాధీన పర్చుకున్న బిస్కెట్లు ఒక్కొక్కటి 100 గ్రాములు బరువు కల్గి ఉంది. సాధారణంగా దొంగ బంగారం 116.64 గ్రాముల బరువు ఉంటుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజకృష్ణ తెలిపారు.

కనిగిరి రిజర్వాయర్ నుంచి ఖరీఫ్‌కు నీరు

వెంకటగిరి, జులై 29 (నవవార్త): ఖరీఫ్‌పంటకు గాను కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటిని శనివారంనాడు విడుదల చేస్తున్నట్లు సంగం డివిజన్ ఇరిగేషన్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలియచేశారు.

తూర్పు కాలువ, దక్షిణ కాలువ, పైడేరుపస్కేప్ కాలువ, దువ్వూరు కాలువల ద్వారా ఈ నీటిని విడుదల చేస్తున్నారు.

ఎన్.టి.ఆర్. పిలుపు

సేనతిరుగుముఖం

(1వ పేజీ తరువాయి)

మతకలహాల నివారణకు ఐక్యకృషి

న్యూఢిల్లీ, జులై 29 : దేశంలో మతకలహాల పరిస్థితి ఎదుర్కోవడానికి తమ ఇంటెలిజెన్స్ సంస్థల మధ్య సమన్వయం ఏర్పరుచుకోవాలని కేంద్రం, రాష్ట్రాలు అంగీకరించాయి. మంగళవారం ప్రజా ఇబ్బందులు పింఛనులశాఖ సహాయమంత్రి శ్రీ పి. చిదంబరం ఈ విషయం రాజ్యసభలో తెలిపారు. మతకల్లోల పరిస్థితిపై గత నెలలో ఏర్పాటు చేసిన ప్రధాన కార్యదర్శుల సమావేశం చర్చించిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఈ సంస్థల మధ్య సమన్వయం ఉండవలసిన అవసరం ఉందని అభిప్రాయం వెలిబుచ్చారని మంత్రి వెల్లడించారు. అలాగే పట్టణ స్థానిక సంస్థలను పటిష్టపరచాలని, వాటికి క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలని సమావేశంలో తీర్మానించినట్లు శ్రీ చిదంబరం తెలిపారు.

'అగ్ని' ప్రయోగ వాయిదా వివరాలు వెల్లడి

'అగ్ని' క్షిపణి ప్రయోగం రెండు సార్లు వాయిదాపడడానికి దారితీసిన సాంకేతిక లోపాలను గురించి ప్రభుత్వం మొదటిసారిగా వెల్లడించింది.

మంగళవారం రక్షణ ఉత్పత్తిశాఖ సహాయ మంత్రి శ్రీ డి. ఎల్. బైతా ఈ వివరాలను రాజ్యసభలో తెలిపారు. క్షిపణి ఉపవ్యవస్థల సామర్థ్యాన్ని తెలిపే విధానం చేడిపోయిందని, దీనివలన ఏప్రిల్ 20న ప్రయోగం మొదటిసారి వాయిదా పడిందని ఆయన చెప్పారు. రెండవసారి ఒక వాల్వ్ చెడిపోయిందని, దీనిని సరిచేసిన తర్వాత విజయవంతంగా ప్రయోగం జరిగినట్లు శ్రీ బైతా తెలిపారు.

విదేశీ వస్తువుల విలువ పదిశాతమే

'అగ్ని' క్షిపణిలో ఉపయోగించిన విదేశీ పరికరాల విలువ క్షిపణి తయారీకి అయిన మొత్తం ఖర్చులో 10 శాతం కూడా ఉండదని మంత్రి శ్రీ డి. ఎల్. బైతా చెప్పారు. మంగళవారం రాజ్యసభలో శ్రీ విశ్వబంధు గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలిపారు. అమెరికన్ విజ్ఞాన సంస్థల నుండికాని, పశ్చిమ జర్మనీ సాంకేతిక విజ్ఞాన సహాయంతో భారత శాస్త్రవేత్తలు 'అగ్ని' సాంకేతిక విజ్ఞానం పొందారనడాన్ని ఆయన ఖండించారు. ఈ విషయంలో పశ్చిమ జర్మనీ ప్రభుత్వం కూడా తమ విజ్ఞానాన్ని వినియోగించుకోలేదని వివరణ ఇచ్చిందని ఆయన చెప్పారు. క్షిపణిని స్వదేశీ నైపుణ్యంతోనే తయారు చేసినట్లు మంత్రి ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. అగ్ని ప్రయోగం మన విజ్ఞాన అభివృద్ధిని తెలుపుతోందని, ప్రధాని బహిరంగంగా ప్రకటించారని మంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రక్షణ పరిశోధన, అభివృద్ధిశాఖ ఇంటిగ్రేటెడ్ గైడెడ్ క్షిపణి అభివృద్ధి కార్యక్రమం (ఐ. జి. ఎం. డి. పి.) కింద నాలుగు క్షిపణులను తయారు చేయడంలో నిమగ్న మయిందని ఆయన తెలిపారు. భూమినుండి ఆకాశంలోకి ప్రయోగించే స్వల్పదూర క్షిపణి త్రిశూల్, మధ్యాంతర క్షిపణి ఆకాశ్, భూమిమీద నుండి భూమిపై ప్రయోగించే పృథ్వి, యాంటీ టాంక్ క్షిపణి నాగ్‌లను తయారు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇవేగాక మన సాంకేతిక విజ్ఞానాన్ని తెలిపే కార్యక్రమాలను కూడా చేపట్టినట్లు శ్రీ బైతా వివరించారు.

కులసర్టిఫికేట్ల అధికారం ఎ.ఆర్.వో.లకివ్వాలి

హైదరాబాద్, జులై 29 (నవవార్త) : వెనుకబడిన కులాలకు చెందిన వారికి జారీచేసే "కుల ధృవీకరణ పత్రాల తతంగాన్ని" ఇకపై అధికార రాజకీయ పార్టీ నాయకుల నుంచి తప్పించి మండల రెవిన్యూ అధికారులకు మాత్రమే ఆ అధికారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బి.సి. సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. కృష్ణయ్య సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ అప్పల సూర్యనారాయణకు ఒక వినతి పత్రం ఇచ్చారు.

బి.సి. వర్గాలకు ఇచ్చే కులం సర్టిఫికెట్లలో రాజకీయలబ్ధి, అవినీతి అవకతవకలు వున్నాయని ఆయన వినతి పత్రంలో ఆరోపించారు.

బోగస్ సర్టిఫికేట్లవలన విద్య, ఉద్యోగ రంగాలలో బి.సి.లకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమహాస్టల్ విద్యార్థుల విద్యార్థుల మెస్ చార్జీలను రు. 120 ల నుంచి రు. 200 లకు పెంచాలన్నారు.

ప్రముఖులకు స్వాతంత్ర్య యోధుల పెన్షన్

న్యూఢిల్లీ, జులై 29 : దరఖాస్తు చేయకుండా స్వాతంత్ర్య యోధులుగా గుర్తించి ప్రభుత్వం పెన్షన్ యిస్తున్న 80 మందిలో ఇద్దరు మాజీ రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి వున్నారు.

మాజీ రాష్ట్రపతులలో జైల్ సింగ్, నీలం సంజీవరెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి బి.డి. జెట్టి, మాజీ ప్రధాని మొరార్జీదేశాయ్‌లు వున్నారని మాజీ మంత్రి బూటాసింగ్ ఈ రోజు రాజ్యసభలో తెలియజేశారు.

ఇంకా మాజీ ముఖ్యమంత్రులు బిజూపట్నాయక్, రామకృష్ణ హెగ్డె, కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. రామమూర్తి, మాజీ గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్, మాజీ ప్రధానులు లాల్‌బహదూర్ శాస్త్రి, చరణ్‌సింగ్‌ల సతీమణ్యాలకు కూడా దరఖాస్తు చేయకుండా ప్రభుత్వం పెన్షన్ నిస్తున్నదని శ్రీ బూటాసింగ్ చెప్పారు.

విమానయానంలో కొత్త రికార్డు

సియాటెల్, జులై 29 కొత్త బోయింగ్ 767-200 ట్విన్‌జెట్, విమానయానంలో కొత్త రికార్డు సృష్టించిందని బోయింగ్ అధికార్లు తెలిపారు. ఈవిమానాన్ని హిందూ మహాసముద్రంలోని మాహే ద్వీపంలో 'ఏయిర్ సెచెలిస్' సంస్థకి అప్పగించారు.

ఈ జెట్‌ను అమెరికా మాహెకి లీజ్‌కి ఇచ్చింది. విమానం గురువారం నాడు మిచిగన్ మీదగా మాహేకి 16 గంటల 49 నిమిషాలలో 14,311 కి.మీ. ప్రయాణం చేసి వాణిజ్య ట్విన్‌జెట్ ప్రయాణాలలో కొత్త రికార్డు సృష్టించింది.

ఇరాన్ కొత్త అధ్యక్షుడు రఫ్‌సంజాని

టెహరాన్, జులై 29 ఇరాన్ అధ్యక్షుడుగా శ్రీ అబ్దుల్ హష్మి రఫ్‌సంజాని ఎన్నికయ్యారు. వీరికి 90 శాతానికి పైగా వోట్లు వచ్చాయి.

అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికలో పాల్గొన్న ఓటర్ల సంఖ్య 4,567,495 కాగా శ్రీ రఫ్ సాంజానీకి 91.4 శాతం ఓట్లు వచ్చాయి.

శ్రీ రఫ్‌సాంజానీ ఇంతవరకు ఇరాన్ పార్లమెంటు స్పీకరు అధ్యక్ష పదవికి వీరితో పోటీచేసిన, ఓడిపోయిన ఏకైక అభ్యర్థి పార్లమెంటు డిప్యూటీ శ్రీ అబ్బాస్‌షీఖని.

పంజాబ్‌లో 16 మంది ఉగ్రవాదుల పట్టివేత

చండీఘర్, జులై 29 పంజాబ్‌లో గత రాత్రి మండి జరిగిన సంఘటనలలో ఇద్దరు మరణించగా, భద్రతాదళాలు 16 మంది ఉగ్రవాదులను పట్టుకున్నారు. అమృతసర్ జిల్లాలో గత రాత్రి ముగ్గురు ఉగ్రవాదులు అమర్‌సింగ్ అనే వ్యక్తిని అతడి వ్యవసాయ క్షేత్రంలో కాల్చివేశారు.

పాకంగా మారిన చక్కెర

ఏలూరు, జులై 29 (నవవార్త) : భారీవర్షాలు, వరదలు వల్ల, భీమడోలులోని సహకార పంచదార ఫ్యాక్టరీ గోడౌన్‌లోకి వరద నీరు ప్రవేశించి, కోటిన్నర రూపాయల విలువ చేసే, 29 వేల బస్తాల పంచదార నీటిలో తడిసి పాకంగా మారి వరద నీటిలో కలిసిపోయింది.

ఫ్యాక్టరీ యంత్రాలు, ఆఫీసు కూడా ఆరు నుండి ఎనిమిది అడుగుల వరద నీటిలో వుండటం వల్ల లక్షలాది రూపాయల ఆస్తినష్టం సంభవించింది.

ఈ ఫ్యాక్టరీ ప్రాంతంలోని 500 ఎకరాలలో తమిళనాడు నుండి ప్రత్యేకించి తెప్పించి 500 ఎకరాలలో నాటించిన చెరుకు విత్తనం వరదలలో కొట్టుకుపోయిందని ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ కె.బి.ఎం.కె. ప్రసాద్ తెలిపారు.

బోఫోర్స్‌కు బదులుగా అప్పడాలు, పచ్చళ్ళు

న్యూఢిల్లీ, జులై 29 : బోఫోర్స్ శతఘ్నుల ఒప్పందం మేరకు బోఫోర్స్ సంస్థతో చేసుకున్న బదులు వాణిజ్య ఏర్పాట్ల ప్రకారం ఎగుమతి చేసే 47 వస్తువులలో అప్పడాలు, పచ్చళ్ళు వున్నాయి.

ఈ ఒప్పందం మేరకు జూన్ 30వ తేదీవరకు రు. 24 లక్షల విలువచేసే అప్పడాలు, లక్ష రూపాయల విలువచేసే పచ్చళ్ళను ఎగుమతి చేసినట్లు వాణిజ్యశాఖమంత్రి శ్రీ ప్రియరంజన్‌దాసుమున్షీ నేడు రాజ్యసభలో తెలిపారు.

మొత్తంమీద బోఫోర్స్ సంస్థ ద్వారా స్వీడన్‌కు రు. 207.37 కోట్ల విలువచేసే వస్తువులను ఎగుమతి చేశారు.

కాగా ప్రభుత్వ వాణిజ్య సంస్థ (యస్.టి.సి.) బోఫోర్స్ సంస్థ ప్రతినిధులు జనవరి, ఏప్రిల్‌లలో రెండు సమీక్షా సమావేశాలు జరిగాయని మంత్రి వివరించారు.

అభినందనలు

న్యూ పాల్వంచ, జులై 29 (నవవార్త) : నాగార్జున గ్రామీణ బ్యాంక్ డైరెక్టర్‌గా నియమితులైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావుకు జిల్లా ఐ.ఎన్.టి.యు.సి. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్.ఎ. జలీల్ తమ కౌన్సిల్ తరపున అభినందనలు తెలియచేశారు.

పాల్వంచ పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వె. విజయ భాస్కరరావు శ్రీ వెంకటేశ్వరరావును ఎన్.జి.బి. డైరెక్టర్‌గా నియమించినందుకు హర్షాన్ని వ్యక్తం చేశారు.

క్షమాపణ ఎందుకు? బయటకే వెడతాను

న్యూఢిల్లీ, జులై 29 : మంగళవారంనాడు రాజ్యసభలో అసమ్మతి పార్టీ సహచరుడు శ్రీ చిమన్‌భాయ్‌మెహతా పై చేయిచేసుకున్నందుకు క్షమాపణ చెప్పాలనే డెప్యూటీ చైర్మన్ శ్రీమతి వజ్జా పెప్పుల్లా ఇచ్చిన ఆదేశాలను కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ డి.పి. రే నేడు నిరాకరించి, సభా కార్యక్రమాలలో పాల్గొనకుండా నిష్క్రమించారు.

తాను ప్రవర్తించిన తీరుపట్ల పశ్చాత్తాపం వెలిబుచ్చడానికి శ్రీ రే నిరాకరించగా శ్రీమతి పెప్పుల్లా కల్పించుకొని ముందు శ్రీ రే క్షమాపణ చెప్పాలని లేదా సభ నుండి వెళ్ళిపోవాలని ఆగ్రహంతో అన్నారు.

కాంగ్రెస్ (ఐ) సభ్యుడు అలా ప్రవర్తించినందుకు ఆయనను సస్పెండ్ చేయాలని ప్రతిపక్ష పార్టీ సభ్యుడు శ్రీ ఎం.ఎస్.గురుపాద స్వామి ఒక సాధారణ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే శ్రీ గురుపాదస్వామి మంగళవారం జరిగిన సంఘటనను ప్రస్తావనకు తెచ్చి శ్రీ రే క్షమాపణ చెప్పవలసిందిగా ఆయనకు ఆదేశాలు ఇవ్వాలని శ్రీమతి పెప్పుల్లాను కోరారు.

శ్రీ రే తనను ఉదయం కలిశారని, సభా గౌరవాన్ని నిలబెట్టడం వల్ల సభ్యులకున్న బాధ్యత గురించి ఆయనకు చెప్పినట్లు శ్రీమతి పెప్పుల్లా సభలో తెలిపారు. తాను సభకు వచ్చి క్షమాపణ చెప్తానని శ్రీ రే హామీ ఇచ్చారని ఆమె అన్నారు.

శ్రీమతి పెప్పుల్లా ఎజెండాలోని మొదటి అంశాన్ని చదువుతుండగా రక్షణ మంత్రి శ్రీ కె.సి.పంత్ లేచి సి.వి.జి. నివేదికపై జరిగిన చర్చకు సమాధానం చెప్పడానికి ప్రయత్నించారు. ఇంతలో శ్రీమతి పెప్పుల్లా సభలో రే ఉండటాన్ని చూసి సభ్యులను సంతృప్తి పరచేందుకు "ఏదో ఒకటి చెప్పమని శ్రీ రేతో అన్నారు.

తనను క్షమాపణ చెప్పమని అడిగే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని, తమిళనాడు అసెంబ్లీలో వారి ప్రవర్తన కూడా గొప్పగా ఏమీ లేదని శ్రీ రే అన్నారు.

ఇది క్షమాపణ చెప్పడం కాదు, సభను అవమానపరచడం అని ప్రతిపక్ష సభ్యులు పెద్ద పెట్టున అరిచారు. బైట ఎక్కడో ఏదో జరిగినదానికి రాజ్యసభకు సంబంధం లేదని మీ ప్రవర్తనకు పశ్చాత్తాపం తెలపండని శ్రీమతి పెప్పుల్లా శ్రీ రేని అన్నారు.

"నేను మళ్ళీ పశ్చాత్తాపం తెలపను" అని శ్రీ రే అన్నారు. వెంటనే శ్రీమతి పెప్పుల్లా సభ్యుడా పశ్చాత్తాపం తెలపకపోతే సభలో కూర్చోడానికి వీల్లేదని ఆదేశించారు.

ఇండోర్‌లో ఇద్దరు కీన్యా విద్యార్థులకు ఎయిడ్స్

ఇండోర్ జులై 29 : నగరంలో ఇద్దరు కీన్యా విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి ఉన్న సూచనలు కనిపించడంతో వారిని నగరం నుంచి బహిష్కరిస్తూ జిల్లా అధికార యంత్రాంగం ఉత్తర్వు జారీ చేసింది.

నగరంలోని ఛాత్రన్ ఆస్పత్రిలో ఎయిడ్స్ వ్యాధి పరిశీలనా కేంద్రం ఇచ్చిన నివేదిక మేరకు ఆ విద్యార్థులను నగరం విడిచిపెట్టమని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ భగీరత్ ప్రసాద్ బుధవారం తెలిపారు.

ఈ ఇద్దరు కీన్యా విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి సూచనలు ఉన్నట్లు ఢిల్లీలోని కీన్యా దౌత్య కార్యాలయానికికూడా తెలియజేశామని శ్రీ ప్రసాద్ వెల్లడించారు.

ఇక్కడ పరదేశిపుర, మనిష్‌పురి ప్రాంతాల్లో నివసిస్తున్న పాన్సీ ఒగాయ్ (22), జెన్‌సన్ ఒకుమో (23) అనే విద్యార్థులు రెండు వేర్వేరు కళాశాలల్లో ప్రవేశం పొందడానికి నగరానికి కొద్ది రోజుల క్రితం వచ్చారు ఎయిడ్స్ పరిశీలనా కేంద్రంలో పోలీసులు వారి రక్త పరీక్ష చేయించారు.

ఈ ఏడాది ప్రారంభంలో ఒక విదేశీ విద్యార్థికి ఎయిడ్స్ వ్యాధి సూచనలు ఉన్నట్లు పరిశీలనా కేంద్రం నిర్ధారించింది. ఆ విద్యార్థిని అతని దేశానికి పంపించివేశారు.

ప్రతినిధుల సభలో బుష్‌కు చుక్కెదురు

వాషింగ్‌టన్, జులై 28: అమెరికా ప్రతినిధుల సభ గతరాత్రి అత్యధిక మెజారిటీతో 305 బిలియన్ డాలర్ల రక్షణ బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ ఆమోదానికి ముందు సభ రక్షణ బడ్జెట్‌లో పొందుపర్చబడిన అనేక కీలక ఆయుధాల కేటాయింపులు, 29.2 స్టైల్ బాంబర్ వంటివాటికి కేటాయింపులలో గణనీయంగా కోత విధించింది. దీనివల్లబుష్ ప్రభుత్వం ప్రతినిధుల సభలో ఓటమి నెదుర్కోవాల్సి వచ్చింది.ఈ సభలో డెమోక్రాట్లకు మెజారిటీయే దానికి కారణం.

ప్రస్తుత వైమానిక రక్షణ కవచాలను సైతం ఛేదించుకొని వెళ్ళగల బి-2 బాంబర్ ప్రాజెక్టుకు బుష్ ప్రభుత్వం 4.7బిలియన్ డాలర్లను కోరింది.

అయితే 1990 సంవత్సరానికి దీని నిమిత్తం కేవలం 3.73 బిలియన్ డాలర్లు మాత్రమే కేటాయింపు జరిగింది. ఒక్కొక్క బాంబర్ విలువ రమారమి 520 మిలియన్ డాలర్లు ఖరీదు చేస్తుంది.

రాబోయే 7సంవత్సరాలలో 70 బిలియన్ డాలర్లు ఖరీదు చేసే 132 బి-2 విమానాలను కొనుగోలు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. అయితే ఇప్పటివరకు 23 బిలియన్ డాలర్లు ఈ బాంబర్ పరిశోధన, అభివృద్ధికి ఖర్చు చేసారు.

రక్షణ శాస్త్రవేత్తలనుసరించి రాడార్‌లకు అందని ఈ స్టైల్ బాంబర్ ఒక్కసారి ఇంధనం నింపుకుని 10వేల మైళ్లు ప్రయాణించగలదు. 350 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించిన సోవియెట్ వైమానిక రక్షణ వ్యవస్థను ఈ బాంబర్ చేధించుకుపోగలదు.

సోవియెట్ యూనియన్‌తో అమెరికా సంబంధాలు మెరుగౌతున్న తరుణంలో ఈ బాంబరు తయారు చేయటం, అధిక మొత్తంలో దీనికి ఖర్చు పెట్టడంపై సభలో మెజారిటీ కల్గిన డెమోక్రాట్లు దీని నిధులకు కోత విధించారు.

అదే విధంగా 'స్టార్ వార్స్' పథకానికి కూడా నిధులను తగ్గించివేసారు.

ఈ నిధులను తగ్గించడం ప్రతినిధుల సభలో బుష్ ఓటమిని చవిచూడవలసి వచ్చింది. ఈ బిల్లులను ఆమోదించవలసిందిగా అధ్యక్షుడు బుష్. రక్షణ శాఖ కార్యదర్శి రిచర్డ్ చెన్నే సభ్యులకు స్వయంగా విన్నవించుకున్నా ఫలితం లేకపోయింది.

టెక్స్‌టైల్ ఏజెంట్ల సంఘ కార్యవర్గం

విజయవాడ, జులై 29 (నవవార్త) : టెక్స్‌టైల్ ఇండెంట్ ఏజెంట్ల సంఘం 1989-90 నాటికి నూ

ప్రాణాధారం ప్రళయ విహారం

రామచంద్రపురం సమీపంలోని దంగేరు వద్ద నీట మునిగిన వరిచేలు.

సేవా సంస్థలు ఇస్తున్న బియ్యం కోసం తాడేపల్లిగూడెంలో బారులు తీరిన బాధితులు.



భారీవర్షాలకు, గాలులకు సావరంలో నేలకూలిన అరటితోటలు

కొత్తపేట మండలం పలివెల గ్రామంలో జలమయమైన వరిచేలు కోనసీమ అంతటా ఇంచుమించు చేలన్నీ ఇదేవిధంగా ఉన్నాయి.



భారీ వర్షాలకు పాలకొల్లు-పామర్రు రోడ్డులో ఆకివీడు వద్ద గంటల తరబడి నిలిచిపోయిన వాహనాలు.

గణపవరం ప్రాంతంలో వరద ప్రాంతాలను పర్యటిస్తున్న ప.గో.జిల్లా ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు.

తూ.గో.జిల్లా వెంకటకృష్ణరాయపురం వద్ద షెడ్యూల్డు కులాల వారి కాలనీలో నీరు నిలిచిన చిత్రం.

ప.గో.జిల్లా ఉండి మండలం కలిగొట్ల హరిజనవాడ జలమయమైన దృశ్యం.

వైశ్యాబ్యాంక్ గృహపథకం

అమలాపురం, జులై 29 (నవవార్త) : గృహవసతి సౌకర్యాలను కల్పించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న 283 వైశ్యా బ్యాంకు శాఖల ద్వారా ఋణ సౌకర్యాన్ని కల్పించేందుకు ఒక కొత్త పథకం రూపొందించబడిందని ఈ పథకంలో భాగంగా 1 లక్ష ఆకౌంట్సు దేశ వ్యాప్తంగా ఈనెలాఖరులోగా సంపాదించాలనే నిర్ణయం తీసుకున్నానని విశాఖపట్నం వైశ్యా బ్యాంకు డివిజనల్ శ్రీ కృష్ణాంజనేయులు తెలియచేసారు

అమలాపురంలో పత్రికా విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈ నూతన గృహపథకం ద్వారా ప్రతీనెలా డిపాజిట్ చేసేవ్యక్తికి రెండు నుండి నాలుగు రెట్లు వరకు ఋణసౌకర్యం లభిస్తుందని అంతేకాక 50 వేల డిపాజిట్ వరకూ ఇన్సూరెన్స్ సౌకర్యం, ఇన్‌కమ్ టాక్స్ రాయితీ వంటివి ఉన్నాయని అన్నారు

భారత ప్రభుత్వము

కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ

"దేశనిర్మాణానికి అవసరమైన ప్రాథమిక వనరులు సమకూర్చుతోంది"

టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రప్రదేశ్

టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరు వారి కార్యాలయము,

పశ్చిమగోదావరి, ఏలూరు-534050.

ప్రకటన

షెడ్యూలుతెగ కేటగిరి క్రింద టెక్నిషియన్స్ కేడర్ నియామకము

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో తేది 30-6-89 మరియు 8-7-89, ఆంధ్ర పత్రికలో తేది28-6-89మరియు8-7-89,ఏలూరు టైమ్స్, ఏలూరులో తేది 22-6-89 మరియు 8-7-89 దిన పత్రికలలో టెక్నిషియన్స్, టెలిఫోన్ ఆపరేటర్స్ మరియు టెలికం ఆఫీసు అసిస్టెంట్‌ల నియామకమునకు సంబంధించి లోగడ ప్రకటించిన ప్రకటనలకు పాక్షికంగా మార్పులు చేయడమైనది. షెడ్యూలు తెగ కేటగిరిలో టెక్నిషియన్ కేడర్ అభ్యర్థులకు సంబంధించి దరఖాస్తులు విక్రయించు ఆఖరు తేది మరియు స్వీకరించు తేదీలను క్రమముగా 4-8-1989 మరియు 7-8-1989 వరకు పొడిగించడమైనదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

డివిజనల్ ఇంజనీరు.

భారత ప్రభుత్వము

కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ

టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రప్రదేశ్.

"దేశనిర్మాణానికి అవసరమైన ప్రాథమిక వనరులు సమకూర్చుతోంది"

టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరువారి కార్యాలయము

పశ్చిమగోదావరి, ఏలూరు-534050.

No. JE(C)/Tenders/89-90/ 37, dt. 26-7-1989

(ఎ) టెండరు నోటీసు

టెండర్లు కోరుతూ నోటీసు

(పనుల విలువ ఒక్కొక్కటి రు. 5,000/-)

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రాష్ట్ర పి.డబ్ల్యు.డి. పి.పి.డబ్ల్యు.డి., రైల్వేస్, ఎం.ఇ.ఎస్., పోస్టల్, టెలికం, పి.అండ్ టి. సివిల్ మొదలగువాటిలో అనుభవము, ఆమోదము పొందిన అర్హతగల కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లను భారత రాష్ట్రపతి తరపున టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరు, పశ్చిమగోదావరి,ఏలూరు-50వారిచే కోరబడుచున్నవి.

1. బిల్డింగ్ వార్షిక మెయింటెనెన్స్, ప్రత్యేక మరామ్మత్తులతో.

2. 1989-90వ సంవత్సరమునకు (తేది 1 ఏప్రిల్ 1989 నుండి 31 మార్చి 1990 వరకు) ఒరిజినల్ పెటి మరియు యితర పనులు టెలికం డిస్ట్రిక్ట్, ఏలూరు, టెలికం, బిల్డింగ్స్ (డిపార్టుమెంటల్ మరియు రెంటెడ్)లో రీ కన్‌స్ట్రక్షనల్ తర హా శానిటరి మరియు రోడ్డు పనుల తోసహా రు.5,000/- (అయిదు వేల రూపాయలు మాత్రం) లేదా ప్రతి విషయములో అంతకు తక్కువగల పనులు నిర్వహించుట.

పూర్తి వివరములుగల సూచనలు, నిబంధనలతోకూడిన టెండరు ఫారములను డివిజనల్ ఇంజనీరు, టెలికం, టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరు వారి కార్యాలయం, పశ్చిమగోదావరి, ఏలూరు-50 వారికి సెట్టు 1కి రు. 21-10 (ఇరవై ఒకరూపాయి పది పైసలు మాత్రం)లు నగదుగా ఉ. 11 గంటలనుండి సా. 4.00 గంటలవరకు లేదా అకౌంట్స్ ఆఫీసర్ (క్యాష్) టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరువారి కార్యాలయము, పశ్చిమ గోదావరి, ఏలూరు-50 వారి చిరునామాకు మనిఆర్డరుద్వారా చెల్లించి పొందవచ్చును. ఈ పైకం తిరిగి యివ్వబడదు. టెలికం, డిస్ట్రిక్ట్, ఏలూరువారి విషయములో బిల్డింగ్ పనులను నిర్వహించుటకు రు. 1,00,000/-నుండి రు.2,00,000/-ల పరిమితిగల ఎన్‌లిస్ట్‌మెంట్ సర్టిఫికేట్ (2) సాల్వెన్సీ సర్టిఫికేట్, (3) బిల్డింగ్ పనులకు అనుభవము సర్టిఫికేట్‌ను దాఖలుపరచవలెను. నిర్ణీత ప్రాపార్మాలోని టెండరుఫారములకొరకు కంట్రాక్టర్లు జె.ఇ. (సివిల్) లేదా డివిజనల్ ఇంజనీరు, టెలికం., టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరు వారి కార్యాలయము, పశ్చిమ గోదావరి, ఏలూరు-50 వారి నుండి దరఖాస్తుపై పొందవచ్చును.

టెండరు ఫారములు జారీకి ఆఖరు తేది 5-8-1989 సా. 3.00 గం. టెండర్లు తేది 7-8-1989 మ. 1.00 గంట వరకు స్వీకరించి అదేరోజు సా. 3.00 గంటలకు డివిజనల్ ఇంజనీరు, టెలికమ్యూనికేషన్స్, టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరు, పశ్చిమ గోదావరి, ఏలూరువారి కార్యాలయములో హాజరైన టెండరర్ల సమక్షంలో తెరువబడును.

కోరబడిన డాక్యుమెంట్‌లతో అన్ని విధాల భర్తీ చేసిన టెండర్లు శ్రీ కె. సీతయ్య, డివిజనల్ ఇంజనీరు, టెలికం, టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరువారి కార్యాలయం, పశ్చిమ గోదావరి, ఏలూరువారి చిరునామాకు సీల్డు కవర్లలో పంపవలెను. కవరుపైన "Tender for Buildings Zonal Contract for the year 1989-90" అని స్పష్టంగా వ్రాయవలెను.

ధరావత్తు సొమ్మును అకౌంట్స్ ఆఫీసర్ (క్యాష్) టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరువారి కార్యాలయము, పశ్చిమ గోదావరి, ఏలూరువారి పేర్న క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో లేదా అకౌంట్స్ ఆఫీసర్ (క్యాష్) టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరువారి కార్యాలయం, పశ్చిమ గోదావరి, ఏలూరువారికి నగదుగా చెల్లించవచ్చును. డిమాండు డ్రాఫ్టు /నగదు రశీదును సీల్డు టెండరుకు జతపర్చవలెను.

టెండర్లు ప్రస్తుత ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఒరిజినల్ ఎన్‌లిస్ట్‌మెంట్ రుజావును మరియు అనుభవము సర్టిఫికేట్‌ను టెండరుతో దాఖలు పరచవలెను.

టెలికం, డిపార్టుమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ లేదా సబార్డినేట్ యూనిట్‌లలో ఏ కెపాసిటీలోనైన పనిచేస్తున్న దగ్గర బంధువులుగల కంట్రాక్టర్లు టెండరు పెట్టుటకు అనుమతించబడరు.

డివిజనల్ ఇంజనీరు, టెలికం, టెలికం డిస్ట్రిక్ట్ మేనేజరువారి కార్యాలయము, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరువారు ఏ రకమైన అలస్యములకు సంబంధించిగాని, నాసిరకం పనికి సంబంధించిగాని కంట్రాక్టరుపై తమ హక్కులకు భంగంలేకుండా యుక్తమనితోచిన అవసరమైన చర్యలను తీసుకొనవచ్చును.

విజయము పొందిన టెండరర్లు ఈ డిపార్టుమెంట్‌తో ఒప్పందం కుదుర్చుకొనవలసి వుంటుంది. పైన పేర్కొన్న షరతులు టెండరు అగ్రిమెంటులో భాగములై యుండును.

డివిజనల్ ఇంజనీరు, టెలికం.

డైలీ సీరియల్

బిజినెస్‌మేన్

35

తొలి పలుకులు వ్రాయిస్తున్న నిన్నటి ఆపోశం

చల్లాసుబ్రహ్మణ్యం

యస్ యు ఆర్ రైట్! మెచ్చుకోలుగా చూశాడు త్రిభువనరావు

ఇంతకీ గోవర్ధన్ కంపెనీలో నువ్వేం చేస్తావ్? వర్క్ ఇన్‌చార్జ్‌వా? లేక ఇంజనీర్‌వా? ఎందుకంటే నేను ఏ కంపెనీతోనైనా వాళ్ళ పార్టనర్స్‌తో తప్ప ఎంప్లాయీస్‌తో డీల్ చెయ్యను అన్నాడు ఆ యువకుడు దెబ్బతిన్నట్టుగా చూశాడు

నేను ఆ కంపెనీలో ఉద్యోగిలాంటి పార్టనర్‌ని-పార్టనర్‌లా టి ఉద్యోగిని

అ లే? ఆశ్చర్యంగా చూశాడు త్రిభువనరావు

అంటే మీరే అర్థం చేసుకోవాలి ఒక్కొక్క కంపెనీకి ఒక్కొక్క పద్ధతి ఉంటుంది కదా! అన్నాడతను

ఓకే ఇట్సాల్‌రైట్! నేను రెంట్‌లో ఒక్క పైసాకూడా తగించను మీ గోవర్ధన్ రావు నడిగి సాయంత్రంలోగా ఏ విషయం చెప్పు అన్నాడు ఇక మాట్లాడాల్సిందేమీలేదన్నట్లుగా ఫోన్ చేతిలోకి తీసుకుంటూ

వైభవ్ క్షణం ఆలోచించి సాయంత్రం దాకా ఎందుకు? ఇప్పుడే మీ మేనేజర్ దగరకెళ్లి డీల్ సెటిల్ చేసుకుంటాను మిషనరీ రెంట్‌కి తీసుకున్ విషయంలో మరో గంట టైమ్ వేస్ట్ చెయ్యడం నాకిష్టం లేదు త్రిభువనరావు పెదిమల మీద విరుపువ్వు మెదిలింది

దట్స్ రైట్! నాకు తెలుసు నువ్వు గోవర్ధన్ దగ్గర ఉద్యోగివికావని ఏ ఉద్యోగికీ క్షణాలమీద నిర్ణయాలు తీసుకునే అధికారం ఉండదు వైభవ్ ఏం మాట్లాడకుండా వెనక్కి తిరిగాడు

చూడు మిస్టర్! నీకింత టైం స్పేర్ చేసినందుకు కనీసం థాంక్సయినా చెప్పరేం?

ఎందుకు? మీరు నేనడిగిన కన్సెషన్ ఇవ్వలేదుగా ఇద్దరం బిజినెస్ వరంగా కలుసు కున్నాం ఇద్దరికీ టైం వాల్యూ ఒక్కటే ఒక విధంగా మీకంటే నా సమయమే ఎక్కువ విలువైది కారణం మీరు రిటైర్‌మెంట్ స్టేజీలో ఉన్నారు నేను ఇప్పుడే ఫీల్డ్‌లో నిలదొక్కుకుంటున్నవాణ్ణి

ఓ యు ఆర్ ఇంటలిజెంట్! అండ్ ఎ ఎన్టర్‌ప్రైజింగ్ బిజినెస్‌మన్! ఆల్‌రైట్! నిన్ను ఎక్కడో చూసినట్లు ది గుర్తురావడ లేదు ఎక్కడ చూసి వుంటాను?

ఏమో! గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి నేనయితే ఇప్పుడే మిమ్మల్ని చూడ్డం ఇంతకీ నీపేరేమన్నావ్?

వైభవ్ అన్నాను అని తలుపు తీసుకుని వెళ్ళిపోయాడు

* * * *

హలో మిస్! మీరేనా? ఆ గదిలో ఉన్న పెద్దాయనకి సెక్రటరీ? అనలతనికి సెక్రటరీగా ఎలా పని చెయ్యగలుగుతున్నారు? అనే ఎక్స్‌ప్రెషన్‌తో అడిగాడు వైభవ్ త్రిభువనరావు గది పక్కనే ఉన్న చిన్న క్యాబిన్‌లో కూర్చున్న ఓ అందమైన అమ్మాయిని!

అవును ఏం? కోపం ఆశ్చర్యం మేళవించి అడిగిందా అమ్మాయి

మీలాంటి సున్నితమైన అమ్మాయి ఇ త చండశాసనుడి దగ్గర ఎలా పని చెయ్యగలుతోందాని నాకబ్బోంత ఆశ్చర్యంగా ఉందండీ!

వాడ్డూ యూ మీన్?"

ఐ మీన్ ఎగ్జాక్ట్లీ వాట్ ఐసే! నేను చెప్పింది అబద్ధమైతే ఎవర్నయినా అడిగి చూడండి పట్టుకుంటుంటే కందిపోయేలా ఉన్నారు మీరు ఆమె ముఖం కందిపోయింది

ఏయ్ మిస్టర్! మిషనరీ అద్దెకి తీసుకోడాని కొచ్చి మీ పని మీరు చేసుకోక కబుర్లు చెప్తారేం? అందామె కోపంగా

సారీ మిస్! నేను జంటిల్మన్నే! కానీ మీ అందం నా జంటిల్‌నెస్ డామినేట్ చెయ్యడంతో నేనేం మాట్లాడుతున్నానో నాకేం తెలీదు లేదు ఐకాంట్ హెల్పిట్! అన్నాడు వైభవ్

మీ మీద మా బాస్‌కి రిపోర్ట్ చెయ్యాల్సి వస్తుంది ప్లీజ్‌గో " అందామె మరీ కోపంగా

అమ్మో! అ తనని మాత్రం చెయ్యకండి! అన్నాడు భయంభయంగా

అతన్ని చూసిన ఆమెకి నవ్వొచ్చింది ఈ చిన్న ఇతకా ఉద్యోగంకి బోలెడు పరదాలు-వెకిలి వేషాలు మళ్ళీ ఒక్క వార్నింగ్ ఇస్తే చాలు గుండె గాభరా! అనుకుంది

మీ పేరేంటి మేడం? అడిగాడు వైభవ్ నిజయం నటిస్తూ నాపేరు తెలుసుకోవడం అంత వరరమా మీకు? ఎదురు ప్రశ్న వేసిందామె

చాలా అవసరమండీ. ఎప్పుడైనా పరదాగా మీకు ఏ గ్రీటింగో సంపాలనుకున్నానన కోండి అలాగే ఎప్పుడైనా ఫోన్ చేసి మాట్లాడాలనిపిస్తుందనుకోండి పేరు తెలీకపోతే కొంచెం కష్టమే కదండీ.

యూ! గుర్రుమిందామె



ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు

చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ

సారీ! సారీ! మిషనరీ రెంటల్ కొటేషన్స్ ఇస్తారా? అనడిగాడు

ఆమె ప్రింట్ చేసి ఉన్న ఓ రెంటల్ ప్రొపార్మా ఇచ్చి దతనికి

మీ గోడౌన్‌లో ఉన్న ఆ రెండు డ్రెడ్జర్లకేనా రేటు? అన్నాడాశ్చర్యంగా

అవును అందామె కర్ట్‌గా

బాపరే! క్రేన్స్‌కి కూడా గంటల్లెక్కన రేటా? అన్నాడు మళ్ళీ

చూడు మిస్టర్! రోజుల్లెక్కన అద్దెకివ్వడానికి ఇవి వంటసామాన్లు కాదు అయినా నీకేం తెలుసు వాటి గురించి? వెళ్ళి ఈ లిస్ట్ మీ ఇంజనీర్‌కి చూపించు ఆయన ఈ డీల్ ఫిక్స్ చేస్తే వాటిని మా ఇన్‌చార్జ్ ఫోర్‌మన్ మీ కప్పగిస్తాడు

ఓకే అప్పుడు కావాలంటే లారీల వెంట మన్ను కావలా పెడ్డువుగాని అందామె ఆమె అన్నమాటలకు పార్ట్ అవకుండా

ఇప్పుడు నాకో కొత్త విషయం అర్థమైంది మేడం అన్నాడు అప్పుడే ఏదో కనిపెట్టినట్లు

ఏమిటది? విసుగ్గా అడిగింది

ఏంలేదు మీరు కోపంలో కూడా చాలా అందంగా ఉంటారండీ! అన్నాడు చిలిపిగా నవ్వుతూ

మిస్టర్! దిసీజ్ టూమచ్ నేను వెంటనే మీ బాస్‌కి కంప్లెయింటిస్తాను వాటీజ్ యువర్ నేమ్? కమాన్ టెల్‌మీ

అందామె నోట్ చేసుకోవడానికన్నట్లు ప్యాడ్ చేతిలోకి తీసుకుంటూ

అసలే నా పేరు చిన్నది మీరు షార్ట్ హ్యాండ్‌లో రాస్తే మరీ చిన్నదౌతుంది వద్దు లెండి నీ యూ స్ట్రీట్ లేడీ. మళ్ళీ కలుద్దాం అని ముందుకు వెళ్ళిపోయాడు

ఆమె వెంటనే డైరక్టరీలో నంబర్ చూసి గోవర్ధన్ కన్‌స్ట్రక్షన్స్‌కి ఫోన్ చేసింది

హలో గోవర్ధన్ బిల్డర్స్? ఐ వాంట్ టు మేక్ ఎ కంప్లెయింట్ ఎగెనెస్ట్ యువర్ ఎంప్లాయీ పేర్‌షల్‌ఐ ?

వన్ సెకండ్! అని ఎక్కడికో కనెక్షన్ ఇచ్చాడు ఆపరేటర్

దేన్ని గురించి మేడం? మీరెవరు? అడిగాడు అవతలి వ్యక్తి

అయాం రమణి ఫ్రం త్రిభువన్! మీ ఎంప్లాయీ ఇక్కడికొచ్చి మిస్ బిహేవ్ చేశాడు అలా టిహాళ్ళని చేర్చుకుంటే మీ కంపెనీకే పరువు చేటు

ఎవరు మేడ అతను? మేము వెంటనే యాక్షన్ తీసుకుంటాం అవతలి కంఠం పలికింది

అతని పేరు తెలీదు

"మరి పేరు తెలీకుండా ఎలా యాక్షన్ తీసుకోగలం మేడం?

"కరెక్టేగానీ! ఓక్లూ అతనిరోజు మిషనరీ రెంట్‌కి తీసుకునే విషయం మాట్లాడ్డాని కొచ్చాడు కుడ్‌యు రేకవుట్ హాత్ నేమ్?

ఓకే మేడం? ఐ షల్ ట్రైఫర్ ఎం ఎన్నినే ఈ రోజు మా ఇంజనీర్‌గారు మా బాస్ మీ కంపెనీకి వస్తారు "

మా ఇంజనీర్‌గారు ఇలాంటివి నచించరు ఆయనకి కంప్లెయిట్ చెయ్యండి చెప్పాడవతలి వ్యక్తి

ఓకే! అని ఫోన్ పెట్టేసింది రమణి

(ఇంకావుంది)

మంచి చెడుల అక్షర విన్యాసమిది

"టాప్‌స్టార్" నవల నెటి సామాజిక స్పృహ నుండి అనువరించి పల్లవించిన ఒక అద్భుతం పాఠకులను అమితంగా ఆకర్షిస్తూ చదువుతున్నంతసేపు మనసులో భావోద్రేకం కలిగించుచున్నది కథా బలం అపూర్వం రచన తనదయిన ఒక శైలిని ఉత్తమ స్ఫూర్తితో పూరించిన శంఖు నేటి కాంట్రాక్టర్ల ఆలోచనలు వ్యాపార రహస్యాలు ఎత్తుగడలను ఆపోసన పట్టి నవల రూపాన నవిన రంగా అందించారు మరోసేపు టాప్‌స్టార్ ఒక నవలే కాదు సమాజంలో గూడు కట్టుకున్న కొందరి స్వార్థపరుల అవినీతికి అక్షర విన్యాసం. రచయిత చల్లా సుబ్రహ్మణ్యం గారికి అభినందనలు

- పుట్టా శ్రీనివాసరావు
ఆత్మకూరు మంగళగిరి మండలం

విశ్వదర్శనం

నిషేధం తెచ్చినతంటా

దంతాల దిగుమతిపై అమెరికా యూరప్ దేశాలు ఇటీవల విధించిన నిషేధం తీవ్ర వివాదానికి దారితీసింది ఈ నిషేధం విధించే ముందు ఆయా ప్రభుత్వాలు తమను సంప్రదించలేదని దానిని వ్యతిరేకిస్తున్న దక్షిణ ఆఫ్రికా శాస్త్రవేత్తలు అంటున్నారు లండన్‌లోని దంతాల వ్యాపార సమీక్షామండలి దంతాల దిగుమతి నిషేధించవలసిందిగా ఎపార్సు చేసిందని ఆ శాస్త్ర వేత్తలు ఆరోపిస్తున్నారు

దక్షిణ ఆఫ్రికా దేశాలపట్ల అమిత్రవైఖరితోనే ,ఈ నిషేధాన్ని విధించినట్లు వారు ఆరోపిస్తున్నారు దంతాల దిగుమతిపై దక్షిణ ఆఫ్రికా దేశాలకు ఏటా 80 మిలియన్ డాలర్ల ఆదాయం వస్తోంది ఏనుగులు ఇతర దేశాల సంరక్షణకులను విపరీతంగా ఆకర్షిస్తున్నాయని ఏనుగులు అంతరించిపోకుండా చూసేందుకు వాటికి ప్రోత్సాహం ప్రాముఖ్యం ఇవ్వవలసి ఉంటుందని వారు అంటున్నారు

దక్షిణ ఆఫ్రికా దేశాలలోని జాతీయ పార్క్‌లో రమారమి 5 లక్షల చదరపు కిలోమీటర్లు ఏనుగుల సంచార నిమిత్తం కేటాయించారు మిగిలిన ఏనుగులు బహిరంగ ప్రదేశాలలో సంచరిస్తున్నాయి అయితే ఏనుగుల వల్ల ప్రజలకు కొంత ఇబ్బంది పోనీ కూడా ఉ టోంది సంవత్సరపు శ్రమతో రూపొందించుకున్న వాటిని ఏనుగులు ఒక్క రాత్రిలోనే నేలమట్టం చేస్తున్నాయి ఏనుగులను పాతమార్పడమే ఈ సమస్యకు పరిష్కారంగా లోగడ భావించేవారు అయితే ఏనుగులను ఆర్థికపరమైన ఆస్తులుగా పరిగణించి వీటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవడమే పరిష్కారమని కొత్తగా ఏర్పాటు చేసిన పర్యావరణ ట్రస్టు సూచించింది

కొన్ని ఏనుగులను వేటగాళ్ళకు అప్పగించి కొన్నిటిని మాత్రమే పెంచాలని ప్రజలకు ఏనుగు మాంసాలను దంతాలను అమ్మడం ద్వారా ఆదాయం పొందాలని ఈ ఆదాయాన్ని ఆసుపత్రులు పాఠశాలల నిర్మాణానికి వినియోగించాలని ఏనుగులవల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆ ట్రస్టు సూచించింది

వంటకు రిమోట్ కంట్రోల్!

ఆ ఇంటిలో ఒక గదిలో కూర్చొని మరొక గదిలోని పరికరాలను పని చేయించవచ్చు! ఉదాహరణకు పడక గదిలోని క ట్రోల్ ప్యానెల్ ఆ ఇంటిలోని లైట్లను ఏ సమయానికి ఆర్పి వేయుమంటే ఆ సమయానికి ఆర్పి వేస్తుంది! టెలివిజన్‌ని కూడా ముందుగా నిర్దేశించిన సమయానికి ఆపి వేస్తుంది! అదే కంట్రోల్ ప్యానెల్ ఆ ఇంటిలోని శీతోష్ణ స్థితిని కూడా అదుపు చేస్తుంటుంది!

ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఈ క ట్రోల్ ప్యానెల్ ని ఆ ఇ టి వెలుపలి నుంచి కూడా పని చేయించగలగడం మరొక ఎత్తు! ఇంటి యజమాని ఏ ఆఫీసులోనో కూర్చుని ఒక్క టెలిఫోన్ కాల్ చేసినా ఈ క ట్రోల్ ప్యానెల్ పని మొదలు పెట్టి ఇంటిలో వంట చేసే పరికరాలకు పని పురమాయించి సదరుయజమాని ఇంటికి చేరుకునే సరికి వ ట పని ముగిసి వేస్తుంది! అందుల సౌకర్యార్థ ఇటువంటిదే బ్రెయిలీ కోడ్ గల మరొక ప్యానెల్ కూడా వుంటుంది ఈ రిమోట్ క ట్రోల్ ద్వారా జరిగే వ టలో ఒకవేళ అగ్నిప్రమాదం లాంటిది ఏర్పడితే కంట్రోల్ ప్యానెల్ దానిని పసిగట్టి తనే స్థానిక అధికారులను హెచ్చరిస్తుంది! అమెరికాలోని అప్పర్ మార్ల్‌బరో వద్దగల స్మార్ట్ హౌస్ డెవలప్‌మెంట్ సెంటర్ సంస్థ పరిశోధకులు ఈ దశాబ్దా తానికి ఈ ప్యానెల్స్ ని అందుబాటులోకి తెస్తున్నారు

మయసభలో సుయోధనుడికి పరాభవం మాయా జూదానికి పాండవులకు శకుని ఆహ్వానం

పాండవులు తలపెట్టిన రాజసూయయాగం పూర్తవుతుంది నాటి సభలో యావత్ భరతఖండంలోని రాజులు మహారాజులు బుషులు మునులు అందరూ ఉంటారు ప్రతి ఒక్కరూ ధర్మరాజు చక్రవర్తిత్వాన్ని పాండవుల ఆధిక్యాన్ని హృదయ పూర్వకంగా అంగీకరిస్తారు యాగం ముగిసిన వెంటనే అతిథులందరూ ఒకరొకరే తరలి వెళ్లిపోతున్నారు శ్రీకృష్ణుడు కూడా ద్వారకకు తిరిగి వెళ్లిపోవడానికి బయలుదేరుతూ పాండవుల దగ్గర ద్రోణాచార్యుడు కృపాచార్యుడు భీష్మ ఎతామహాల దగర సెలవు తీసుకోవటం కోసం వెళ్తాడు

మనసులో అమాయాదేశాలు నింపుకుని పైకి మాత్రం అభిమానం ప్రేమ నటిస్తూ శకుని దుర్యోధనుడు ఇద్దరు ఆగిపోయారు ఇంద్రప్రస్థ నగర నిర్మాణం అబ్బురపరుస్తూ పాండవుల సంపద భోగభాగ్యాలు చూసి లోలోపల రగిలిపోతూ పాండవులను సర్వనాశనం చేయటం కోసం సరికొత్త కుతంత్రం కోసం ఆలోచిస్తాడు శకుని

వాస్తవానికి యాగం ముగిసిన వెంటనే దుర్యోధనుడు కూడా కర్ణుడితో పాటే హస్తినకు వెళ్లిపోదామంటాడు కానీ శకుని అతన్ని బలవంతగా ఆ మయసభను ఇతర ఇంద్రప్రస్థ నగర శోభలను తిలకి చమంటాడు కళ్ళలోగా తాను చేయవలసిన ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని ముగిస్తాన టాడు శకుని ఎలా అడిస్తే అలా ఆడే దుర్యోధనుడు ఇష్ట లేకపోయినా ఆగిపోయి నగరాన్ని చూడటం కోసం బయలుదేరతాడు

దుర్యోధనుడు శకుని ఏ విధంగా ఆలోచిస్తున్నారో తెలుసు కనుక శ్రీకృష్ణుడు కురువంశ పెద్దలందరి దగ్గర రానున్న చెడుకాల గురించి ఆవేదనతో మాట్లాడతాడు అత్యంత శీఘ్రంగా రాబోతున్న దుష్ట పరిణామాలను ఆపగలిగితే ఆపమని భీష్ముడు శ్రీకృష్ణుణ్ణి వేడుకుంటాడు అయితే ఆ విషయంలో తాను అశక్తుడనని జరుగనున్నది జరుగక ఆగదని చెప్పి శ్రీకృష్ణుడు అందరి దగర సెలవు తీసుకుని వెళ్లపోయాడు

సరిగ్గా అప్పుడే దృపదుని కుమారుడు దుష్టద్యుమ్నుడు తనను ఆశీర్వదించమని ద్రోణాచార్యుడు దగరకు వస్తాడు కేవలం అతడు ద్రోణుణ్ణి వధించటం కోసమే జన్మించారు ఆ విషయం ద్రోణుడికి తెలుసు ద్రోణుడు ఆశీర్వదించగలడా లేదా అని దృపదుడు చూస్తాడు కానీ ద్రోణుడు దృష్టద్యుమ్నుడి జీవన లక్ష్యం పూర్తి కావాలని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తాడు దృపదుడి హృదయం అప్పుడు వ్రణా త గా మారిపోతుంది

విధి విధానాన్ని గురించి తల్చుకుంటూ కురువృద్ధులు తల్లడిల్లిపోతు డగా శకుని ధర్మరాజుతో జూదం ఆడుతుంటాడు శకుని ఎలా పాచికలు అలాగే పారతాయని ధర్మరాజుకు తెలుసు అయినా ఆశ్చర్యకర గా ఆ రోజు ప్రతిసారీ శకుని ఓడిపోతాడు అన్నీ ఓడిపోయిన తర్వాత పందెంలో చివరిసారి గంధర రాజ్యాన్ని పణంగా పెడతాడు పాండవులు అందుకు అంగీకరి చరు జూదంలో రాజ్యంను పెట్టడ మంటి పద్ధతి కాదని ధర్మరాజు అంటాడు కాని జూదంలో ప్రతిదీ పణంగా పెట్టవచ్చునని అదే క్షత్రియ ధర్మమని అంటాడు

శకుని ఘోర పరాజయం చూసి పాండవులు చకితులవుతారు అయితే ఆ రోజు శకుని కావాలనే ఓడిపోయాడని అతడి ఓటమి వెనుక ఒక భయ కరమైన కుట ఉన్నదని వాళ్లు ఊహి చలేకపోయారు

శకుని ఓడిపోయాడని తెలుసుకుని దుర్యోధనుడు మ ందుగా నీరు రవాయాడు తరువాత శకునిమామమీద ఆగ్రహాన్ని ప్రదర్శి చాడు అప్పుడు శకుని తన ఓటమి వెనుక ఒక పెద్ద కారణం ఉందని అది తర్వాత చెప్తానని అంటాడు దుర్యోధనుడు వికలమైన మనసుతోనే మయసభను చూసి రావటానికి బయలుదేరతాడు

దానవ శిల్పమయుడు నిర్మించిన మయసభ భూలోకంలో ఇంద్ర ప్రస్థంలో తప్ప మరెక్కడా ఉండదు అదొక పెద్ద వింతం మయసభలో ప్రవేశించి దుర్యోధనుడు అడుగడుగునా దిగ్భ్రాంతికి లోనవుతాడు ఒకచోట నీళ్ళు కనిపిస్తాయి దుర్యోధనుడు వెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ నీళ్ళు నిండుగా ఉన్న సరోవరం దగ్గరకు నడుస్తాడు కానీ అక్కడ నీళ్ళు ఉండవు దుర్యోధనుడు ఆశ్చర్యపోతూ ముందుకు కదులుతాడు మరోచోట మరో సరోవరం కనిపిస్తుంది అదికూడా తన భ్రమే అనుకొని దుర్యోధనుడు ఆ సరోవరంలో అడుగు పెట్టి దభేలున అందులో పడిపోతాడు అక్కడ నిజంగానే సరోవరం ఉంటుంది సరిగ్గా అదే సమయంలో మయసభ భవనం మేడమీద నుంచి ద్రౌపది దుర్యోధనుని చూసి అతని అవస్థను గమనించి నవ్వుతుంది

ద్రౌపది నవ్విన ఆ నవ్వు దుర్యోధనుడిలో ఆత్మాభిమానం రెచ్చగొట్టి అతడు దానిని ఘోరమైన పరాభవంగా భావిస్తాడు తనలో మనోద్వేగంగా రగులుతున్న పరాభవానికి తట్టుకోలేక దుర్యోధనుడు ఆత్మహత్యా ప్రయత్నం చేసుకుంటాడు అప్పుడు శకుని అతడ్ని వారించి ఆ పరాభవానికి తగిన ప్రతీకారం తీర్చుకునే మార్గం తాను చెబుతున్నానని దుర్యోధనుడ్ని క్షణమే పాస్తినావురానికి తీసుకువస్తాడు అప్పటికే పాండవులకు వ్యతిరేకంగా శకుని ఒక పెద్ద కుట్ర ఎద్దం చేస్తాడు

ఆ మరునాడు దుర్యోధనుడు శకుని ధృతరాష్ట్రుని దగరకు వెళ్ళి రాజసూయ యాగాన్ని విజయవంత గా ముగి చిన సందర్భంగా పాండవులు జూదం ఆడటం కోసం ధర్మరాజును హస్తినావురానికి ఆహ్వానించమని చెబుతారు అందుకు ధృతరాష్ట్రుడు అంగీకరించడు కానీ దుర్యోధనుడు బలవంతంగా అతనిచేత ఒప్పంపజేస్తాడు

ధృతరాష్ట్రుడు అంగీకరించిన మీదట కూడా జూదం కోసం ధర్మరాజు వస్తాడో లేదోనని దుర్యోధనుడు సందేహపడతాడు యుద్ధానికి పిలిచినా జూదానికి ఆహ్వానించినా క్షత్రియుడైనవాడు అవివార్యంగా వచ్చితీరుతాడని పాండవులు క్షత్రియ ధర్మాలను తూచ తప్పకుండా పాటిస్తారని శకుని చెబుతాడు పాండవులకు ఆహ్వానం వెళ్తుంది ధృతరాష్ట్రుని ఆహ్వానాన్ని మన్నించి పాండవులు హస్తినకు బయలుదేరతారు

ఇక ప్లాస్టిక్‌తో కార్లు, విమానాలు!

ఇక మీదట కార్లు విమానాలు ప్లాస్టిక్‌తో తయారయ్యే అవకాశాలు ఏర్పడుతున్నాయి! భవిష్యత్తులో ఆటోమొబైల్ ఏరోస్పేస్ పరిశ్రమలు తమ ఉత్పత్తులకై లోహాలకు బదులుగా అధిక మన్నిక కలిగి వుండే ప్లాస్టిక్‌లను కార్బన్ ఫైబర్ మిశ్రమాలను వినియోగించవచ్చునని ప్రతిపాలేక్షలేవి అమెరికన్ సంస్థ వరల్డ్ వ్యూచర్ సొసైటీ పేర్కొంది పూర్తిగా ప్లాస్టిక్‌తో తయారయ్యే కార్లు విమానాలు వచ్చే శతాబ్దంలో సర్వసాధారణం అవుతాయని ఈ సంస్థ అధికారులు అన్నారు

ఇప్పటికే కొన్ని మోటారు వాహనాలకు వినియోగిచిన ప్లాస్టిక్ సెరామిక్ విడిభాగాలు ఇంధనాన్ని ఆదా చేస్తున్నాయని ఈ కొత్త రకం ప్లాస్టిక్ సెరామిక్‌లు అత్యధిక ఉష్ణోగ్రతలను కూడా తట్టుకు టాయని పరిశోధకులు చెప్పారు తక్కువ బరువు వు డే ఈ విధమైన పరికరాలను ఇటీవల ఎక్కడా ఆగకు డా ప్రవంచాన్ని చుట్టి వచ్చిన వాయేజర్ విమానంలో కూడా వాడారు ఈ అత్యాధునిక ప్లాస్టిక్ సెరామిక్ పదార్థాలు భవిష్యత్తులో మోటారు శకటాలు విమానాల నమూనా నిర్మాణాలలో ఎక్కు మార్పులకు కారణమవుతాయని కూడా భావిస్తున్నారు

విప్లవ భారతం

నీటికి శత్రువు జామాయిల్ చెట్టు!

జామాయిల్ చెట్లు నీటి మట్టాన్ని బాగా తగ్గిస్తాయని నీలగిరి ప్రాంతంలో 1987 88 సంవత్సరంలో సంభవించిన నీటి కొరత జామాయిలు తోటల పెంపకం వల్లనే జరిగిందని ఉదకమండలంలోని సెంట్రల్ సాయిల్ ఎండ్ వాటర్ కన్సర్వేషన్ రీసర్చి ఇన్స్టిట్యూట్ వారు ప్రకటించారు

ఆ ప్రాంతంలో నీటిమట్టం పది సంవత్సరాల కాలంలోనే 40 శాతానికి పైగా తగ్గిందని పరిశోధనలో తేలింది ఆ తర్వాత ఆరేళ్ళలో పెంచిన జామాయిలు చెట్లవల్ల 30 శాతం మళ్ళీ ఆరేళ్ళల్లో ఇంకొక 30 శాతం తగ్గిందని పరిశోధకులు తేల్చారు

జామాయిలు చెట్లు భూమి నుండి చాలా అధికంగా నీరు పీల్చుకోవడం వల్ల నీటిమట్టం తగ్గిపోతుందని భూమిలో నీరు ఊరే అవకాశం లేకుండా ఈ చెట్లు చేస్తాయని పరిశోధకులు ధృవీకరించారు అయినప్పటికీ నీలగిరి ప్రాంతంలో వరదలను అరికట్టే పేరుమీద జామాయిలు తోటల పెంపకం పెరుగుతూనేవుంది దీనివల్ల నీటిమట్టంలోనే కాక ఆ ప్రాంతంలో వాగులు సెలయేళ్ళు గూడా ఎండిపోతున్నాయి

ఇంధన పొదుపులో కెన్యన్ కృషి

కెన్యా దేశంలో ఒక ప్రముఖ కుమ్మరి ఇంధనాన్ని పొదుపుచేసే కుండలు తయారుచేయడంలో చాలా ప్రసిద్ధిపొందారు ఇప్పు డాయన కొత్తగా మట్టితో తయారు చేసిన కుక్కర్‌ను కమక్కున్నారు ఈ కుక్కర్‌ని వ్యాపారస్థాయికి తీసుకెళ్తే ఇది ఆఫ్రికా స్త్రీలకు ఒక వరం అవుతుందని ఒక దశాబ్దికాలంగా ఆఫ్రికా స్త్రీలు ఎదుర్కొంటున్న వంటచెరకు సమస్యను నివారించగలుగుతుందని పాపోన్ అనే వార్తాసంస్థ ప్రకటించింది

ఈ కుక్కర్ అనిరిని బయటికిపోకుండా అవుతుంది మంట తీవ్రతవల్ల కన్నా ఆవిరివల్ల త్వరగా ఉడుకుతుంది కాబట్టి తక్కువ వంటచెరకు ఖర్చుతో పదార్థాలను ఆవిరిమీద వండుకోవచ్చును

కెన్యాలోని పట్టణ వ్యవసాయవర్గాలు 90శాతం గ్రామాల ప్రజలు వంటకోసం బొగ్గు కట్టెలపై ఆధారపడతారు

దీనివలితంగా దేశంలో మిగిలిన 29 శాతం అడవి జనాభా వత్తిడివల్ల అతి వేగంగా తరిగిపోయే అవకాశం వుంది ఎందుకంటే 25మిలియన్ జనాభాగల ఈ దేశం జనాభా పెరుగుదల రేటు సంవత్సరానికి 42 శాతం వుంది అంటే ప్రపంచ లెక్కల్లో అన్నిటికన్నా ఎక్కువ పెరుగుదలగలది

ఈ వంట కుక్కర్లను వ్యవసాయ సామాజికసేవల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖలు సరఫరా చేస్తాయి జిల్లాస్థాయి అధికార్లు గ్రామీణ స్త్రీలకు స్త్రీ సంస్థలకూ ఈ కుక్కర్ల గురించీ అవి పనిచేసే తీరుమగురించి వివరిస్తాయి ఇదేకాక ఇంధనాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశం మీద జిల్లాలోని వివిధచోట్ల సెమినార్లు నిర్వహించి ప్రజలకు పరిజ్ఞానాన్ని కలిగిస్తాయి

ఏనుగులదాడికి 9మంది బలి

రాంచి జిల్లాలో ఇరవై ఏనుగులు ఇప్పటికే తొమ్మిదిమందిని చంపాయని అటవీ అధికారులు వెల్లడించారు రెండుకాలం క్రితం ఏనుగుల గుంపులు మధ్యప్రదేశ్ అడవుల్లోకి తరలి వెళ్ళాయి కానీ రెండు నెలల క్రితం మళ్ళీ బీహార్ అడవుల్లోకి ఏనుగుల గుంపులు ప్రవేశించాయి అప్పటినుంచి ఏనుగులగుంపులు రాంచీ గుమ్లా జిల్లాలలో బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి రాంచీ జిల్లాలో లవుంగ్ కర్రా బ్లాక్‌లలో పిల్లతో సహా తొమ్మిదిమ దిని ఏనుగులు ఇప్పటివరకూ చంపాయి కొత్తగా సంతానోత్పత్తి సాధి చిన ఏనుగులు రాంచీ సమీపంలోని పది పద్ద వుంటున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు ఈ ఏనుగులు అహారంకోసం సమీప గ్రామాలపై దాడిచేస్తున్నాయి రామన్న కొద్ది రోజులలో ఈ ఏనుగులు తమ స్వస్థలమైన ఎంగ్‌భూ జిల్లా అడవులలోకి తరలిపోవచ్చునని ఆశిస్తున్నారు

ఓడలేయని యినరించిన శతవర యప్రయము తన మనంబునకు దా
నొరులకు నవ సేయకునికి పరాయణము పరమ ధర్మవతముల కిల్కున్

ఆంధ్రపత్రిక

శివలింకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972

మంచి మలుపు

ఇరవై తొమ్మిదో తేదీ దాటి ఇంకో అరక్షణమైనా భారత శాంతి సేనలు శ్రీలంక గడ్డమీద కొనసాగడానికి వీలు లేదన్నాడు శ్రీ ప్రేమదాస.

భారత- శ్రీలంక ఒప్పందం పూర్తిగా అమలు జరిగే వరకు శాంతిసేన అక్కడి నుండి ఒక్క అర అంగుళమైనా వెనుకకు మరలబోదన్నారు శ్రీ రాజీవ్‌గాంధీ.

ఇరవై తొమ్మిదో తేదీ రానే వచ్చింది. పోనూ పోయింది. అటు శ్రీ ప్రేమదాస, ఇటు శ్రీ రాజీవ్‌గాంధీ తమ తమ వైఖరులను సడలించుకొన్నారు. సవరించుకొన్నారు.

ఒక దానితో నొకటి తల పడతాయనుకొన్న రెండు మహా మారణాయుధాలు ఘర్షణకు స్వస్తి చెప్పి వెనుకకుతగ్గినప్పుడు ఎటువంటి ఆనందానుభూతి కలుగుతుందో భారత శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర విరుద్ధమైన ప్రకటిత వైఖరులను విడనాడుకొని చర్చలకు సిద్ధపడినందువల్ల ఉభయ దేశాల ప్రజలకు అటువంటి హర్షాతిరేకమే కలిగిందని చెప్పాలి. శ్రీలంక గడ్డమీద భారత- శ్రీలంక సేనల మధ్య ఘర్షణ సంభవించి ఉంటే అది ఎంత ఆవేదన కలిగించి ఉండేదో చెప్పనలవి కాదు. అటువంటి ఉపద్రవం తొలగినందుకు అందరమూ సంతోషించవలసి ఉంది.

శ్రీలంకలో శాశ్వతంగా తిష్ఠవేసుకొనే దురుద్దేశం ఎంత మాత్రం లేదని చెప్పడానికి సంకేతంగా శాంతిసేనల క్రమ ఉపసంహరణ కార్యక్రమాన్ని ఇరవై తొమ్మిదో తేదీ నాటి నుంచి భారత ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. తక్షణమే వైదొలగిపోవలసిందని జూన్ 1వ తేదీ నాడు శాంతిసేనకు ఇచ్చిన ఏకపక్షమైన అల్టిమేటమ్‌ను శ్రీలంక ప్రభుత్వం ఉపసంహరించుకొన్నది. ఫలితంగా రెండు దేశాల మధ్య నడవగాహనకు, సామరస్యపూర్వకమైన సంభాషణకు అనువైన వాతావరణం తిరిగి నెలకొన్నది.

శ్రీ ప్రేమదాస ఏకపక్షంగా అల్టిమేటమ్‌ను జారీ చేసినప్పటి నుంచి మొన్న 29వ తేదీ నాటి రాత్రి వరకు శాంతిసేన సమస్యపై మన దేశంలోని ఆలోచనావరులు వివిధములైన, విభిన్నములైన అభిప్రాయాలను ప్రకటించారు. శ్రీలంకలో తమిళులకు సంపూర్ణమైన రక్షణ లభించేవరకు శాంతిసేన అక్కడ కొనసాగవలసిందేనని కొందరు సూచించారు. ఎన్ని వ్యయ ప్రయాసలకోర్చి అయినా శాంతిసేనను అక్కడ ఉంచి తీరవలసిందేనని వీరు వాదించారు. దీనిని భారతదేశ ప్రతిష్ఠకు సంబంధించిన సమస్యగా వీరు చిత్రీకరించారు. శ్రీలంక వద్దన్న తర్వాత అక్కడ మన సేనలు కొనసాగడంలో అర్థం లేదని మరి కొందరు అభిప్రాయపడ్డారు. శ్రీలంకకు మన సేనలను పంపించడమే తప్పుడు విధానమని అసలు ఏనాడో ఉపసంహరించుకొని ఉండవలసిందని వేరొక అభిప్రాయం వినవచ్చింది. ఎవరు ఏమి అన్నప్పటికీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మాత్రం శాంతిసేనను ఉపసంహరించుకొనే ప్రసక్తే లేదు పొమ్మన్నారు. శ్రీ ప్రేమదాస పెట్టిన గడువును పాటించబోమని ఒకటికి పదిసార్లు స్పష్టం చేశారు.

శ్రీ ప్రేమదాస తాను ఏకపక్షంగా నిర్ణయించిన జులై 29వ తేదీ గడువును సడలించుకొన్నారే తప్ప, శాంతిసేన తమ గడ్డ మీద కొనసాగడానికి వీలులేదనే వైఖరిని మాత్రం విడనాడుకోలేదు. శాంతిసేన కొనసాగడం తమకు ఎంత మాత్రం హితవు కాదనే ఆయన అభిప్రాయంలో మార్పు వచ్చిన సూచనలు కానరావడం లేదు. అదే సందర్భంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ భారత శ్రీలంక ఒప్పందం సంపూర్ణంగా అమలు జరిగే వరకు, తమిళులకు అధికారంలో వాటా లభించే వరకు శాంతిసేనను ఉపసంహరించుకోబోమనే వైఖరిని విడనాడుకోవలసి వచ్చిందనుకోవడానికి ఆస్కారం కలుగుతున్నది. శ్రీ ప్రేమదాస పెట్టిన గడువు నాడు అంటే జులై 29వ తేదీనాడు కొంత మంది శాంతి సైనికులను లాంఛనప్రాయంగానే అయినా స్వదేశానికి రప్పించడం ఇందుకు ఒక నిదర్శనం. అక్కడి ప్రజల అభీష్టానికి విరుద్ధంగా వరాయి గడ్డమీదికి సేనలను పంపించడమనేది అంతర్జాతీయ నీతికి భంగకరమైనది. దేశాల మధ్య శాంతియుత సహజీవన సిరికి విఘాతం కలిగించేది. ఈ సంగతి మనకు బాగా తెలుసు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పెంచి పోషించిన గొప్ప గుణమే ఇది. అవతలివారి ఇష్టానికి వ్యతిరేకంగా మనం మన సేనలను అక్కడకు పంపించలేదు. అయితే వారి అభీష్టానికి విరుద్ధంగా మన సేనలను అక్కడ కొనసాగించదలిచాము. ఎవరు ఏమని అన్నప్పటికీ, ఇక్కడే శ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వం తప్పటడుగు వేసింది. లేనిపోని ప్రతిష్ఠకు పోయి శాంతిసేనను ఉపసంహరించుకునేది లేదని భీష్మించుకున్నది. కోరి అప్రతిష్ఠ కొని తెచ్చుకొన్నది.

శ్రీలంకలోని తమిళుల ధన, మాన, ప్రాణాల పట్ల మనము ఆందోళన చెందడంలో తప్పు లేదు. కాని భారతీయ తమిళులతో సమానంగా శ్రీలంక తమిళులను పరిగణించబోవడం వారికి రక్షణ కల్పించే ఉద్దేశంతో శ్రీలంక ప్రభుత్వం ఇష్టా యిష్టాలతో నిమిత్తం లేకుండా మన సేనలను అక్కడ కొనసాగించబూనడం అనే వైఖరిలో ఔచిత్యం కానరావడం లేదు.

శ్రీ ప్రేమదాస తన పూర్వీకుడు కుదుర్చుకొన్న ఒప్పందాన్ని గౌరవించాలనే మర్యాదను పాటించకుండా శాంతిసేనకు ఏకపక్షమైన గడువును ప్రకటించి భారత ప్రభుత్వాన్ని, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కవ్వించారు. ఆ కవ్వింపునకు శ్రీ రాజీవ్‌గాంధీ సునాయాసంగా రెచ్చిపోయారు. ఆ విధంగా శ్రీలంక సార్వభౌమాధికారాన్ని గుర్తించి వ్యవహరించాలనే పెద్ద మనసు భారత దేశానికి కొరవడిందనే అపనిందకు అవకాశం కల్పించారు. అసత్యంగానైనా విజ్ఞతాపూర్వకమైన నిర్ణయం తీసుకొన్నారు. ఇది ఒక మంచి మలుపు.

జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడైనా శ్రీలంకతో జరిపే చర్చలలో అక్కడి తమిళుల రక్షణ విషయంలో వీలైన హామీలు పొంది, దానితో నిమిత్తం లేకుండానే శాంతిసేనల ఉపసంహరణను త్వరితం చేయడం ఆ వసరం. మరొకసారి ఇటువంటి ఇరకాటమైన పరిస్థితికి తావు ఇవ్వకుండా చూడడం భారత జాతి ఔన్నత్యాన్ని కాపాడే అంశం కాగలదు.

మంచిమాట

*ఇతరుల పట్ల చెడుగా ప్రవర్తించిన వారిని చూసి నవ్వడం, వెక్కిరించడం సులభమే కానీ, వారు నీపట్ల చెడుగా ప్రవర్తిస్తే ఎదుర్కోవడం కష్టమే

-సోమర్‌సెట్ మామ్

శ్రీలంకలో శాంతిసేన

(గత సంచిక తరువాయి)

రామ రామ భారత ప్రభుత్వంపై తమిళనాడు ప్రజల, ప్రభుత్వ ఒత్తిడి అధికమైంది. ఏ విధంగానైన ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలని భారత ప్రధానికి తమిళనాడు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేయడం, తమిళ పులులు కూడా భారతదేశ దౌత్యం అర్థం చేసుకోవడం జరిగింది. వీరి అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వం శ్రీలంక ప్రభుత్వంతో చర్చలు సాగించింది. చర్చలు ప్రారంభించిన ప్రతిసారి ఏదో ఒక విషయంపై ప్రతిష్టంభన ఏర్పడి కాలయాపన జరిగేది. 1987 జూలై 28 వ తేదీ వరకు అసలు ఏదైనా ఒప్పందం కుదురుతుందా అనే అనుమానం ఈ విషయం అవకాశంతో గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ కలిగేది. ఎట్టకేలకు భారత్, శ్రీలంకలు ఒక ఒప్పందానికి రావటం జరిగింది. కాని ఆ సమయంలో కొంలో పరివర ప్రాంతాలలో ఉగ్రవాదుల అలజడి తీవ్రతరంగా ఉంది. భారత ప్రధాని పర్యటనకు పరిస్థితులు అనుకూలంగా లేవు. బాంబు పేలుళ్లతో కొంలో దద్దరిల్లి పోతుంది. ఇవేవీ భారత ప్రధాని కృత నిశ్చయాన్ని మార్చలేక పోయాయి. అంతటి అల్లకల్లోల పరిస్థితిలోనూ కొంలో వెళ్లి ఒప్పందంపై సంతకం చేసి, భారతదేశం శ్రీలంకలో శాంతిని పునరుద్ధరించటానికి కృత నిశ్చయంతో ఉందని ప్రధాని నిరూపించారు. ఈ సమస్య ఏ రూపం దాలుస్తుందోనని ఆందోళనతో ఎదురుచూస్తున్న ప్రపంచ దేశాలు సంతృప్తిగా నిట్టూర్పు విడిచాయి.

కుదిరిన ఒప్పందం మేరకు భారత దేశం శాంతి సేనను శ్రీలంకకు తరలించింది. శ్రీలంకలోని తూర్పు, ఉత్తర ప్రాంతాలకు మాత్రమే ఈ సేన పరిమితం. ఈ ప్రాంతంలోని ప్రజల రక్షణ, ఎన్నికలు నిర్వహించడం, స్థానిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం, ఆ ప్రభుత్వానికి విస్తృత అధికారాలు ఇవ్వటం మొదలైన అంశాలు ఒప్పందంలో చోటు చేసుకున్నాయి. భారత శాంతి సేనకు ఆయుధాలు అప్పగించటానికి అన్ని తమిళ గ్రూపులు ఒప్పుకొన్నాయి. ఆయుధాల అప్పగింత కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్న దశలో ఎల్. టి. టి. ఇ. ఇచ్చిన మాటకు భిన్నంగా తమకు మరిన్ని హామీలు లభిస్తే కాని ఆయుధాలు అప్పగించం అని మొరాయించటం జరిగింది. తమిళ టైగర్లను బుజ్జగించే ప్రయత్నాలన్నీ విఫలం అయ్యాయి. ఈ లోపు ఎన్నికలు జరపాలని విర్లయించటం, ఆ ఎన్నికలను తమిళ టైగర్లు బహిష్కరించటం జరిగింది. ఆయుధాలు అప్పగించకపోతే బలవంతంగా తీసుకోవలసి ఉంటుందని శాంతిసేన తమిళ పులులను హెచ్చరించింది. శాంతిసేనతో యుద్ధానికే తలపడ్డారు కాని, ఆయుధాలు అప్పగించటానికి నిరాకరించారు. దానితో శాంతిసేన, ఎల్.టి.టి.ఇ.లలో విపరీతమైన జనవష్టం జరిగింది. సుమారు 1000 మంది శాంతిసేన సైనికులు మరణించారు. మరెంతోమంది వికలాంగులయ్యారు. ఈలోగా జయవర్ధనే అధికారం నుండి తప్పుకోవడం, ప్రేమదాస అధ్యక్షునిగా ఎన్నిక కావడం జరిగింది.

మొదటినుండి భారత శ్రీలంక ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్న మనిషి కాబట్టి ప్రేమదాస అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే శాంతిసేన శ్రీలంక నుండి వెళ్లిపోవాలని కోరాడు. శ్రీలంకలోని తమిళ ప్రజలు ఆ కోరిక సమంజసం కాదని, శాంతిసేన వెళ్లిపోతే తమను ఎవ్వరూ రక్షించలేరని విన్నవించుకున్నారు. శాంతిసేనను తిరిగి భారత్ పంపివేస్తానని నినాదంతో అధికారంలోకి వచ్చిన ప్రేమదాస అలా కోరడంలో ఆశ్చర్యం లేదు. కాని రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందానికి అలా ఏకపక్ష నిర్ణయం తీసుకొని జూలై 29 లోగా శాంతిసేన ఉపసంహరించబడాలని కోరడం ఉచితంగా లేదు. అటువంటి ఏకపక్ష నిర్ణయాలు చేయవద్దని భారత్ వారించినా శ్రీలంక ప్రభుత్వం ఆ విధంగా ప్రకటనలు చేస్తుంది. శాంతి సేన ఉపసంహరణ విషయంలో ఉభయ దేశాలు వివాదంలోనికి దిగకుండా ఉంటాయని ఆశిద్దాం.

ఈ తరుణంలో భారతదేశంలోని ప్రతిపక్షాలు శాంతిసేన ఉపసంహరణ త్వరితగతిని చేయాలని, గడువును మించి శ్రీలంకలో శాంతిసేన ఉన్నట్లయితే భారతదేశం అపఖ్యాతి పాలవుతుందని బహిరంగంగా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వటం ప్రారంభించాయి. అనలు చిక్కంతా ఇక్కడే వుంది. ఇటువంటి సున్నితమైన విషయాలలో సలహాలు ఇవ్వదలచుకుంటే గోప్యంగా ఇవ్వవచ్చు. అలా కాకుండా పత్రికలెక్కితే దేశ ప్రతిష్ఠ దెబ్బతింటుంది. ఇదే విధంగా నేపాల్ దేశంతో కుదరని ఒప్పందం విషయంలోనూ, పాకిస్తాన్‌తో సంబంధాల విషయంలోను బహిరంగ విమర్శలకు, చర్చలకు పూనుకోవడం ఆత్మహత్యా సదృశం. ఇటువంటి విషయాలలో ప్రతిపక్షాలు కొన్ని సూచనలతో నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంభించాలి. ఇకపోతే విమర్శలను దృష్టిలో ఉంచుకొని కాస్త వివరంగా భారత్, శ్రీలంక ఒప్పందాన్ని, ఆ ఒప్పందానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించవలసి ఉంది

ఇది మరొక దశపు ఆంతరంగిక సమస్య అని భారత్ - శ్రీలంకలోని తమిళుల సమస్యలను పట్టించుకోకపోతే ఏమై ఉండేది. ముందుగా తమిళనాడు ప్రజల హృదయాలు గాయమై ఉండేవి. తరువాత పేలాదిగా తరలి వస్తున్న శ్రీలంక కాందిశీకుల రక్షణ, పోషణ బాధ్యతలు భారత ప్రభుత్వం భరించవలసి ఉండేది. పైగా భారత్‌కు వచ్చిన శరణార్థులలో తీవ్రవాదులు కూడా రావటం జరిగింది. వారు తమిళనాడులో సమస్యలు సృష్టించి ఉండేవారు. అప్పటికే పంజాబ్ ఉగ్రవాదులతో సతమతమవుతున్న ప్రభుత్వానికి తమిళనాడు కూడా సమస్యగా పరిణమించేది. ఇక చివరిది అతి ముఖ్యమైనది శ్రీలంకలో మన శత్రు దేశాలు గాని, విరోధులు గాని ప్రవేశించే ప్రమాదముంది. మన శాంతి సేన శ్రీలంకకు వెళ్లకపోతే మరో దేశం శ్రీలంక సహాయార్థం చేరి మన దేశ దక్షిణ సరిహద్దులలో కూడా ఉద్రిక్తత సృష్టించి ఉండేది.

మన శాంతి సేన తక్షణం ఉపసంహరించి భారత్ తన గౌరవాన్ని దక్కించుకోవాలనే సలహాను ఇచ్చిన మాజీ రక్షణ మంత్రి మాటల్లోని ఔచిత్యాన్ని పరిశీలించవలసి ఉంటుంది. శ్రీలంక ప్రభుత్వానికి బద్ధవైరులైన తమిళ టైగర్లు అర్థాంతరంగా ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడంలో గల ఆంతర్యం అంతు చిక్కడం లేదు. శ్రీలంక ప్రభుత్వం తమిళ టైగర్లపై కాల్పులు జరపడం లేదు. శాంత సేన మాత్రమే వారితో యుద్ధం చేస్తున్నది. ఇటువంటి సమయంలో తమిళ టైగర్లు శాంత సేనతో ఒప్పందం కుదుర్చుకోవాలి గాని, శ్రీలంక ప్రభుత్వంతో కాదు. ఒకవేళ శ్రీలంక ప్రభుత్వాన్ని తమ ప్రభుత్వంగా గుర్తించి పేర్పాటువాదాన్ని వదులుకుని ప్రభుత్వంతో చర్చలు జరిపారు అనుకొందాం. అటువంటప్పుడు ఆ చర్చలకు శాంతిసేన ప్రతినిధులను కూడా శ్రీలంక ప్రభుత్వం ఆహ్వానించి ఉండవలసింది. అలా కాని పక్షంలో కనీసం భారత ప్రభుత్వాన్ని చర్చలకు పిలిచి ఉండవలసింది. అలా చేయలేదు. అంటే ఒప్పందాన్ని గౌరవించే విధానంలో మార్పు వచ్చినట్లు సృష్టమవుతుంది. ఈ తరుణంలో శ్రీలంక అధ్యక్షుని ఆదేశాల మేరకు శాంతి సేనను ఉపసంహరించవలసిందేనా?

తాను ఆశించిన ఫలితాలను సాధించకుండా శాంతిసేనను ఉపసంహరిస్తే ఇంతవరకు అయిన ఖర్చుకు, జరిగిన ప్రాణ నష్టానికి అర్థం ఏముంటుంది ? ముఖ్యంగా శ్రీలంక తమిళులకు భారత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా శాంతిసేన తిరిగి వస్తే భారతదేశ చరిత్ర కళంకితమై పోతుంది. భారత్ - శ్రీలంక ఒప్పందంలో మూడవ వర్గం ఏదీ లేదంటున్న శ్రీలంక దేశాధినేతలు భారతదేశం చేయుమంది సైనికులను ఎందుకు త్యాగం చేసిందో, కోటానుకోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు చేసిందో విజ్ఞతతో ఆలోచిస్తే, ఏ ప్రజల కోసం ఇన్ని త్యాగాలకు సిద్ధమైందో ఆ ప్రజలే ఈ ఒప్పందంలోని మూడవ వర్గం అని తెలియకపోదు. మాజీ శ్రీలంకాధ్యక్షుడు భారత్ - శ్రీలంక ఒప్పందం శ్రీలంకకు ఎంతో ఉపయోగపడిందని చెప్పగా, మరో మాజీ అధ్యక్షురాలు శాంతిసేన ఉపసంహరణ గౌరవప్రదంగా జరగాలని కోరారు. ఆ దేశ నాయకులే ఎంతో విజ్ఞతతో శాంతి సేన గురించి మాట్లాడుతుంటే రాజకీయ ప్రయోజనాలను ఆశించి మన రాజకీయ వాయకులు బహిరంగ విమర్శలకు దిగడం కూడదు పని.

భారత్ తన గౌరవ ప్రతిష్ఠలకు ఏమాత్రం భంగం కలుగకుండా ఏ ఆశయ సిద్ధి కోసం శాంతిసేనను శ్రీలంక పంపిందో ఆ ఆశయం నెరవేరే వరకూ శాంతి సేనను ఉపసంహరించదని ఆశిద్దాం. రెండు సార్వభౌమిక దేశాల గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలుగకుండా శాంతిసేన ఉపసంహరణ సమస్య పరిష్కరింపబడుతుందని, అంతవరకు విజ్ఞులైన రాజకీయవేత్తలు ఈ విషయంపై బహిరంగ ప్రకటనలు చేసి విషయాన్ని జటిలం చేయకుండా కాపాడుతారని ఆశిద్దాం.

పి.వి.వి.సత్యనారాయణమూర్తి

సి ఎ జి నివేదిక కలిసి వచ్చిన సిరి

సి.ఎ. జి. నివేదిక దృష్ట్యా ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ రాజీనామాకు పట్టుబట్టి, ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు తమ స్థానాలకు ఇచ్చిన రాజీనామాల ప్రభావం, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, దాని మిత్రపక్షాల నాయకులలో ఆత్మస్థైర్యాన్ని మరింత పెంచింది. ఈ నివేదిక ఆధారంగా రాజీనామా చేసిన పార్లమెంటు సభ్యులతో, ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ (ఐ)పై మరింత దూకుడుగా దాడి చేయడానికి తెలుగుదేశం నాయకులు సన్నాహాలు ప్రారంభించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలకు ఒక వరం కాగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అధికార పార్టీయైన తెలుగుదేశానికి, దాని మిత్రులకు అది అతి గొప్ప వరం. జాతీయ ప్రతిపక్ష రాజకీయాలకు మూలవిరాట్టు, కరడుగట్టిన కాంగ్రెస్ వ్యతిరేకిగా పేరుగాంచిన శ్రీ ఎన్. టి. రామారావు పాలనలోని రాష్ట్రం కావడమే ఇందుకు కారణం.

1983, 85 నాటి ప్రభావంతో పోలిస్తే శ్రీ రామారావు ప్రభావం అంతకు తక్కువే అని చెప్పవచ్చు. ఉద్యోగులు, మేధావులు, తదితర వర్గాలవారు పట్టణ ప్రజానీకం తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు. మునిసిపాలిటీలలో కాంగ్రెస్ విజయం సాధించింది. గ్రామీణ ప్రాంతాలలో కూడా తెలుగుదేశం పట్టును కోల్పోతున్న సూచనలు అక్కడక్కడ కనిపిస్తున్నాయి. శ్రీ రామారావు ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగానే కొన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇందులో కాంగ్రెస్ వారి ఘనత ఏమీలేదు. మొత్తం మీద గత ఏడేళ్ల పరిపాలనలో అవకతవకలే తేమే, అరోపణలే తేమే శ్రీ రామారావు ప్రభుత్వం మంచిపెద్దల ఛార్జిషీటు మ ప్రజలు పరిశీలిస్తున్నారు. శ్రీ వంగవీటి రంగా దారుణ హత్య, శ్రీ ముద్రగడ పద్మనాభం తెలుగుదేశం పార్టీకి ఇచ్చిన రాజీనామా కారణంగా కాపులలో మెజారిటీ వర్గం తెలుగుదేశానికి దూరమయ్యింది.

ఈ కారణాల నేపథ్యంలో పార్టీ బలం మునపటి కన్నా క్షీణించిపోయిందని అయితే ఈసారి ఎన్నికలలో తక్కువ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని సాక్షాత్తు తెలుగుదేశం నాయకులే లెక్కలు గట్టారు. తెలుగుదేశంను సమర్థిస్తున్న మిత్రపక్షాల అంచనాలు కూడా ఇదేవిధంగా ఉన్నాయి. అయితే ఈ తక్కువ మెజారిటీ మాత్రం పై అధారపడితే అది ఎప్పటికైనా ప్రమాదమేనన్న సంగతిని కూడా వారు గమనించారు. ఆ తక్కువ అనేది మరింత తక్కువకు దిగిపోకుండా ఎక్కువ మెజారిటీ వచ్చేలా చూసేందుకు తెలుగుదేశం నాయకులు ఇటీవల కాలంలో చర్యలు తీసుకుంటున్నారు. అందులో ఒక భాగమే విశ్వామిత్ర చిత్ర నిర్మాణం. అయితే కాంగ్రెస్ పార్టీ వారు హైకోర్టుకు వెళ్లడం దానిని అనుమతిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ఆ చిత్రం నిర్మాణం పూర్తయినా, విడుదలవుతుందో లేదో తెలియని పరిస్థితి నిర్మాణం. ఇదిలా ఉండగా శ్రీ రాజీవ్ గాంధీ ఇటీవల ప్రవేశ పెట్టిన జవహర్ రోజ్‌గార్ యోజన పథకం దేశమంతటితోపాటు రాష్ట్రంలో కూడా ఆయన పలుకుబడిని పెంచేందుకు దోహదం చేస్తుండడంతో తెలుగుదేశం నాయకులు మరింత ఇరుకున పడిపోయారు.

ఈ తరుణంలో సి. ఎ. జి. నివేదికను పార్లమెంటులో ప్రవేశ పెట్టడం, దానిపై జరిగిన హౌస్సెన్ సాగరతీరం రాద్ధాంతం వివరాలు రాజీనామాలకు దారి తీయడం వారికి ఊరట కల్పించింది. ఎత్తులకు పైఎత్తులకు శ్రీ రామారావు బుర్ర ఒక యంత్రాగారం. ఆయన రాజీనామాల ఐడియా బ్రహ్మాండంగా ప్రేరిందీ. ఆ మరుసటి రోజే ఆయన డిల్లీకి వెళ్లి మొత్తం ప్రతిపక్షాలను ఒక కొలిక్కి తీసుకొని వచ్చి ఏకగ్రీవ నిర్ణయం జరిగేందుకు కృషి చేశారు. ఇది ప్రతిపక్షాలలో ఆయనకు గల పలుకుబడిని మరింత పెంచిందనేది నిర్వివాదాంశం. ఇటువంటి నిర్ణయం ఆయన తీసుకోవడానికి కారణం స్వంత రాష్ట్రంలో కాంగ్రెస్ మంచి ఆయన ఎదుర్కొంటున్న ఒత్తిడులే కారణమని భావించవచ్చు. కాంగ్రెస్ వాదులు విసుగు విరామం లేకుండా నిరంతరం అంతఃకలహాలతో సతమతమవుతున్నప్పటికీ దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల కన్నా కాంగ్రెస్ బలంగా ఉన్నది. ఆంధ్ర రాష్ట్రంలోనే ఈ కలహాలు మానితే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి కూడా ఇదే విషయాన్ని ఇటీవల ప్రకటించడం గమనించదగినది.

అందువల్ల వాస్తవ పరిస్థితులను అంచనా వేసుకున్న శ్రీ ఎన్. టి. రామారావు, ఎట్టి పరిస్థితులలో కూడా కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి రానివ్వకూడదని సర్వశక్తులను కేంద్రీకరిస్తున్నారు. కాని రాజీనామాల ఐడియా పూర్తిగా ఆయన స్వంతం కాదు. శ్రీ వంగవీటి రంగా హత్య తర్వాత కొంత మంది కాంగ్రెస్ శాసనసభ్యులలో పుట్టిన ఆలోచన అది. రంగా హత్యపై సి. బి. ఐ. దర్యాప్తునకు శ్రీ రామారావు తిరస్కరించినందువల్ల తమ ప్రాణాలకు కూడా రక్షణ ఉండదని, నిరసన ప్రకటిస్తూ, పదవులకు రాజీనామాచేయాలని రాయలసీమకు చెందిన కొందరు కాంగ్రెస్ శాసనసభ్యులు ప్రతిపాదించారు. తాని దానిని మరొక వర్గం శాసనసభ్యులు వ్యతిరేకించడంతో మూలన పడింది. కాంగ్రెస్‌ను చిత్తు చేయడానికి వారి ప్రతిపాదనను శ్రీ రామారావు ఇప్పుడు ఎంచుకొని విజయం సాధించారు.

అయితే మలిమట్టంలో బోఫోర్స్‌పై సి. ఎ. జి. నివేదికను ప్రజల దగ్గరకు తీసుకొని వెళ్లి తెలుగుదేశం, దాని మిత్రపక్షాలు ఎంత మేరకు విజయం సాధిస్తాయనేది ఇప్పుడే చెప్పడం కష్టం. ఎందుకంటే ఇది ఇప్పటి సమస్య కాదు. గత మూడేళ్లుగా పత్రికలు, రేడియో, టి.విలు, ప్రజలు రాజకీయ పార్టీల వోళ్లతో నానుతూనే ఉంది. బోఫోర్స్‌పై తెలుగుదేశం, దాని మిత్రపక్షాలు, సుమారు రెండేళ్ల కింద సభలు, ఊరేగింపులు జరిపారు కాని అప్పుడు పెద్దగా ప్రజల్లో స్పందన రాలేదు.

ఇదం విషయాన్ని ప్రస్తావిస్తూ బోఫోర్స్ సమస్య మూడేళ్ల కింద మొదటిసారిగా వెలుగులోనికి వచ్చినప్పుడు, శ్రీ రామారావు గుంటూరు జిల్లా, మండల పరిషత్తు ఎన్నికలలో, మూడు రోజుల పాటు జిల్లా అంతటా ప్రచారం చేశారని, అయినప్పటికీ ప్రజలు తెలుగుదేశాన్ని చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌కు పట్టం గట్టారని, ఆ పార్టీ శాసనసభ్యులు శ్రీ ఆంపోటి ధర్మారావు, శ్రీ ముహమ్మద్ జానీ అన్నారు.

ప్రజల వంగతి అటుంచితే ప్రతిపక్షాల ఎత్తుగడలను ఎదుర్కొనే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు విన్నపోయ స్థితిలో ఉన్నారు. పిలుపునా అనుమతితో వీలిపోయిన ఆ పార్టీ నాయకులు ప్రతిపక్షాలు ఏమి చేయులేవనే మేకపోతు గాంభీర్యాన్ని ప్రకటించి తప్పుకుంటున్నారు. శ్రీ చెన్నారెడ్డి అనుమతిని పరిష్కరించలేక, దాని దాటికి తట్టుకోలేక సతమతమవుతున్నారు. ప్రతిపక్షాలకు జవాబుగా శ్రీ రామారావు రాజీనామా కోరుతూ, శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయాలని కొందరు శాసనసభ్యులు తాజాగా ప్రతిపాదించారు. అయితే రాజీనామాలు చేసిన ప్రతిపక్షాలను తిడుతూ మళ్లా మనం అదే పని చేయడమేమిటని మరికొందరు సభ్యులు అడ్డం కొట్టడంతో ప్రతిపాదన వీగిపోయింది.

-కె. వేణుగోపాల్,
హైదరాబాద్



'మరణాంతాని వైరాణి'

శ్రీరాముడు విభీషణునితో "వైరమన్నది మరణంతో అంతమైపోయింది. ఇక నీవెంతో రావనుడు అంటే. అతడి వేరావికి శిక్ష అతడనుభవించారు. అతడూర్ధ్వ గతుల పొందేల్లు తదుపరి కార్యక్రమం జరిపించు" అని రామాయణ ప్రవచనములు (ఆంధ్ర పత్రిక జూలై 11)లో వివరించబడింది. ఇది రామాయణ యుద్ధకాండలో రావణ వధానంతరం శ్రీరాముడు విభీషణునితో అనిన మాట్టం. శ్రీరాముని ఔదార్యం చూపించే ప్రసిద్ధి తార్కాణం అని అంటారు. శ్రీరాముడనిన శ్లోకం భాగమే ఈ రచనకు శీర్షికగా పెట్టినాను.

బాగుంది వరే ఒక చిన్న సందేహం. ఒక దుర్మార్గుడు చచ్చిపోగానే (ఆ చావు సంపబడడంవలన కానీ, చావడం వల్ల కానీ) వానిపై వైరం మానుకొనవలెనా? వానిని పొగడ వలెనా? హిట్లరు 60 లక్షల మంది యూదులను అదేవిధంగా హతమారిస్తే యూదులు హిట్లరును మెచ్చుకొనవలెనా? జలియన్ వాలా బాగ్ మైదానంలో కూర్చొని ఉన్న వ్యాసం వింటున్న 1000 మంది స్త్రీ బాల వృద్ధులను జనరల్ డయ్యర్ ఫిరంగి గుండ్లు కురిపించి చంపితే, డయ్యరును "డై" అనకుండా "సై" అనవలెనా? తమలో కొట్టిగనో, ఎక్కువగనో మంచి తనం ఉండి, శత్రువులనే హతులయిన కర్ణుడు, బ్రూటస్, హామ్లెట్‌ల వంటి శేష నద్దుమల విషయంలో వారి మంచి తనాన్ని, ఔన్నత్యాన్ని వారి పాంతకులే శ్లాఘించినారు కాని సదా దుష్టులైన వారి విషయంలో, వారి మరణానంతరం వైరం మానుకొనవలెనా? ఇక మంచి వారగుటలో లాభమేమంట!

అవిత్యాని శరీరాణి, అందరూ చావవలిసినదే ఇందులో రాజులు క్యాదేజలూ ఒక్కటే. రామనుడు చచ్చినాడు. శ్రీరాముడూ అవతారం చాలించినాడు. భస్మాంతం శరీరం. చివరకు మిగిలేది మనిషి చెడ్డ, మంచి. చచ్చిన మాత్రాన మంచిచెడ్డల విభజన అంతరిస్తుందా ? నరక చతుర్దశినాడు నరకాసురుని పేల్చి వేయడం, విజయదశమినాడు రామలీలలో రావణ కుంభకర్ణుల కాల్చివేయడం ఎందుకు చేస్తున్నాము? నరక జయంతిని , రావణవర్ధంతిని ఎందుకు జరుపుకొనడం లేదు? స్పష్టంగా, నిర్వందంగా మంచి చెడ్డల స్వరూపాన్ని సామాన్య మానవునికి, మార్గదర్శకంగా చెప్పవలెనుకాని, రామాయణంలో ప్రస్తుతం చర్చించిన విధంగా మంచిచెడ్డలను తికమకగ, అయోమయంగా చెప్పితే అట్టి గ్రంథాల అం

భూసేకరణ ప్రకటన

కలెక్టరు వారి కార్యావర్తనములు, రికనెం: 5395/89/జి 2 తేది. 10-6-89లో ఆమోదించడమైనది.

నమూనా - 2ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి మండలము అనకాపల్లి గ్రామములో వున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఉడా వారిచే ఐ.యు.డి.పి. స్కీము నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున, భూసేకరణ (నవరణ చట్టం) 1923లో 30వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగం లోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరునారుచట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక తహశీల్దారు (భూఅధిగ్రహణం) నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నంకు, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు(సి)ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రత్యేక తహశీల్దారు (భూ అధిగ్రహణం) నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నంను ఆ చట్టంలోని 5-ఎ విభాగము క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు

షెడ్యూలు

జిల్లా విశాఖపట్నం • గ్రామము' అనకాపల్లి
మండలము' అనకాపల్లి బ్లాకు 5(అనకాపల్లి స్టేషన్‌వార్డు)

సర్వేనెం/ సబ్ డివిజన్ నెం.	వట్టాదారు పేరు	విస్తీర్ణం లేక భూమి ఎ సెం.	పట్టాదారు పేరు	కట్టడముల వివరములు
1	2	3	4	5
1567/బిరై	వల్లం	0-27	సరగడం సూర్యనారాయణ తండ్రి లేటు నాయుడు	కట్టడములుగాని చెట్లుగానిలేవు
/2బి	,,	0-27	సరగడం మహాలక్ష్మి తండ్రి లేటు నాయుడు	,, ,,
/4	,,	0-37	చదరం మహాలక్ష్మి తండ్రి మహాలక్ష్మి	కొబ్బరిమొక్కలు కలవు
/5	,,	0-50	దాడి వెంకటరమణ తండ్రి లేటుజగన్నాధం	కట్టడములుగాని చెట్లుగానిలేవు
/6	,,	0-33	-డిటో-	-డిటో-
/7	,,	0-58	సరగడం రామునాయుడు తండ్రి భోగయ్య	కొబ్బరిచెట్లు కలవు
/8	,,	0-15	సరగడం అప్పలనాయుడు తండ్రి మహాలక్ష్మి	కొబ్బరిమొక్కలు కలవు
/9	,,	0-09	సరగడం సూర్యనారాయణ తండ్రి నాయుడు	కట్టడములుగాని చెట్లుగానిలేవు
/10	,,	0-09	సరగడం మహాలక్ష్మి తండ్రి నాయుడు	-డిటో-
-11	,,	0-17	1)సరగడం భోగయ్య	నేలమయ్యి
			2)చదరం మహాలక్ష్మి	మామిడిచెట్లు
			3)సరగడం మహాలక్ష్మి	తాటిచెట్లు
			4)యీ సూర్యనారాయణ	కొబ్బరిచెట్లు
			5)యీ సీతమ్మ	మొక్కలు
			6)కాంద్రేగుల అప్పలనాయుడు తండ్రి దుర్గయ్య	తొగరచెట్లు కలవు.
			7)దాడి వెంకటరమణ	
			8)కొణతాల భూలోకమ్మ	
			9)సరగడం అప్పలనాయుడు	
-12	,,	0-27	సరగడం అప్పలనాయుడు తండ్రి మహాలక్ష్మి	కొబ్బరిమొక్కలు కలవు
-13	,,	0-15	సరగడం రామునాయుడు తండ్రి భోగయ్య	కట్టడములుగాని చెట్లుగానిలేవు
-14	,,	0-12	సరగడం లక్ష్మీనారాయణ తండ్రి అప్పలనాయుడు వురఫ్ చిన్నబ్బాయ్	-డిటో-
-15	,,	0-45	సరగడం సీతయ్యమ్మ భర్త లేటు జగన్నాధం	-డిటో-
-16	,,	0-48	కాంద్రేగుల అప్పలనాయుడు తండ్రి లేటు దుర్గయ్య	-డిటో-
-17	,,	0-12	దాడి వెంకటరమణ తండ్రి లేటు జగన్నాధం	-డిటో-
-18	,,	0-15	కొణతాల భూలోకమ్మ భర్త లేటు నూకరాజు	-డిటో-
-19	,,	0-16	దాడి వెంకటరమణ తండ్రి లేటు జగన్నాధం	-డిటో-
-20	,,	0-10	సరగడం రామునాయుడు తండ్రి లేటు భోగయ్య	-డిటో-
-21	,,	0-15	1)సరగడం చిన్నబ్బాయ్ తండ్రి అప్పలస్వామి	నేలమయ్యి కొబ్బరిచెట్లు,
			2)మల్ల అప్పారావు తండ్రి దాలయ్య	నేరేడుచెట్లు మామిడిచెట్లు
			3)దాడి వెంకటరమణ తండ్రి జగన్నాధం	మరియు మొక్క తొగరచెట్లు,
			4) కొణతాల భూలోకమ్మ భర్త లేటు నూకరాజు	గంగిరేగుచెట్లు, చింతచెట్లు, జామచెట్లుకలవు
-22	,,	0-48	సరగడం లక్ష్మీనారాయణ తండ్రి అప్పలనాయుడు వురఫ్ చిన్నబ్బాయ్	కొబ్బరిచెట్లు కలవు
-23	,,	0-42	మల్ల అప్పారావు తండ్రిదాలయ్య	-డిటో-
-24	,,	0-58	కొణతాల భూలోకమ్మ భర్త లేటు నూకరాజు	కట్టడములుగాని చెట్లుగానిలేవు
-25	,,	0-55	దాడి వెంకటరమణ తండ్రి జగన్నాధం	-డిటో-
-26	,,	0-68	మల్ల అప్పారావు తండ్రి దాలయ్య	1)క్రిషింగు పెంకుటిషెడ్డు 2)పెంకుటికప్పుతో బోరు పంపుసెట్టు కొబ్బరిచెట్లు టేకుచెట్లు చిన్నది, మామిడి చెట్లు కలవు
-27	,,	0-55	దాడి వెంకటరమణ తండ్రి లేటు జగన్నాధం	తాటిమొక్క కలదు
1565-1	ఇ.వల్లం	0-06	వేగి చెల్లయ్యమ్మ భర్త లేటు సన్యాసి మల్ల నూకరాజు	నేలమయ్యి తాటియాకుల పశువులపాక, కొబ్బరి, మామిడి మరియు జామ చెట్లు కలవు.
1565-2ఎ	ఇ.వల్లం	0-20	ఆడారి నర్సమ్మ తండ్రి లేటు పోలయ్య	పశువుల తాటియాకుల పాక, జామచెట్లు
-2బి	,,	0-21	దొడ్డి చినరమణ తండ్రి పోలయ్య దొడ్డి వెదరమణ తండ్రి లేటు పోలయ్య దొడ్డి అప్పారావు తండ్రి లేటు పోలయ్య	కట్టడములుగాని చెట్లుగాని లేవు
-3	,,	0-34	మల్ల నూకరాజు తండ్రి దాలయ్య	-డిటో-
-4	,,	0-10	బొడ్డేటి సోమునాయ్డు తండ్రి అప్పన్న	-డిటో-
-5ఎ	,,	0-05	వేగి అప్పారావు తండ్రి లేటు తాతయ్య	గంగిరేగు,నిమ్మ చెట్లుకలవు
-5బి	,,	0-07	వేగి అప్పారావు తండ్రి లేటు తాతయ్య బొడ్డేటి సోమునాయ్డు తండ్రి అప్పన్న	నేలమయ్యి, నిమ్మ,తొగర, తాటి,మామిడి సక్కిడిమరియు గండ్రచెట్లుకలవు.
-6	,,	0-64	వేగి అప్పారావు తండ్రి లేటు తాతయ్య	కట్టడములుగాని చెట్లుగానిలేవు
-7	,,	0-30	బొడ్డేటి స్వామినాయ్డు తండ్రి అప్పన్న	-డిటో-
-8	,,	0-26	వేగి అప్పారావు తండ్రి లేటు తాతయ్య	-డిటో-
-9ఎ	,,	0-22	కాంద్రేగుల అప్పలనర్సమ్మ భర్త లేటు రామారావు	-డిటో-
-9బి	,,	0-24	కాంద్రేగుల సూర్యనారాయణ తండ్రి లేటు సన్యాసి	-డిటో-
-10	,,	0-58	బొడ్డేటి సోమునాయ్డు తండ్రి అప్పన్న	నిమ్మమరియు కొబ్బరిమొక్కలు కలవు
-11ఎ	,,	0-69	కాంద్రేగుల అప్పారావు తండ్రి లేటు సన్యాసి	రాతికట్టునుయ్యి, కొబ్బరి మరియు నిమ్మచెట్లు కలవు.
-11బి	,,	0-07	కాంద్రేగుల సూర్యనారాయణ తండ్రి లేటు సన్యాసి	కట్టడములుగాని చెట్లుగానిలేవు
-12	,,	0-58	ఆంజనేయస్వామివారిమాన్యం (ఎండోమెంట్సు డిపార్టుమెంటు) భీమరశెట్టి కోటేశ్వరరావు తండ్రి లేటు పోలినాయుడు (ఓనెంటు)	-డిటో-
			మొత్తం:	12-92

(సం) జె.పి.మూర్తి
కలెక్టరు, విశాఖపట్నం.

TSRO No: 3-189/VSP/Advt-I/C1/88/dt. 24-7-1989

కావలెను

కృష్ణా, గుంటూరు జిల్లాలోని గ్రామములో గల మా కాన్వెంట్స్‌లో టీచర్స్‌గా పనిచేయుటకు 10th పైన అర్హత కల వారు కావలెను. ఉచిత వసతితో జీతం రు. 330/-లు ఇవ్వబడును. సర్టిఫికేట్సుతో రంజైన క్రింది 2 అడ్రసులలో ఒకదానికి 75 పై. స్టాంపుల స్వంత అడ్రసు వ్రాసిన కవరు పంపండి. (1) రవి కాన్వెంట్స్ ఆఫీస్, తాడేపల్లి పైర్ స్టేషన్ దగ్గర మరి తీపట్నం, కృష్ణాజిల్లా. (2) రవి కాన్వెంట్స్ ఆఫీస్, పంచాయితీ ఆఫీస్‌దగ్గర, దాచేపల్లి, గుంటూరుజిల్లా.

వివాహ వేదిక

వధూవరులకు అన్నివిధాల తగిన సంబంధములు త్వరితగతిన కుదుర్చుకొనుటకు మా కేంద్రంనుండి నిత్యం వెలువడే తాజా "వివాహ సమూహార పత్రిక" ఎంతో ఉపయోగపడగలదు. వధువుల తల్లి దండ్రుల భారము తగ్గించుటకు వరుల తల్లి దండ్రులు నేరుగా క్రింది చిరునామాకు పంపగలరని భావిస్తున్నాము- విశ్వామిత్ర వివాహ సమూహార కేంద్రం, టి.బి. రోడ్, కొత్తపేట, తేదీ-522 201.

ఆగ్నేయ రైల్వే
టెండర్లు

వాల్తేరు డివిజన్‌లోని కె.కె. లైనుపై యీ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు అనుభవంగల కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు (Tender Notice No. 26/89/KK/Engg/KK-I) వారిచే కోరబడుచున్నవి.

(1) కె.కె. లైనుపై పంతెన నెంబర్లు 580, 586, 610 మరియు 652లలో క్రాక్డ్ ఛానల్ స్లీపర్లను కొత్త ఫ్యాబ్రికేటెడ్ స్టీలు ఛానల్ స్లీపర్లతో మరామ్మత్తులు చేయుట (2) కె.కె. లైనుపై పంతెన నెంబర్లు 396, 436, 442, 468, 481 మరియు 487 లలో క్రాక్డ్ ఛానల్ స్లీపర్లను కొత్త ఫ్యాబ్రికేటెడ్ స్టీలు ఛానల్ స్లీపర్లతో మరామ్మత్తులు చేయుట.

టెండరుతోపాటు చెల్లించవలసిన ధరావతు సొమ్ము ఐటం నెం. (1) నుండి (2) లకు ఒక్కొక్కటి రు. 8,750/-. ఐటం నెం. (1) మరియు (2) లకు సుమారు పని విలువ ఒక్కొక్కటి రు. 3,50,000/-

టెండర్లు తేది 11-8-1989 సా. 3-00 గంటలవరకు స్వీకరించి, అదేరోజు సా. 3-30 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు ఫారములు (ఇతరులకు మార్చుకొనరాదు) వివరములకు పెట్టు 1కి రు. 50/- (యాభయి రూపాయలు మాత్రం)లు డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, ఆగ్నేయరైల్వే/ వాల్తేరు వారి కిగాని లేదా వాల్తేరు డివిజనలో వాల్తేరు మినహా విడేని స్టేషను మాస్టరుకు చెల్లించి (ఈ పైకం తిరిగి యివ్వబడదు) నగదు రసీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదారుని కార్యాలయమునుండి ఫారములు పొందవచ్చును.

టెండరు ఫారములు టెండరు తెరచు తేదికి ముందు రోజు అనగా 10-8-1989 సా. 5-00 గంటలవరకు జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజరు,
(ఇంజనీరింగ్), వాల్తేరు.
Engg. 225/dt. 24-7-89



సి. రామాపురం గ్రామంలోని అగ్ని బాధితులకు యునైటెడ్ ఇన్సూరెన్స్‌వారి ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. సుబ్బయ్య చిత్రంలో గాలి ముద్దు కృష్ణమ నాయుడు ఉన్నారు.

డబ్బుకోసంమిత్రుని హత్య!

వెంకటగిరి, జూలై 29 (నవవార్త) : రావూరు మండలం రాంకూరు అటవీ ప్రాంతంలో గతనెల 27న కడప జిల్లా పుల్లంపేట మండలం చేరాకు వారిపల్లికి చెందిన శ్రీ ఎం. వెంకట పతినాయుడు మృతదేహం కను గొనబడింది. మిత్ర ద్రోహంవల్లే నాయుడు హత్య గావించ బడినట్లు పోలీసులు కనుగొన్నారు.

చిట్టేలు మండలం తిరుమలశెట్టిపల్లి గ్రామానికి చెందిన శ్రీ దడిశెట్టి నారయ్య, శ్రీనాయుడుస్నేహితులు. వారి పురిమధ్య సారా పరిచయం విడదీయరాని బంధం ఏర్పరిచింది.

నారయ్య నెల్లూరుజిల్లా రావూరు పరిసర ప్రాంతాలలో మొక్కలు, మామిడిపండ్ల వ్యాపారంచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గతఏడాది నారయ్య మిత్రుడు నాయుడు వద్ద రు.500 అప్పుగా తీసుకొన్నాడు. అప్పు చెల్లించనందున వెంటనే చెల్లించాలని నాయుడు పట్టుబట్టాడు. ఎలాగైనా నాయుడ్ని వదిలించుకోవాలని నారయ్య అనుకున్నాడు.

గొర్రెల వ్యాపారం చేసే నాయుడ్ని గొర్రెల కొనుగోలు నిమిత్తం తీసుకుని రావూరు ప్రాంతంలో వెళ్లుతున్నారు. రావూరులో వారు విపరీతంగా సారా త్రాగారు.సారామత్తు అధికమైన నాయుడు నేలవాలిపోయాడు. ఇదే అదునుగా భావించిన నారయ్య నాయుడ్ని హత్య చేసి పారీ అయ్యాడని పోలీసులు చెప్పారు. స్థానిక యస్.ఐ శ్రీ ఎ.రాద ఈనెల 25న నారయ్యను అరెస్టు చేశారు.

డబ్బుకోసం నాలుగేళ్ల స్నేహాన్ని మరిచిపోయి అన్యోన్యంగా ఉండే స్నేహితుడే హత్య చేయడం క్షమించరానిది.

ప్రజల అవసరాలను అధికార్లు గుర్తించాలి

ఒంగోలు, జూలై 29 (నవవార్త) : పేద ప్రజల అవసరాలను గుర్తించి ఆమేరకు అధికారులు కార్యక్రమాలు రూపొందించాలని ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ శాస్త్రి కోరారు.

స్థానిక ప్రగతి భవన్‌లో వికలాంగుల సంక్షేమ కార్యాలయం, సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయం, కుట్లు మిషన్లు శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ శాస్త్రి ప్రసంగించారు.

ఎంతో కొంత సాధించామని అనుకుంటే దానివల్ల ఎటువంటి ఉపయోగం లేదని శ్రీ శాస్త్రి అన్నారు. తత్కూరు మండల కార్యాలయం సందర్శించినపుడు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయని, సంక్షేమ పథకాల క్రింద లబ్దిదారులకు కల్పించిన ఆస్తులలో 25 శాతం మందిఅమ్ముకొన్నారని ఇది చాలా దురదృష్టకర పరిణామమని అన్నారు. ఇలాంటిసంఘటనలుజరుగుతుంటేప్రభుత్వం ప్రజలకు ఎలా సహాయ పడగలదని ప్రశ్నించారు.

జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ గుత్తా వెంకట సుబ్బయ్య వికలాంగులకు 15 కుట్టు మిషన్లు పంపిణీ చేయగా కలెక్టరు 20 మంది వెనుకబడ్డ నగరగుల మహిళలకు కుట్టు మిషన్లు అందచేశారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీ సత్యనారాయణ వికలాంగ విద్యార్థులకు 25 మూడు చక్రాల సైకిళ్లు అందచేశారు. ఎస్.సి. సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టరు అయిదు జంటలకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందచేశారు.

పునరావాస శాఖ అధికారి శ్రీ దగ్గుబాటి శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

విద్యార్థుల సొమ్ము స్వాహా

చీరాల, జూలై 29 (నవవార్త) : స్థానిక నరేంద్ర ఐ.టి.ఐ. విద్యార్థుల స్టైపండ్ మొత్తాలను జిల్లా అధికారి స్వాహా చేశారన్న ఆరోపణలపై సంస్థ కరస్పాండెంట్ తేళ్ళ బెంజిమన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈనెల 19న ఒంగోలులో జరిగిన ఐ.టి.ఐ. విద్యార్థుల పరీక్షలకు ఇవ్వాల్సిన హాల్ టిక్కెట్లు కరస్పాండెంట్ ఇవ్వలేదని ప్రకాశంజిల్లా కలెక్టర్ వారికిచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన పంపిన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి చీరాల వచ్చి పోలీసు వారి సహకారంతో హాల్ టిక్కెట్లు ఇవ్వటానికి ప్రయత్నించగా, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ గ్రామాంతరం వెళ్ళినందున సదరు అధికారి తన స్వంత బాధ్యతపై వారిచేత పరీక్షలను వ్రాయించినట్లు తెలిసింది. 24న జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చీరాల వచ్చి కరస్పాండెంట్ 16 మంది విద్యార్థులకు ఇవ్వవలసిన సుమారు 16 వేల 900 రూపాయలను ధుర్వినియోగ పరచారని పోలీసు వారికి ఫిర్యాదు చేశారు. కరస్పాండెంట్‌ను అదుపులోనికి తీసుకొని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. సంస్థ ప్రిన్సిపాల్ పరారీలో ఉన్నట్లు తెలుస్తున్నది.

లారీబోల్తా ఇరువురి మృతి

వెంకటగిరి, జూలై 29 (నవవార్త) : నాయుడుపేట - మల్లాం రోడ్డులో లారీ బోల్తాపడి డ్రైవరు, క్లీనరు మృతి చెందారు. తమిళనాడుకు అక్రమంగా ధాన్యం రవాణా చేస్తున్న లారీ బోల్తాపడి డ్రైవర్ షణ్ముగం, క్లీనర్ వేలుమలై అక్కడికక్కడే మృతి చెందారు. నాయుడుపేట ఎస్.ఐ శ్రీ డి.నరహరికేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్.టి.సి. అధికార్ల నిర్లక్ష్యం

ముత్తుకూరు, జూలై 29 (నవవార్త): ప్రయాణీకులు ఎదుర్కొనుచున్న సమస్యలవల్ల ఆర్.టి.సి. అధికారులు నిర్లక్ష్యం చూపుట విచారకరంగా ఉన్నదని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ముత్తుకూరు శాఖవారు విమర్శించారు. ఆర్.టి.సి. బస్సులలో ప్రయాణీకులు ఎదుర్కొనుచున్న సమస్యలను చర్చించుటకు భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) సభ్యుడు శ్రీ జెట్టి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు అధికారుల నిర్లక్ష్య వైఖరిపట్ల విచారం వ్యక్తం చేశారు. సరైన సమయాల్లో బస్సులు రాకపోవడం వల్లన, స్టేజీల వద్ద బస్సులు ఆపకపోవడం వల్లన, ఎక్స్‌ప్రెస్ సర్వీసును మధ్యమధ్య ఆపడంవల్లన ప్రయాణీకులకు ఇబ్బందులను కలిగించుట మొదలైన సమస్యలపైన చర్చ జరిపారు. ఈ లైనులో బస్సులు కొద్ది సంఖ్యలో ఉండడం వలన ప్రయాణీకులు రద్దీ ఎక్కువగా ఉంది. నెల్లూరు నుంచి ముత్తుకూరు రావాలంటే తలప్రాణం తోకకు వస్తుంది. బస్సులలో చేపలను రవాణాచేయడం వలన దుర్వాసనతో ప్రయాణస్థులు ఆరోగ్యం దెబ్బతింటున్నట్లు సమాచేశం అభిప్రాయ పడింది. ముత్తుకూరు నుంచి నెల్లూరు 14మైళ్లు అయినా చాలాచోట్ల బస్సులు ఆపుతున్నారు. బస్సు షెల్టర్ లేదు. ప్రయాణీకులుఅంగళ్లవద్దఉంటున్నారు.

శ్రీ యుతులు కాకుటూరు దయాసాగరరెడ్డి, డి. సుబ్బరాయులు, సదానందరెడ్డి, నారాయణ మాట్లాడారు.

రోజ్‌గార్ పథకంవల్ల పలుపనులు ఆగిపోయాయి

పాల్వంచ, జూలై 29 (నవవార్త) : రోజ్‌గార్ పథకం వల్ల కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న గ్రామీణ భూమిలేని నిరుపేదల ఉపాధికల్పన పథకం (ఆర్.ఎల్.ఇ.జి.పి) జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం (ఎన్.ఆర్.ఇ.పి) పథకాల కింద అమలు చేస్తున్న పథకాలు ఆగిపోయాయని బూర్గంపాడు శాసన సభ్యుడు శ్రీ చందాలింగయ్య అన్నారు. ఈ పథకాల క్రింద మంజూరు అయిన నిధులను రోజ్‌గార్‌కు ప్రభుత్వం మళ్లించిందని, పమీకృత గిరిజనాభి సంస్థవారు ఆర్.ఎల్.ఇ.జి.పి. ఎన్.ఆర్.ఇ.పి. పథకాల క్రింద చేపట్టిన పథకాలు, నిర్మాణం మధ్యలో ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయటానికి రు. 2.50 కోట్లు అవసరం అని అన్నారు.అయితే నిధులు మంజూరు ఆగిపోవటంవల్ల ఆ పథకాలు పూర్తి కాకుండా పోతున్నాయి అని లింగయ్య అన్నారు. ఐ.టి.డి.ఏ భవిష్యత్ పథకం క్రింద రు. 6 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. అయితే అట్టి పథకాలు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో గిరిజనులు అత్యధిక సంఖ్యలో నివసిస్తున్న ఖమ్మం జిల్లాకు విద్యాపరంగా అన్యాయం జరిగిందని, గత సంవత్సరము ఆదిలాబాద్‌లో 1000, విజయనగరంలో 600, విశాఖపట్నంలో 300, వరంగల్‌లో 200 పాఠశాలలు ఏర్పాటు చెయ్యగ ఖమ్మం జిల్లాలో కేవలం 140 పాఠశాలలు మాత్రమే నెలకొల్పటం జరిగిందని శ్రీ చందా లింగయ్య అన్నారు.

కోట్లరూపాయలతో గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికి గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందక పోవటానికి నిర్దిష్టమైన ప్రణాళికా విధానం అమలు జరుపక పోవటమేనని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న కోట్లాది రూపాయలలో అధికభాగం అధికారుల విలాసాలకు, ఇతర అవసరాలకు దుర్వినియోగం అవుతున్నాయని విమర్శించారు. దీనికి తోడుగా ఐ.టి.డి.ఏ కార్యాలయం అవినీతికి నిలయంగా మారి గిరిజనుల పాలిటశాపంగా తయారైందని అన్నారు.

గిరిజన ప్రాంతాలలో వెండింగ్‌లో ఉన్న పథకాలను పూర్తి చేయుటకు పార్టిరహితంగా నిధుల కోసం కృషి చెయ్యగలమని, గ్రామీణ భూమిలేని నిరుపేదల ఉపాధి కల్పన పథకం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాలను తిరిగి అమలు చెయ్యటానికి కృషి సలుపగలమని శాసన సభ్యుడు శ్రీ లింగయ్య తెలిపారు

విద్యార్థి సంఘం

పాల్వంచ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య విజయం సాధించింది.

అధ్యక్షులుగా శ్రీ కె.బాస్కర కార్యదర్శిగా శ్రీఎస్.కె. ముస్రాఫ సాహిత్య కార్యదర్శిగా శ్రీ టి.రవి, క్రీడా విభాగం కార్యదర్శిగా శ్రీ ఎస్.సుధాకర్ ఎన్నికైనట్లు ఖమ్మం జిల్లా ఎ.ఐ.ఎస్.ఎఫ్. కార్యదర్శి శ్రీ జూపూడి ప్రభాకర్ తెలిపారు.

ఉత్తర్వులు అమలుచేయాలి

ముత్తుకూరు, జూలై 29 (నవవార్త): 1988 జూలై నెల నుంచి 1989 మార్చి నెలవరకు రావలసిన ఉపాధ్యాయుల కరవు భత్యలకు సంబంధించి జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఎ.పి.టి.ఎఫ్ ప్రదాన కార్యదర్శి శ్రీ డి సుధాకరరెడ్డి కోరారు.

ఇల్లులేని వారు గృహ పథకంలో చేరండి

ఇంకొల్లు, జూలై 29(నవవార్త) : జాతీయ గృహ నిర్మాణ పథకంలో డిపాజిట్ దారుగా చేరి అవసరమైన పైబొకం తమ బ్యాంకు ద్వారా అప్పుగా పొందే అవకాశం కల్పించిందని ఇంకొల్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి మేనేజరు శ్రీ యన్.మోహనరావు తెలిపారు. గృహ నిర్మాణ పథకం వివరాలను ప్రజలకు తెలియచేసేందుకై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. స్వంత ఇల్లులేని వారు ఈ పథకంలో చేరాలని ప్రతి సభ్యుడు నెలకు 30 రూపయాలకు తగ్గకుండా ఎంతైనా చెల్లించవచ్చని ఈ విధంగా 60 నెలలు చెల్లించవలసి యున్నదని అలా క్రమం తప్పకుండా చెల్లించిన వారికి మూడు రెట్లు అదనంగా అప్పుపై గృహ నిర్మాణం చేపట్టవచ్చని ఈ అప్పును 15 సంవత్సరాల సుభవాయిదాలపై తీర్చవలసి ఉంటుందని శ్రీ మోహనరావు అన్నారు. చెల్లించే డబ్బుకు 10 శాతం వడ్డీజమ చేయబడుతుందని చెప్పారు.

భక్తుని నగదు చోరీ

తిరుమల, జూలై 29(నవవార్త) : వారణాసికి చెందిన ఆర్.పి. గుప్తా కుటుంబరావు తిరుమలకు వచ్చారు. 25న హెచ్.వి.సి. 698-ఎ గెడ్ తీసుకుని శ్రీవారి దర్శనానికి వెళ్ళి వచ్చి రూములో ప్రవేశించగా రు. 3 వేల నగదు, కొన్ని విలువైన వస్తువులు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారించి అటెండరు వేణు గోపాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డిపాజిట్ కట్టిన డబ్బు తీసుకుని గుప్తా వారణాసి వెడతానని చెప్పారని స్టోర్ కీపర్ ఎర్రంరెడ్డి చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమలలో సారా పట్టివేత

తిరుమల, జూలై 29(నవవార్త) : పుణ్యక్షేత్రమైన తిరుమలలో మద్యపానం నిషేదమని తెలిసినా, ఇరువురు వ్యక్తులు సారాప్యాకెట్లు తెచ్చి పోలీసులచే పట్టుబడ్డారు.



ఇంకొల్లు మండలంలోని 89 మంది రిక్షా కార్మికులకు మండలాధ్యక్షుడు శ్రీ భవనం శ్రీనివాసరెడ్డి బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం.

చీరాలలోసినిమా హాలుల దుస్థితికి నిరసన వెల్లువ

చీరాల, జూలై 29 : (నవవార్త) : స్థానిక సినిమా హాల్స్‌లోని దుస్థితికి నిరసనగా నేతాజీ యువజన సంఘం వారు గత నెల రోజులుగా ఆందోళన జరుపుతున్నప్పటికీ పరిస్థితి ఇంత వరకు మెరుగుపడలేదు. స్థానిక మునిసిపల్, రెవిన్యూ అధికారులు మొక్కుబడిగా చేస్తున్న తనిఖీలు ముందుగానే యజమానులకు తెలుస్తున్నందున తాత్కాలికంగా వారు జాగ్రత్తలు తీసుకోడానికి వీలుపడుతున్నది.

సినిమాహాళ్ల అధ్వాన్న స్థితి గురించి పత్రికలు ఘోషిస్తున్నా, పలువురు కలెక్టర్‌కు మెమోరాండంలు సమర్పిస్తున్నా ఆఖరికి 15 రోజులుగా రిలే నిరాహార దీక్షలు సాగిస్తున్నా ఫలితం లేదు.

నేతాజీ యువజన సంఘం వారు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు వలు కార్మిక సంఘాలు, స్థానిక పార్లమెంటు సభ్యులు అఖిల పక్షంవారు తమ తమ మద్దతును ప్రకటించారు.

స్థానిక అధికారులు సినిమా హాలు యజమానులతో కుమ్మక్కైనారని ఆరోపిస్తూ మండల కార్యాలయం ఎదుట ఘెరావ్ చేయడం జరిగింది. జిల్లా అధికారులు ప్రత్యేక బృందం ద్వారా హఠాత్తుగా తనిఖీ చేయించాలని నేతాజీ యువజన సంఘంవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సినిమా హాల్స్‌లో పారిశుధ్యం సక్రమంగా అమలు జరపాలి. పరిమితికి మించి టిక్కెట్లు అమ్మరాదు. మంచినీటి వసతి కల్పించాలి. స్త్రీల బుకింగ్‌లో స్త్రీలనే ఏర్పాటు చేయాలి. ఎమర్జెన్సీ ఫైర్ ఎక్సిట్ మెంట్స్‌ను థియేటర్లలో అమర్చాలి. అసభ్యకర చిత్రాలను నిషేధించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

స్కౌట్ వలన క్రమశిక్షణ

నెల్లూరు, జూలై 29 : (నవవార్త): స్కౌట్ వలన క్రమశిక్షణ విద్యార్థులకు అలవడుతుందని స్థానిక ఇ.ఎస్.ఆర్ మున్సిపల్ హైస్కూలులో జరిగిన స్కౌట్ ఫంక్షన్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి శ్రీ డి. జయరామిరెడ్డి వెల్లడించారు.

స్కౌట్ పట్ల యువత ఆసక్తి చూపి అభివృద్ధిపరచాలని జిల్లా రెవిన్యూఅధికారి శ్రీ టి. సత్యనారాయణ కోరారు.

జిల్లాలోని 226 హైస్కూళ్ళలో స్కౌట్ ప్రారంభించాలని యోచిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బాలాజీసింగ్ చెప్పారు.

పౌరసంబంధాలశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ దుర్గాప్రసాదరావు, జిల్లా పౌరసంబంధశాఖ అధికారి శ్రీ వై. వి. రత్నం, క్యాంపు ఆర్గనైజర్ శ్రీ సి హెచ్ రమణయ్య పాల్గొన్నారు.

జిల్లా జడ్జి శ్రీ జయరామిరెడ్

తిరిగి వస్తున్న భారత శాంతిసేన

న్యూఢిల్లీ, జులై 29 : శ్రీలంక నుండి భారత శాంతిదళాల ఉప సంహరణ ప్రారంభమవుతున్నది. శనివారంనుండి శాంతిసేనను ఉపసంహరించడానికి భారత్ అంగీకరించింది.

శ్రీలంకలో శాంతిసేన ఉనికి కొనసాగుతూ వుండటం వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికై తమిళ ఈలం లిబరేషన్ టైగర్లపై దాడులను నిలిపివేసే విషయం గురించి శ్రీలంకతో భారత్ చర్చలు జరుపుతుంది.

భారత్- శ్రీలంక మధ్య విభేదాలను పరిష్కరించుకొనడానికి శ్రీలంక విదేశాంగమంత్రి శ్రీ రంజన్ విజేరత్నే రేపు ఇక్కడికి వస్తున్నారు. ఆయన భారత విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో చర్చలు జరుపుతారు. శ్రీ విజేరత్నే వెంట ఉన్నతాధికారి బృందం కూడా వస్తుంది.

శ్రీ విజేరత్నే, శ్రీలంకలో భారత్ రాయబారి శ్రీ ఎల్. ఎల్. మెహ్రోత్రా మధ్య మూడు రోజులు చర్చలు జరిగిన అనంతరం న్యూఢిల్లీ, కొలంబోల నుండి పై నిర్ణయాలను వెల్లడిస్తూ ఏక కాలంలో ఒక సంయుక్త ప్రకటన వెలువడింది.

శాంతిసేనను తరలించడానికి భారత నౌకాదళానికి చెందిన నౌక ట్రింకోమలికి వెడుతున్నదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీలంక నుండి ఎంత మంది శాంతి సైనికులను ఉపసంహరిస్తున్నదీ చెప్పడానికి అధికార ప్రతినిధి నిరాకరించారు. భారత శాంతిసేనను ఉపసంహరించాలని శ్రీ లంక అధ్యక్షుడు చేసిన డిమాండ్‌కు ప్రతిస్పందనగా కొంత మేరకు శాంతిసేన ఉపసంహరణ శనివారంనాడు ప్రారంభమవుతుందని అధికార వర్గాల వారుచెప్పారు.

శాంతిసేన శ్రీలంక నుండి నిష్క్రమించాలని శ్రీ ప్రేమదాస జూన్ 1న ఏకపక్షంగా ప్రకటించారు.

భారత- శ్రీలంక మధ్య ప్రాచీన కాలం నుండి వున్న సంబంధాలకు, సాంప్రదాయక మైత్రికి చిహ్నంగా సంయుక్త ప్రకటన వుందని అధికార ప్రతినిధి అభివర్ణించారు.

ఇది సత్సంకల్పానికి, వివేకానికి విజయమని ఆయన అన్నారు.

రెండు దేశాల మధ్య జరుగనున్న చర్చలలో తదుపరి ఉపసంహరణల గురించి, తమిళ పులులపై దాడుల నిలిపివేత గురించి పరిశీలించడం జరుగుతుందని అధికార ప్రతినిధి చెప్పారు. చర్చలపై ఆశాభావంతో వున్నామనీ, నిరాశ చెందవలసిన పని లేదని ఆయన అన్నారు.

చర్చలు ఎన్ని రోజులు జరిగేదీ తెలియదు. అనంతర చర్చలలో ఎల్.టి.టి.ఇ. నాయకత్వం పాల్గొంటుందో, లేదో తెలియదు.

ఇదిలా వుండగా రెండు దేశాల మధ్య ప్రతిష్టంభనను తొలగించడానికి శ్రీలంక ప్రభుత్వం విధించిన షరతులను చర్చించేందుకు తన మంత్రి వర్గ సహచరులతో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సమావేశం జరిపారు.

శాంతిసేన ఉపసంహరణపై శ్రీ రాజీవ్ గాంధీ, శ్రీ ప్రేమదాసల మధ్య గత రెండు నెలలుగా అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. భారత ప్రధాని ముఖ్య కార్యదర్శి శ్రీ బి. జి. దేశ్‌ముఖ్ ఒక సారి కొలంబో సందర్శించారు. రెండు నెలలుగా సాగుతున్న దౌత్యం ఫలించి భారత్- శ్రీలంక ఒక ఒప్పందానికి రాగలిగాయి. ప్రతిష్టంభనను తొలగించి ఒప్పందానికి రావడానికి ఉభయులూ తమ పట్టుదలను కాస్త తగ్గించుకున్నారు.

జులై 29న శాంతిసేన పూర్తిగా శ్రీలంక నుండి ఉపసంహరించుకోవాలని శ్రీ ప్రేమదాస మొదట షరతు పెట్టారు. అయితే తరువాత ఆయన కాస్త దిగి వచ్చారు. ఈ షరతుపై పట్టుబట్టలేదు. శాంతిసేన తన అధీనంలో వుండాలన్న షరతును కూడా వదులుకున్నారు.

ఉపసంహరణకంటె ముందు ప్రాంతీయ మండలులకు అధికారాలు బదిలీచేయాలని భారత ప్రభుత్వం మొదటి నుండి పట్టుబడుతూ వచ్చింది. అయినప్పటికీ భారత్ తన వైఖరిని సడలించుకొని శాంతిసేన ఉపసంహరణకు సమ్మతించింది. శాంతిసేన ఉపసంహరణ జరిగిన తరువాత అన్ని వర్గాల భద్రతనుగురించి చర్చించడానికి ఉభయులూ అంగీకరించారని సంయుక్త ప్రకటన తెలియజేసింది.

శాంతిసేన ఉపసంహరణ సమస్యపై జనతా విముక్తి పెరమున భారత వ్యతిరేక సార్వత్రిక సమ్మె జరిపింది. భారతీయ బ్యాంకులపై రెండు రోజుల క్రితం బాంబులు విసిరారు.

శాంతిసేన సమస్యపై శ్రీ ప్రేమదాస వైఖరి వల్ల ఇస్లామాబాద్‌లో గత నెలలో జరగవలసిన సార్క్ విదేశాంగ మంత్రుల సభ వాయిదా పడింది. శ్రీలంక ఈ సమావేశాన్ని బహిష్కరించింది.

ప్రేమదాస హర్షం

కొలంబో, జులై 29 : శ్రీలంక నుండి భారత శాంతిదళం ఉపసంహరణ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించేందుకు భారత ప్రభుత్వం అంగీకరించడం వల్ల శ్రీలంక అధ్యక్షుడు శ్రీ రణసింహే ప్రేమదాస హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని తీసుకున్నందుకు ఆయన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భారత వ్యతిరేక ఉద్యమానికి స్వస్తి వాచకం పలుకవలసిందిగా దేశ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీలంక టెలివిజన్, రేడియోలలో శ్రీ ప్రేమదాస శుక్రవారం రాత్రి ప్రసంగిస్తూ భారత ప్రభుత్వ చర్యను ఆదర్శ ప్రాయమైనదిగా అభివర్ణించారు. శ్రీలంకనుండి భారత శాంతిదళం ఎప్పటికైనా వైదొలగుతుందా అనే భయ సందేహాలు ప్రజలలో నెలకొని ఉన్న తరుణంలో భారత ప్రభుత్వం సేనల ఉపసంహరణకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఆయన అన్నారు.

భారత వ్యతిరేక ఉద్యమం నిర్వహిస్తున్నవారు ఆ ఉద్యమాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని శ్రీ ప్రేమదాస తన ప్రసంగంలో విజ్ఞప్తి చేసారు. దేశంలో శాంతి సామరస్యాలు వెల్లి విరిసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

సంక్షోభం ముగిసింది: జయవర్ధనే

భారత్, శ్రీలంకల మధ్య శుక్రవారం కొత్తగా కుదిరిన ఒప్పందం పట్ల శ్రీలంక మాజీ అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే హర్షం వ్యక్తం చేశారు.

రెండు దేశాలమధ్య అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తున్న సంక్షోభాన్ని నివారించడంలో చొరవ తీసుకున్న రెండు దేశాల ప్రభుత్వాలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భారత్ హైకమీషనర్ శ్రీ ఎల్. ఎల్. మల్హోత్రాకు శ్రీ జయవర్ధనే ఫోన్‌చేసి తన అభినందనలు తెలిపారు.

శ్రీలంకలో 74 మంది హతం

కొలంబో, జులై 29: శుక్రవారం తాజాగా సంభవించిన దమనకాండలో 74 మంది మరణించారని శ్రీలంక టి. వి. ప్రకటించింది. సరిగ్గా భారత శాంతి సేన వైదొలగడానికి నిర్ణయం జరిగినరోజే ఈ సంఘటన జరగడం గమనార్హం.

ప్రతిపక్షాల డ్రామా

న్యూఢిల్లి, జులై 29 : ప్రతిపక్షాలు పార్లమెంటులో ఇటీవల వ్యవహరించిన తీరును ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఒక 'డ్రామా'గా అభివర్ణించారు. వారి వైఖరి కాలపరీక్షకు తట్టుకొని నిలవలేదని, దీని వల్ల వారికి కొన్ని రోజులు ప్రచారం మాత్రం లభించవచ్చునని ప్రధాని పేర్కొన్నారు.

శ్రీ గాంధీ శుక్రవారం కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. కేవలం సినిమా తెరమీద పేరు ప్రఖ్యాతులు ఉన్నవ్యక్తి ఆడించిన నాటకంలో విభిన్న సిద్ధాంతాలు గల ప్రతిపక్షాల నాయకులు పాత్రలుగా మారారని ప్రధాని విమర్శించారు.

చలనచిత్రం రెండు-మూడుగంటలు మాత్రమే వినోదం కల్పించవచ్చు. డ్రామా ప్రదర్శనవల్ల ఒకటి, రెండు రోజులపాటు ఆనందోత్సాహాలు కలుగవచ్చు నని ప్రధాని అన్నారు.

అయితే ప్రజలు ప్రతిపక్షాల వైఖరిని అత్యంత శ్రద్ధాసక్తులతో గమనిస్తూ ఉంటారని ఆయన అన్నారు.

లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయడం ద్వారా ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. ప్రతిపక్షాల చర్యలు కాంగ్రెస్ (ఐ)ని ఎంత మాత్రం బలహీనపరచలేవని ఆయన వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ (ఐ)పట్ల ప్రజలకు గల ఆదరణ, విశ్వాసం రానున్న ఎన్నికలలో ప్రతిబింబించగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేసారు.

వి.వి.సింగ్ పలాయనవాదం

బోఫోర్స్ శతఘ్నుల కొనుగోలు వ్యవహారంలో ఆర్థికశాఖామంత్రిగా శ్రీ వి.పి. సింగ్ వైఖరి ఆ శాఖకు గల బాధ్యత నుండి తప్పించుకొనేదిగా వుందని విదేశ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు వ్యాఖ్యానించారు.

ఏ ఇతర మంత్రిత్వ శాఖ అయినా ఆర్డర్‌లు జారీ చేసేందుకు ముందుగా ఆర్థికశాఖ ఆమోదాన్ని పొందితీరాలన్నది ప్రభుత్వ నియమమని ఆయన అన్నారు. ఆర్థిక శాఖ తీసుకున్న అన్ని నిర్ణయాలకు ఆర్థిక మంత్రి బాధ్యత వహించవలసి ఉంటుందని శ్రీ నరసింహారావు అన్నారు. కేవలం నిధులు మంజూరు చేయడంతోనే ఆర్థికశాఖ బాధ్యత తీరిపోదని, అన్ని నిర్ధారిత నియమాలను తు.చ. తప్పకుండా పాటించిందీ, లేనిదీ ఆర్థికశాఖ గమనించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

ముఖ్యంగా విదేశీ మారకద్రవ్యం చెల్లించవలసిన సందర్భాలలో ధర ఖచ్చితంగా నిర్ణయింపబడిందీ లేనిదీ ఆర్థికశాఖ మదింపు చేయవలసి ఉంటుందని శ్రీ నరసింహారావు అన్నారు.

రు.35లక్షల సహాయం

శంకర్ కృతజ్ఞత

విజయవాడ నగరానికి వరద సహాయక చర్యలకోసం రు. 35 లక్షలు కేటాయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఫోన్‌లో తెలియజేశారని, విజయవాడ మేయరు డా. జంధ్యాల శంకర్ చెప్పారు. ఈ సహాయంపట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వరదలో పుట్టిన వంశోద్ధారకుడు

వేమూరు, జులై 29 : (నవవార్త) : వరద నీటిలో పుట్టిన ఓ బిడ్డ కథ తెలియవచ్చింది.

కొల్లూరు మండల పరిధిలోని పెదలంక గ్రామవాసి శ్రీ కొండేటి శ్రీనివాసరావు భార్య నాగమంకుమారి పురిటి నొప్పులకు బాధపడుతుండగా, ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి వరద ముంపువల్ల మార్గము సరిగా లేక, ప్రైవేట్ పడవను మాట్లాడుకొని, ప్రయాణిస్తుండగా, పెనర్లంక వద్ద నీటిలో ఉన్న "ఇటుక ఆమ" కొట్టుకొనటంతో పడవ బోల్తా పడ్డది. వెంటనే కొందరు నీటిలోకి దూకి, నాగకుమారిని పడవలోనికి చేరవేయగానే, నొప్పులు ఎక్కువకాగా, ఇటుక ఆమపైకి ఆమెను చేర్చి పరుండబెట్టగా, ఆ అర్ధరాత్రి వేళ సుఖప్రసవం చెంది. మగశిశువును కన్నది. తదుపరి పడవలోనే, కొల్లూరుకు తీసుకువచ్చి, స్థానిక డాక్టర్ శ్రీ జెట్టి వెంకటేశ్వరరావు ఆసుపత్రిలో చేర్చారు.

మునిసిపల్ ఆఫీసు, పెద్దాపురం

ఆర్.ఓ.సి.నెం. 1851/89-ఎఫ్1, తేది: 20-7-1989

టెండరు నోటీసు

పెద్దాపురం పురపాలక సంఘ ప్రజారోగ్యశాఖకు పట్టణము నందలి చెత్త తోలుటకు ట్రాక్టరు తొట్టి తయారుచేసి సరఫరా చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు దిగువ సంతకము దారునిచేగాని, వారి అధికారము పొందినవారిచేగాని ది. 10-8-89 తేది గురువారం సాయంకాలం గం. 4-00ల వరకు స్వీకరించబడి, అదేరోజు సాయంకాలం గం. 4-30లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లను రద్దు చేయుటకు కౌన్సిలు వారు అధికారము కలిగియున్నారు. ధరావతు నగదు రూపములో పురపాలక సంఘ ఖజానాయందు చెల్లించవలెను.

1. టెండరు షెడ్యూలు కొరకు షెడ్యూలు ధర చెల్లించవలసిన తేది — 8-8-1989.
2. టెండరు డిపాజిట్టు చెల్లించవలసిన తేది — 8-8-1989.

వ. నెం.	వివరము	అంచనా ఖర్చు	షెడ్యూలు ధర	ధరావతు
1.	చెత్త ట్రాక్టరుయొక్కతొట్టి సరఫరా చేయుటకు.	రూ. 50,000/-	రూ. 21/-	రూ. 1250/-

(సం.) బి. వెంకటేశ్వరరావు,
కమీషనరు.

పాలకొల్లు పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం. 2725/88-ఇ2, తేది: 22-7-1989

టెండరు నోటీసు

పాలకొల్లు పురపాలక సంఘములో యీ క్రింది తెల్పిన పని మరియు సప్లయిలు చేయుటకుగాను రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు ది. 5-8-1989వ తేది శనివారం సాయంకాలము గం. 4-00ల వరకు శ్రీ కమీషనరు వారిచేగాని వారి అనుమతి పొందిన మరియొక అధికారి చేగాని స్వీకరించబడి, అదేరోజు సాయంకాలం గం. 4-05లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

ది. 4-8-89వ తేదీ సాయంత్రం గం. 4-00లలోపున ప్రతి పనికి షెడ్యూల్సు నిమిత్తం యీ క్రింద తెల్పిన విధముగా మునిసిపల్ ఖజానాలో చెల్లించి, చలానా నెంబరు వివరములు తెలుపుచూ వ్రాతపూర్వక దరఖాస్తుపై షెడ్యూల్సు పొందవచ్చును. అంచనా సొమ్ముకు 5% చొ.వ ప్రతి పనికి విడివిడిగా డిపాజిట్టు కొరకు డ్రాఫ్టులు శ్రీ కమీషనరు పేరున తీసి లేక ది. 5-8-1989వ తేదీ సొమ్ము మునిసిపల్ ఖజానాలో చెల్లించి, డ్రాఫ్టులు, చలానాలు, యస్. యస్. సీలు టెండరు షెడ్యూల్సుకు జతపర్చి టెండర్లు దాఖలు చేయవలెను. చెక్కులు, మనియార్డర్లు నిరాకరించబడును. డిపాజిట్టు సొమ్ముకు వడ్డీ చెల్లించబడదు. షరతులతో కూడిన టెండర్లు అంగీకరించబడవు. టెండరు సొమ్ముకు టెండర్లు దాఖలుచేసి, యిచ్చిన వ్యవధిలోపల టెండరు పనులు పూర్తిచేయని కంట్రాక్టరుపై ఆఫీసు తీసుకొనబోవు చర్యకు బాధ్యుడై వుండవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు యింజనీరింగు విభాగమునందు పొందవచ్చును. టెండర్లు అంగీకరించుటకుగాని, తిరస్కరించుటకుగాని కౌన్సిలు లేక కాంట్రాక్టు కమిటీవారికి పూర్తి అధికారము కలదు.

వ. నెం.	పని వివరము	అంచనా మొత్తం	చెల్లించవలసిన ధరావతు	షెడ్యూలు రేటు	పనిపూర్తి చేయవలసిన గడువు
1.	పాలకొల్లు పురపాలకసంఘ పరిధిలోగల పబ్లిక్ కుళాయిలకు ప్లాట్‌ఫారములు కట్టుట.	రు. 19,540/-	రు. 980/-	రు. 30/-	20 రోజులు
2.	1989-90వ సం.రమునకు ఈ పురపాలకసంఘమునకు వివిధ రకములైన వీధి దీపముల పరికరములు సరఫరాచేయుట.	91,000/-	4,550/-	50/-	15 రోజులు

షరా: 1. ఎలక్ట్రికల్ సామానులు స్టాండర్డు ఫరంలు లేక వారి డీలర్సు మాత్రము అప్లయిచేయవలెను.
2. రేట్లు అన్ని టాక్సులతో కలిపివేయవలెను.
3. సప్లయిచేసిన సామానులు అన్నియు పాలకొల్లు పౌడ్ వాటర్‌వర్క్సు ఎలెక్ట్రికల్ స్టోర్సునకు చేర్చి టెస్టింగుచేసి అప్పజెప్పవలయును.

(సం.) డి. వి. రెడ్డి,
కమీషనరు.

ఆర్టీసీకి రు.115లక్షల ఆదాయం నష్టం

ఏలూరు, జులై 29 : : రాష్ట్రంలో అనేక జిల్లాలలో భారీ వర్షాలు, వరదల వల్ల ఆర్.టి.సి. బస్ సర్వీసులకు అంతరాయం ఏర్పడి ఒక్క ఆదివారంనాడే రు. 75 లక్షలు సోమ, మంగళవారాలలో రు. 50 నుండి 60 లక్షల వరకూ ఆదాయం కోల్పోయినట్లు ఆర్.టి.సి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హెచ్.జె. దొర పేర్కొన్నారు.

రాష్ట్రంలో మొత్తం సర్వీసులలో 75 శాతం బంద్‌కాగా మొన్న బుధవారం నుండి సర్వీసులు పునరుద్ధరింపబడి ఇప్పటికి 70 శాతం వరకూ బస్‌లు తిరుగుతున్నాయని ఆయన అన్నారు. ఆర్.టి.సి. ఆస్తులకు సుమారు 4 కోట్ల వరకూ నష్టం వాటిల్లిందని, సిబ్బంది ఇళ్ళు, దుస్తులు కూడా కోల్పోవడంతో వారికి ఒక నెల జీతం అడ్వాన్స్‌గా ఇస్తున్నట్లు, ఈ మొత్తం దాదాపు రు. 25 లక్షలు ఉంటుందని శ్రీ దొర చెప్పారు.

పశ్చిమ గోదావరి డివిజన్‌లో అన్ని ఆర్.టి.సి. డిపోలు, బస్‌లు కూడా దెబ్బతిన్నాయి. వాటిలో 20 శాతం వరకూ బస్‌లను బాగుచేసి నడుపుతున్నారు. వరదల వల్ల దెబ్బతిన్న అనంతపురం, గుత్తి ప్రాంతాలలో బస్ సర్వీసులను పునరుద్ధరించగా, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ పట్టణాలకు ఇంకా సరాసరి బస్ సర్వీసులు ప్రారంభం కాలేదు. ఏలూరులో దెబ్బ తిన్న వంతెనల వరకూ బయట ప్రాంతాలనుండి బస్‌లను నడుపుతున్నారు. ఊరిలోకి వచ్చే ప్రయాణీకులను చేరవేసేందుకు ఏలూరు రైల్వే స్టేషన్ నుండి పట్టూరు గేటు వరకూ షటిల్ సర్వీసులను నడుపుతున్నారు.

ప.గో. జిల్లాలో మృతులు 29

పశ్చిమ గోదావరి జిల్లాలో వరదలలో మృతుల సంఖ్య శుక్రవారానికి 29కు పెరిగింది. ఏలూరులో తూర్పు తమ్మిలేరుపై ఉన్న జాతీయ రహదారి వంతెన దెబ్బతిన్న భాగంలో బ్రెయిలీ బ్రిడ్జి నిర్మించే కార్యక్రమం ప్రారంభం అయింది. వారం, పదిరోజులలో తేలిక వాహనాల రాకపోకలకు సిద్ధం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. (వి)

పంచాయతీ బిల్లుపై ప్రతిపక్షాల సమాలోచనలు

న్యూఢిల్లీ, జులై 29 : రాజ్యసభకు చెందిన ప్రతిపక్ష సభ్యులు శుక్రవారం ఇక్కడ సమావేశమై 62వ రాజ్యాంగ సవరణ (పంచాయతీ రాజ్)బిల్లుపై సభలో అనుసరించవలసిన ఉమ్మడి వ్యూహం గురించి చర్చించారు. వారు తిరిగి సోమవారం సమావేశమై తమ వ్యూహాన్ని ఖరారు చేస్తారని ప్రతిపక్షాల వర్గాలు పేర్కొన్నాయి.

శుక్రవారం జరిగిన సమావేశానికి శ్రీ పి. ఉపేంద్ర, శ్రీ కైలాష్‌పతిమిశ్రా, శ్రీ దిపేన్‌ఘోష్, శ్రీ చతురానన్ మిశ్రా హాజరయ్యారు.

తగ్గు ముఖంపట్టిన బుడమేరు

గుడివాడ, జులై 29 (నవవార్త) : బుడమేరు వరద గత ఆదివారం నుండి తీవ్రంగా ఉండి నేడు తగ్గు ముఖం పట్టింది. ఈ నెల 24 నుండి గుడివాడ హనుమాన్ జంక్షన్ రోడ్డులో నిలిచిపోయిన వాహనాలు తిరిగి నడవడం ప్రారంభించాయి.

ఆర్టిసి బస్సులు పాక్షికంగా తిరిగాయి.

హర్యానాలో సంక్షోభం

చండీఘర్, జులై 29 : హర్యానాలో 7గురు మంత్రులు శుక్రవారం రాజీనామా సమర్పించడంతో శ్రీ దేవీలాల్ ఆధ్వర్యంలోని జనతాదళ్-బి.జె.పి. మంత్రివర్గం తీవ్ర సంక్షోభంలో పడింది.

మాజీ రవాణాశాఖ సహాయ మంత్రి శ్రీ ధరమ్ వీర్‌ను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకునేందుకు శ్రీ దేవీలాల్ నిర్ణయించడంతో ఈ సంక్షోభం ఏర్పడింది.

శాసనసభకు శ్రీ ధరమ్ వీర్ ఎన్నిక చెల్లదని హర్యానా హైకోర్టు గత నెలలో ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంతో ఆయనను తిరిగి మంత్రి వర్గంలోకి తీసుకోవాలని శ్రీ దేవీలాల్ నిర్ణయించారు. శుక్రవారం రాజ్‌భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఈ మంత్రులు గైర్హాజర్ అవడంతో శ్రీ దేవీలాల్ వారిని మంత్రి వర్గం నుండి రాజీనామా చేయవలసిందిగా కోరారు.

శ్రీ దేవీలాల్ సూచన మేరకు వ్యవసాయశాఖామంత్రి శ్రీ రంజిత్ సింగ్, పర్యాటక శాఖా మంత్రి శ్రీ మహాసింగ్, పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ ఓ. పి. భరద్వాజ్ (వీరు ముగ్గురూ క్యాబినెట్ మంత్రులు) సహకార శాఖామంత్రి శ్రీ రఘువీర్ సింగ్, ఆహార, సరఫరాశాఖామంత్రి శ్రీ నార్‌సింగ్ ధండా, సేద్యపునీటి వనరులశాఖామంత్రి శ్రీ సత్‌దేవ్ త్యాగి (వీరంతా సహాయమంత్రులు) రాజీనామా సమర్పించారు. రాజీనామా చేసిన వారిలో శ్రీ దేవీలాల్ కుమారుడు శ్రీరంజిత్‌సింగ్ ఉండటం కూడా గమనార్హం.

నగరంలో ఉండి ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకాని మంత్రుల గురించి తాను వివరాలు సేకరిస్తున్నట్లు శ్రీ దేవీలాల్ ఆ తరువాత విలేఖరులకు చెప్పారు.

తమకు శ్రీ ధరమ్‌వీర్ ప్రమాణ స్వీకారోత్సవం గురించితెలియదనీ, దీని తమను ఆహ్వానించడం జరగదని శ్రీ రంజిత్‌సింగ్ ఆ తరువాత విలేఖరులకు తెలియజేశారు.

రాజీనామాలు సమర్పించే ముందు ఈ మంత్రులంతా శ్రీ దేవీలాల్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.

ఇ. ఎం. ఎస్. పై దాడికి నిరసన

విజయవాడ, జులై 29 ఢిల్లీలో మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ సభలో జరిగిన దాడిని నిరసిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు శుక్రవారం ఇక్కడ ప్రదర్శన జరిపారు.

గురువారంనాడు ఢిల్లీలో సి.పి.ఎం. ప్రధానకార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబుద్రిపాద్ మీద ఎన్. ఎస్. యు. ఐ. కార్యకర్తలు జరిపిన దాడిని అర్బన్ జిల్లా యువజనతాదళ్ అధ్యక్షులు శ్రీ ముక్కామల కోటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి శ్రీ ముక్కపాటి పూర్ణధనలక్ష్మీపతిరావులు ఒక ప్రకటనలో ఖండించారు.

7గురు మంత్రుల రాజీనామా

వరదల సహాయంపై అఖిలపక్ష సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 : ఇటీవల రాష్ట్రంలో వరదలు సృష్టించిన బీభత్సాన్ని వివిధ ఆస్తుల నష్టాలను అంచనా వేసేందుకు, సహాయక కార్యక్రమాలను అమలును సమీక్షించేందుకుగాను శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. నివాసంలో అఖిలపక్ష నాయకులతో చర్చలు జరుగుతాయి.

బాధితులకుసహాయం అందిస్తాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29 : రాష్ట్రంలోని వరద బాధితులకు నిబంధనల మేరకు కేంద్ర సహాయాన్ని అందిస్తామనీ, రాష్ట్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉండడమే తమ అభిమతమని కేంద్ర ప్రచార సమాచార శాఖామంత్రి శ్రీ హెచ్.కె. ఎల్ భగత్ అన్నారు.

రాష్ట్రంలోని వరద ప్రాంతాలను విమానంలో పరిశీలించి శుక్రవారం సాయంత్రం నగరానికి చేరిన శ్రీ భగత్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావుతో సుమారు 45 నిమిషాలు చర్చించిన అనంతరం ముఖ్యమంత్రి నివాస గృహంలోనే విలేఖరులతో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

తాను విమానం ద్వారా నల్లగొండ, వరంగల్, కృష్ణా, నిజామాబాద్, ఉభయ గోదావరి, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాలను పరిశీలించామని అన్నారు. తాను జరిపిన పర్యటనతో రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ దూళిపాళ్ల వీరయ్యచౌదరి, ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ సత్యవ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారని అన్నారు.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు తన వరద పర్యటన వివరాలను నివేదిక రూపంలో అందిస్తానని ఆయన పేర్కొంటూ, వరద బాధితులపట్ల తమకు ఎంతో సానుభూతి ఉందనీ అందువల్లనే తనను ప్రధాని ఆంధ్రప్రదేశ్ పర్యటనకు పంపారని చెప్పారు.

మీ పర్యటన ఆశాజనకమైంగా భావించవచ్చా లేక ఏదో మొక్కుబడి పర్యటన అనుకోవాలా అని ఒక విలేఖరి అడగగా, ఈలాంటి మొక్కుబడి వ్యవహారాలలో మాకు విశ్వాసంలేదు, నీతినిజాయితీలకు లోబడి ఉంటాం అని శ్రీ భగత్ జవాబు ఇచ్చారు.

ఈ సందర్భంలోనే రాష్ట్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కలిగి ఉండాలదే తమ అభిమతమని చెప్పారు.

ఇదే తరుణంలో ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఓక్యం చేసుకుని రాష్ట్రంలో వరద ప్రాంతాలను పర్యటించినందుకు శ్రీ భగత్‌కు కృతజ్ఞత తెలిపారు.

వరద బాధితులకు వీలయినంత సహాయాన్ని అందచేసేందుకు కేంద్రం ఆతృతతో ఉందని, అయితే నిబంధనల మేరకు తగిన సాయం అందిస్తుందని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రాంతాలకు చాలా సహాయం అందచేసిందని ఇంకా అందచేయవలసి ఉందని కూడా ఆయన చెప్పారు.

తమ మధ్య జరిగిన చర్చలలో ముఖ్యమంత్రి తమ అభిప్రాయంను వ్యక్తం చేసారని, మృతుల కుటుంబాలకు తాను సానుభూతి తెలుపుతానని ఆయన పేర్కొన్నారు.

వరద సహాయక చర్యలు చేపట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సరయిన రీతిలో వ్యవహరించిందని మీరు భావిస్తున్నారా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా 'కేవలం కొన్ని గంటలు విమానంమీద పరిశీలించిన నేను దీనికి సమాధానం చెప్పగలనా' అని ఆయన అన్నారు.

అందుకు ప్రక్కనే నిలిచి ఉన్న ముఖ్యమంత్రి జవాబిస్తూ నివేదికలో తాను వరద నష్టానికి సంబంధించి అన్ని వివరాలు కేంద్రానికి అందజేసానని, 450 కోట్లు సహాయం అవసరం అని అందులో పేర్కొన్నానని బాధితులందరికి పునరావాస సహాయ చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ప్రధాని రావాలి: ఎన్.టి.ఆర్.

వరద ప్రాంతాలలో పర్యటించడానికి ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ రావలసిన అవసరం ఎంతయినా ఉందని శ్రీ ఎన్.టి.ఆర్. చెప్పారు.

ఈ జాతిలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒక భాగమని దేశాధినేత అయిన ప్రధానమంత్రి సానుభూతి వచనాలను ఇక్కడ వరద బాధితులు ఆశిస్తున్నారని అయినప్పటికి శ్రీ భగత్‌ను ఇక్కడికి పంపించినందుకు తాను కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని ఆయన చెప్పారు.

మానభంగం-హత్య: ముగ్గురికి 10ఏండ్లు

(నేరెళ్ల)

విజయవాడ, జులై 29 : విస్సన్నపేట, హరిజనవాడకు చెందిన హరిజన బాలిక మేరీ రాణి (12)ని అదే గ్రామానికి చెందిన బంకా ఆనందరావు, మారపోగు ఇమ్మానూయేల్, తేనేటి జమలయ్య అనే ముద్దాయిలు సామూహికంగా మానభంగం చేసి ఆమెను హత్య చేసిన నేరానికి వారికి పది సంవత్సరముల కఠిన కారాగార శిక్షను విధిస్తూ, నాలుగవ ముద్దాయి పోరపు వెంకటేశ్వర్లును విడుదల చేస్తూ గురువారం విజయవాడ రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ బి.వి. రమణమూర్తి తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 27 జనవరి 88వ తేదీన విస్సన్నపేటలోని హరిజనవాడలోవున్న మైనరు బాలిక మేరీ రాణి (12) యింటికి వెళ్లి ముద్దాయిలు ఆమెను ఆమె యింటిలోనే సామూహికంగా మానభంగం చేసి ఆమెను హత్య చేసారని తిరువూరు పోలీసులు ముద్దాయిలపై ఐ.పి.స



260 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

మాన్‌చెస్టర్, జులై 29 : ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య ఇక్కడ జరుగుచున్న నాల్గవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో రెండవ రోజున ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 3 వికెట్లకు 219 పరుగులు చేసింది. అంతకుముందు ఇంగ్లండ్ 260 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

ఇప్పటికే 2-0 ఆధిక్యతలో ఉన్న ఆస్ట్రేలియా తన పరిస్థితిని బాగా మెరుగుపర్చుకుంది. ఓపెనర్లు డేవ్ మార్ష్, మార్క్ టేలర్‌లు అద్భుతంగా బ్యాట్ చేసి మొదటి వికెట్‌కు 135 పరుగులు సాధించారు.

ఇంగ్లండ్ కెప్టెన్ గ్రోవర్ బోథమ్‌తో కేవలం 5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయించాడు. బోథమ్ చక్కని బౌలింగ్ చేసి 15 పరుగులు ఇచ్చి మొదటి వికెట్‌గా మార్ష్‌ను స్కోరు 135 పరుగుల వద్ద ఉండగా అవుట్ చేసాడు. మార్ష్ కొట్టిన బంతి నికీపర్ రసుల్ క్యాచ్ పట్టగా అవుటయ్యాడు. అప్పటికి మార్ష్ 47 పరుగులు మాత్రమే చేసాడు.

మరో 8 పరుగుల తరువాత ఎంబురే వేసిన బంతిని కొట్టబోయి మిస్ అయిన టేలర్‌ను స్టంపింగ్ చేసాడు కీపర్ రసుల్. టేలర్ 85 పరుగులు చేసాడు. తరువాత వచ్చిన బూన్ కేవలం 12 పరుగులకే ఫ్రేజర్ చేతిలో బౌల్డు అయ్యాడు. అప్పటికి స్కోరు 154 పరుగులు మాత్రమే ఉంది.

నాల్గవ వికెట్‌కు కెప్టెన్ బోర్డర్, జోన్స్ నిలకడగా ఆడి ఆట చివరకు 219 పరుగులతో ముగించారు.

అంతకుముందు 7 వికెట్లకు 224 పరుగులతో రెండవ రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టును లాసన్, పాగ్స్ మిగిలిన మూడు వికెట్లను పడగొట్టారు. 112 పరుగులతో అజేయంగా ఉన్న స్మిత్ 143 పరుగులకు అవుటయ్యాడు. ఫాస్టర్ 39 పరుగులు చేయగలిగాడు.

స్కోరు వివరాలు: ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ (రాబిన్ స్మిత్ 143, ఫాస్టర్ 39, లాసన్ 6 వికెట్లకు 72 పరుగులు, పాగ్స్ 3 వికెట్లకు 59 పరుగులు) 260 పరుగులకు ఆలౌట్.

ఆస్ట్రేలియా: మొదటి ఇన్నింగ్స్ టేలర్ 85, మార్ష్ 47, బోర్డర్ 19 నాటౌట్, జోన్స్ 49 నాటౌట్. 3 వికెట్లకు 219 పరుగులు.

నిర్లక్ష్యానికి మూల్యం

(1వ పేజీ తరువాయి)

పడకుండా పోయే సూచనలు ఉన్నాయని శ్రీ పిన్నమనేని అన్నారు.

మాజీవీడు డివిజన్‌లో పనుల కోసం పరిషత్ జనరల్ నిధుల నుంచి రు 10 లక్షలు అడ్వాన్స్ చేస్తున్నట్లు చెప్పారు.

కృష్ణా జిల్లాకు ఒక కోటి రూపాయలు కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించిందనీ, పడిన గండ్ల వద్ద రింగ్‌బండ్‌లు వేయడానికి చాలదని, 75 పైసలకు అమ్మే భారీ సంచులు రెండు రూపాయలన్నా దొరకటం లేదని ఆయన చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో వరద బాధితుల కోసం 2 వేల పక్కా ఇండ్లు ప్రకటించారని, అవి చాలవని, రాజకీయాలకు తావు లేకుండా ముంపునకు గురయిన అన్ని గ్రామాల్లో పక్కా గృహ నిర్మాణం పెద్ద ఎత్తున తీసుకోవాలని శ్రీ పిన్నమనేని అన్నారు.

స్థానిక పెద్దలతో కమిటీలు వేసి గండ్లు పూడ్చే పనిని వారికే అప్పగించి, తగిన నిధులు కేటాయించాలని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలని, వరదకు గురైనా, కాకపోయినా 10 కిలోల బియ్యం ఇవ్వాలని ఆయన కోరారు.

చాలా గ్రామాల్లో కరెంట్ సరఫరాలేదని, వాటన్నిటినీ తక్షణం పునరుద్ధరించాలని ఆయన అన్నారు.

పాలేరు వరదలతో జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలు, తమ్మిలేరు వరదతో విస్సన్నపేట, చాట్రాయి మండలాలు, మునేరు వరదతో నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, పెనుగంచిప్రోలు, చందర్లపాడు, బుడమేరు వరదతో జి. కొండూరు, గన్నవరం, మైలవరం మండలాలు, కృష్ణానది వరదతో ఇబ్రహీంపట్నం మండలం, రాములేరు వరదతో బాపులపాడు, ఉంగుటూరు మండలాలు దెబ్బతినిపోయాయని, మిత్రా కమిటీ సూచించిన ప్రకారం బుడమేరుకు పైభాగాన రెండు రెగ్యులేటర్లు కట్టాలని, అక్కడినుంచి పెంగలేరు రెగ్యులేటర్ వరకు ఎత్తయిన కరకట్టలు పోయాలని శ్రీ చనుమోలు పేర్కొన్నారు.

రెగ్యులేటర్ నుంచి నిడమానూరు వరకు రెండువైపుల కట్టలు నిర్మించాలని, నిడమానూరు నుంచి కొల్లేరు వరకు ఉన్న కట్టలను పటిష్టం చేయాలని ఆయన అన్నారు.

రెగ్యులేటర్ వద్ద 32 వేల క్యూసెక్కుల నీటి విడుదల గత రికార్డు కాగా, ఈ తడవ 42 వేల క్యూసెక్కుల నీరు విడుదలయిందని శ్రీ చనుమోలు అన్నారు.

బుడమేరు, మునేరు, రామిలేరులకు వరద హెచ్చరిక వ్యవస్థ ఏదీ లేదని ఆయన గుర్తు చేశారు.

గండ్లు పడిన చోట్ల రింగ్ బండ్‌లు తక్షణం వేయకపోతే నీళ్లు నిలవక మిగిలిన పొలాలు కూడా ఎండిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు.

వరద నిరోధక చర్యల క్రింద కొంత కాలంగా గ్రాంట్లు ఇవ్వడం లేదని, అందుకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ చనుమోలు అన్నారు.

రహదారులన్నీ ధ్వంసం అయ్యాయనీ, 500 కి. మీ. ల పరిషత్ రోడ్లు పోయాయని ఆయన అన్నారు.

బుడమేరు కట్టలు నిర్మించనందుకాలం విజయవాడకు కూడా రక్షణ లేదని, నగరం విస్తరణకు అనువైనది మున్న ప్రాంతం గనుక, బుడమేరు చెడద తొలగించుకొనక తప్పదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటనలు చేసినా ఇక్కడ డబ్బు లేదని, సహకార బుణాలు అందక ఇప్పటికే అనేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇక కొత్త బుణాలు ఏమి ఇస్తారని ఆయన ప్రశ్నించారు.

కేంద్రంతో సఖ్యత లేకుండా తగాదాపడుతుంటే నిధులు ఎట్లా వస్తాయని ఆయన అన్నారు.

దాదాపు 7 లక్షల క్యూసెక్కుల నీరు చొప్పున ఇక్కడ ప్రకాశం బ్యారేజినుంచి వృధాగా సముద్రానికి పోయిందని, పులిచింతల అవసరం మరోసారి స్పష్టం అవుతున్నదని శ్రీ చనుమోలు అన్నారు.

చెన్నారెడ్డి 2 న కృష్ణాలో పర్యటన

పి. సి. సి. అధ్యక్షుడు 1 రాత్రికి గుడివాడ వచ్చి 2 న కృష్ణాజిల్లాలోను, 3 న గుంటూరు జిల్లాలోను పర్యటిస్తారని, 4 న ఇక్కడకు తిరిగి వచ్చి హైదరాబాద్‌కు వెడతారని శ్రీ చనుమోలు చెప్పారు.

ఆగస్టు మొదటి వారంలో జిల్లా కమిటీ ఏర్పాటు చేస్తామని శ్రీ చనుమోలు చెప్పారు.

రాజీనామా చేసింది ఏడుగురే

చండీఘర్, జూలై 29 : దేవీలాల్ మంత్రివర్గం నుండి ఏడుగురు మంత్రులే రాజీనామా చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. నిన్న కొన్ని పత్రికలలో తొమ్మిది మంది అని తప్పగా వార్తలు వచ్చాయని అవి పేర్కొన్నాయి. ఎక్సయిజ్, పన్నుల శాఖా మంత్రి శ్రీ రావ్ రామ్‌నారాయణ్, అటవీ శాఖ మంత్రి శ్రీ పరమానంద్ రాజీనామా చేసినట్లు వార్తలు వచ్చాయని, అవి అబద్ధమని ఈ వర్గాలు తెలిపాయి.

తన చిన్న కుమారుడు, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రంజిత్ సింగ్‌లతోసహా ఏడుగురు మంత్రులను రాజీనామా చేయమని ముఖ్యమంత్రి కోరారని అధికార వర్గాలు చెప్పాయి. మంత్రివర్గంలో చేర్చుకున్న మాజీ మంత్రి శ్రీ ధరమ్ వీర్ ప్రమాణస్వీకారానికి వీరు కావాలనే పోజరు కాలేదని ముఖ్యమంత్రి భావించారని అవి తెలిపాయి. ప్రమాణ స్వీకారోత్సవం అప్పుడు శ్రీ రావ్ రామ్ నారాయణ, శ్రీ పరమానంద్‌లు పట్టణంలో లేరని, ఉత్సవం అయిపోయిన తర్వాత వారు వచ్చారని ఇవి పేర్కొన్నాయి. శ్రీ నారాయణ ఇప్పటికీ పట్టణంలో లేరని తెలిపాయి.

రాజీనామాలు సమర్పించిన వారిలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రంజిత్ సింగ్, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఓంప్రకాష్ భరద్వాజ్, టూరిజం మంత్రి శ్రీ మహాసింగ్, పశువర్ధక శాఖ మంత్రి శ్రీ రావ్ లక్ష్మీ నారాయణ్, సహకార శాఖ సహాయ మంత్రి డాక్టర్ రమువీర్ సింగ్, ఆహారం, పౌర సరఫరాల సహాయ మంత్రి శ్రీ సింగ్ దండా, ఇరిగేషన్, విద్యుత్ శాఖ మంత్రి సచ్‌దేవి త్యాగిలు ఉన్నారు.

ప్రభావతి ప్రొడక్షన్స్ భారీ చిత్రం!

డైనమిక్ హీరో సుమన్ హీరోగా దర్శకరత్న డా. దాసరి నారాయణరావు దర్శకత్వంలో ప్రభావతి ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత అట్లూరి రాధాకృష్ణమూర్తి నిర్మించే భారీ చిత్రం సుమన్ జన్మదినోత్సవ సందర్భంగా ఆగస్టు 28వ ప్రారంభం అవుతుంది. ఆగస్టు 28, 29- సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 10, నవంబర్ 1 నుండి 10, డిసెంబర్ 21 నుండి 31 వరకు జరిగే షెడ్యూల్స్‌తో ఈ చిత్రం షూటింగ్ పూర్తవుతుంది.

సంక్రాంతి కానుక!

తొలిసారిగా డైనమిక్ హీరో సుమన్ సరసన.. అగ్రనటీమణులు రాధ, భానుప్రియ కలసి నటిస్తున్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 14 న విడుదల చేయడానికి ప్లాన్ చేసినట్లు నిర్మాత అట్లూరి రాధాకృష్ణమూర్తి చెప్పారు.

సుమన్ ఇమేజ్ పెంచే చిత్రం!

యంగ్ హీరోల్లో నాగార్జునకు 'మజ్ను' వెంకటేష్‌కు 'బ్రహ్మపుత్రుడు' రమేష్‌బాబుకు 'బ్లాక్ టైగర్' వంటి సెన్సేషనల్ చిత్రాలను ఇచ్చిన దర్శకరత్న డా. దాసరి సుమన్ హీరోగా రూపొందిస్తున్న తొలి చిత్రం ఇదే! సుమన్ నటజీవితంలో మరపురాని మహత్తరమైన చిత్రంగా నిలిచిపోయేలా.. హీరోగా సుమన్ ఇమేజ్ మరింతగా పెంచేలా ఈ చిత్రాన్ని దర్శకరత్న భారీ కమర్షియల్ చిత్రంగా -ఓ వెరైటీ కథా చిత్రంగా రూపొందించబోతున్నారు. ఈ చిత్రానికి సంగీతం : రాజ్‌కోటి, కెమెరా: వి. యస్. ఆర్. స్వామి, నృత్యం: తార, నిర్మాత: అట్లూరి రాధాకృష్ణమూర్తి, కథ, స్క్రీన్‌ప్లే- పాటలు- మాటలు- దర్శకత్వం:డా. దాసరి నారాయణరావు.

పట్నం వచ్చిన పతివ్రతలు, భార్యామణి,కృష్ణగారడి, మహారాజశ్రీ మాయగాడు చిత్రాల తర్వాత అట్లూరి రాధాకృష్ణమూర్తి నిర్మిస్తున్న భారీ క్రేజీ చిత్రం ఇది.

ఆగస్ట్‌లో "పిక్ పాకెట్!"

గ్లామర్ క్వీన్ రాధ జేబుదొంగగా... సెక్సీక్వీన్ స్మిత పోలీస్ ఆఫీసర్‌గా ఓ సరికొత్త తరహా పాత్రలో

సత్యరాజ్ నటించిన డాల్టన్ పిక్చర్స్ వారి భారీ చిత్రం "పిక్ పాకెట్" ఆగస్ట్‌లో విడుదలవుతోంది.

తమిళ్‌లో విడుదలయి సూపర్ హిట్ అయిన "పిక్ పాకెట్" చిత్రానికి తెలుగు రూపం ఇది.

నగానికి పైగా మైసూర్‌లో చిత్రీకరించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో... సంగీత రాజా ఇళయరాజా అందించిన నాలుగు పాటలూ హిట్ అయ్యాయి.

ఈ కాస్ట్‌లీ చిత్రానికి కూర్పు: ఎన్. శ్రీనివాస్- శంకర్, కెమెరా:వి. ప్రభాకర్, నిర్మాత:జి. నాగేశ్వరరావు, దర్శకత్వం:జి. ఎమ్. జి. కుమార్.

-బి. ఎ. రాజు

ప్రతిపక్షాలకు సింగ్ హితవు

న్యూఢిల్లీ, జులై 29 : యువ జన కాంగ్రెస్ (ఐ), ఎన్.ఎస్.యు.ఐ. చర్యలకు రెచ్చిపోవద్దని జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి.పి.సింగ్ నేడు అన్ని ప్రతిపక్షాలను కోరారు. ప్రతి కారం అల్లర్లకు దారి తీస్తుందని, ఈ అల్లర్లను ఆస్కారం చేసుకొని ఎన్నికలను వాయిదా వేయాలని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అనుకుంటున్నారని ఆయన ఒక ప్రకటనలో అన్నారు.

సి.పి.యం. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ గురువారంనాడు ఢిల్లీ యూనివర్శిటీలో ప్రసంగించిన సమావేశాన్ని ఆటంకపరచడాన్ని, ప్రతిపక్షనాయకుల సమావేశాన్ని భగ్నం చేయడానికి ప్రయత్నించడాన్ని శ్రీ సింగ్ ఉదహరిస్తూ యువ జన కాంగ్రెస్ (ఐ), ఎన్.ఎస్.యు.ఐ. తమ గుణాలను ప్రదర్శించుకున్నాయని అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ మనుషుల, అభిమానుల ఆగడాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయని, రాజ్యసభలో శ్రీ రాజీవ్ సమక్షంలో రాజ్యసభ సభ్యుడు శ్రీ చిమన్ బాయ్ మెహతాపై దాడి చేయడం ఇందుకు నిదర్శనమని శ్రీ సింగ్ అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి.ఆర్.రే సభకు క్షమాపణ చెప్పడానికి నిరాకరించడం దీనికి మరో ఆధారం తప్పమరేమీ కాదని ఆయన అన్నారు.

శ్రీ బూటాసింగ్, శ్రీ కె.కె. తివారీల మద్దతు కోసం వారి అభిష్టాలపై ఒక నాయకుడు ఆధారపడటం గూండాలకు, మదిస్థిమితంలేని వారికి కాంగ్రెస్ (ఐ) పార్టీ సరైన పార్టీ అని గట్టిగా చెప్పడమేనని ఆయన అన్నారు.

తమిళనాడు ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

న్యూఢిల్లీ, జులై 29 : న్యూఢిల్లీ, మద్రాసు సెంట్రల్‌ల మధ్య ప్రయాణించే తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌ను శనివారంనాడు పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే ప్రతినిధి తెలిపారు.

మద్రాసు నుంచి ఈ రైలు ఆదివారం నుంచి నడుస్తుంది.

Printed and Published for Nageswara Rao Estates Ltd., by *S. Nageswara Rao*, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003, Editorial Adviser: *S. Radhakrishna*, Editor: *G. Sreeramamurty*, (Vijayawada), Phones: Business: 61247, 61248, Editorial: 75667.

దినఫలం

30-7-1989 ఆదివారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. ఆషాఢ మాసం బ. త్రయోదశి : ఆదివారం.

1989వ సం. జులై 30, ఆదివారం. ఆది : బ.త్రయోదశి : రా. 10-5, ఆర్ద్రా: రా.10-31, వర్జ్యం : ఉ. 7-2 మొ. 8-37 వరకు.

1989వ సం. జులై 31, సోమవారం. సోమ : బ. చతుర్దశి : రా. 9-36, పునర్వసు : రా. 10-45, వర్జ్యం : వ. 10-38 మొ. 12-15 వరకు.

మేషం: అనుకొన్న పనులు నిరాఘాటంగా సానుకూలమవుతాయి. ప్రసిద్ధులవలన మేలు చేకూరగలదు. స్థితియందు పెంపు, సుఖశాంతులు, బంధుసమాగమం.

వృషభం: స్థితియందు పెంపు చెప్పదగిన దినం. రాజకీయాలందు మేలున్నది, యత్నించండి. సర్వవిధాలా అనుకూలమే, వ్యాపారరీత్యా మేలే, గ్రహించండి.

మిధునం: దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యమున్నది. ఇష్టబంధువులను కలసికొననున్నారు. ఉత్తమ ఫలదాయక దినం. స్త్రీలకు సర్వవిధాలా అనుకూలం.

కర్కాటకం: చుట్టపక్కాలు రానున్నారు. మీమూలంగా ఏదో మేలు జరుగవలెనని వారి ఆశ. తెల్ల వస్తువు విక్రేతలకు అనుకూలం. సాహితీరంగాన అభివృద్ధి చేకూరనున్నది, గ్రహించాలి.

సింహం: చాలకాలంగా యత్నించు వ్యవహారం, ఈనాడు సానుకూలంకాగలదు. ఆటపాటల్లో చాకచక్యంగలవారికి అనుకూలం. సభారంగాన ప్రసిద్ధి కొందరకు.

కన్య: డబ్బునుగూర్చిన యిబ్బందులు లేవు. వ్యవహారీత్యా యిబ్బందిలేదు. రావలసిన డబ్బునుగూర్చిన మార్పులేదు. యత్న కార్యసిద్ధి ఆరోగ్యవృద్ధి.

తుల: వృత్తియందు పెంపుచెప్పదగిన సమయం. ఇంట శుభం జరుగుటకు అవకాశమున్నది. పదిమందిలో ప్రతిష్ఠయున్నది. రాజకీయంగా అనుకూలమే.

వృశ్చికం: ప్రతి వ్యవహారం తాచ్చారంచేస్తారు. కలసిరాలేదని బాధపడుతారు. ముందుకుసాగలేక బెంగపడుతారు. ఆరోగ్య విషయంగా బాగా శ్రద్ధ గైకొననగును. గ్రహించండి.

ధనుస్సు: ఉత్తరాలమూలంగా పలు వ్యవహారాలు మీకే అనుకూలించనున్నవని గ్రహించగలరు. ఆదాయమందు పెంపు చెప్పదగిన సమయం.

మకరం: రాజకీయవాదులకు మేలు. వృత్తిరీత్యా పెంపుగల దినం. ప్రయాణంతో, ఒకానొక కార్యం సాధించుకోగలరు. పెద్దలవలన మేలున్నది.

కుంభం: ఆదాయంలోమాత్రం లోపం రాదు. వృత్తియందు పెంపున్నది. వ్యవహారీత్యా అనుకూలం.

కళారంగాన ప్రసిద్ధి, ఆత్మీయులతో మంతనాలు.

మీనం: ఇష్టబంధు సమాగమం, రాజకీయాలందు అనుకూలత, నూతన ఉద్యోగప్రాప్తి, ఒకానొక వ్యవహారం మీకు అనుకూలించుట, లాభప్రదమగుట సాయంకాలం గ్రహించగలరు.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఎన్టీఆర్ సి. ఐ. ఎ. ఏజెంట్

(1వ పేజీ తరువాయి)

చిన శ్రీ వేణు గోపాలరావు అనే అధికారిని మరునాడే బదిలీ చేశారని శ్రీ వెంగళరావు చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా వుండగా రామకృష్ణ స్టూడియోకు భూమి కేటాయించామని, అప్పుడు హైదరాబాద్ కలెక్టరుగా వున్న స్వర్గీయ రాఘవేంద్రరావు 200 రూపాయలకు గజం యివ్వాలంటే వారు 40 రూపాయలకు తగ్గించానని, అది కూడా చెల్లించకుండా అధికారంలోకి వచ్చాక దానిని రు. 15 లకు తగ్గించారని తెలిపారు.

రామకృష్ణ స్టూడియోలో అనుమతి లేకుండా షావులు కడితే కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా వున్న శ్రీ అర్జునరావు 20 వేల రూపాయలు జరిమాన విధిస్తే తాను అధికారంలోకి వచ్చాక అందులో 19 వేలు రద్దు చేసుకున్నారని తెలిపారు. ఇవన్నీ చేసుకునేందుకు శ్రీ రామారావు తమందరి ఇళ్ల చుట్టూ తిరిగారని ఆయన చెప్పారు.

అయితే ఏడేళ్ళుగా ముఖ్యమంత్రిగా వున్న శ్రీ రామారావు ఇటువంటి సమయాలలో ఏ రకంగా బాధితులకు సహాయం చేయాలో తెలియని దుస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం వరదలు, కరువు కాటకాలు వస్తే సత్వరమే ఆదుకునేందుకు 43 కోట్ల 25 లక్షలు కేటాయిస్తారని, ఆ డబ్బును వెంటనే ఖర్చు చేసి త్వరలో కేంద్రానికి నివేదిక పంపాలని ఆయన అన్నారు.

కేంద్రం నుంచి బృందం వచ్చి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎంత సహాయం ఇవ్వాలనేది సిఫారసు చేస్తే డబ్బు విడుదల చేయడం సహజమని, అది చేయకుండా వెంటనే డబ్బు కావాలని అడిగే హక్కు శ్రీ రామారావుకు లేదని ఆయన అన్నారు.

ఆయనకు అధికారుల నివేదికలే ఆధారమని, ఒక రోజు హెలికాప్టర్ వేసుకొని వెళ్లడం తప్ప స్వయంగా వెళ్ళి వరద ప్రాంతాలకు వెళ్ళి చూడలేని పరిస్థితిలో వున్నారని ఆయన అన్నారు. విశ్వామిత్ర షూటింగ్‌కు మేనక కాల్‌షీట్‌లు ఎక్కడ దెబ్బతింటామోననే భయం తప్ప రాష్ట్రం ఇబ్బందులు, శాంతి భద్రతలపట్ల ఆయన దృష్టిలేదని చెప్పారు

ముఖ్యమంత్రి స్వయంగా వరద ప్రాంతాలకు వెళ్ళి అధికారులకు ఆదేశాలు ఇచ్చి సహాయ కార్యక్రమాలు అమలు జరిగేట్లు చూడాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి తప్ప మంత్రులు చెప్పినా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పని చేయరని, దివిసీమలో తుఫాను వచ్చినప్పుడు తాను సుమారు నెలరోజులు అదే ప్రాంతంలో తిరుగుతూ సహాయ కార్యక్రమాల విషయంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చామని ఆయన వివరించారు.

నిజంగా ముఖ్యమంత్రికి రాష్ట్రంపై శ్రద్ధ ఉంటే హెలికాప్టర్‌లో కాకకారులో వరద ప్రాంతాలను సందర్శించాలని ఆయన అన్నారు శ్రీ రామారావు లాగా కేంద్ర మంత్రి శ్రీ భగత్ కూడా వరద ప్రాంతాలకు వెళ్ళారని, ప్రధానికి ఆయన ఒక నివేదిక ఇచ్చాక నిబంధనల ప్రకారం సహాయం అందుతుందని అన్నారు ఇటీవల రాష్ట్ర ప్రణాళికా సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఏడేళ్ళుగా తానేమీ చేయలేకపోయిన చేతకాని వాడినని శ్రీ రామారావు చెప్పుకున్నారని ఆయన ప్రస్తావించారు అందులో విద్యుత్తుపై ఏ మాత్రం పెట్టుబడి పెట్టకపోవడం పొరపాటని ఆయనే ఒప్పుకున్నారని, ఇటువంటి చేతకాని వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రం ఇంకా నాశనమైపోవటం తప్ప వేరే గత్యంతరం లేదని ఆయన అన్నారు.

రాజీవ్ గాంధీ దేశద్రోహి

(1వ పేజీ తరువాయి)

పలికారు.

లోక్‌సభ మాజీ సభ్యులకు తెలుగు మహిళలు మదుట కుంకుమ దిద్దగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు రంగు రంగుల పూలతో అలంకరించిన వాహనంతో నిలబడి సాదరంగా ఆహ్వానిస్తూ పూలమాలలతో సత్కరించగా తెలుగుదేశం, బి.జె.పి., జనతాదళ్ పార్టీల జెండాలను చేత పట్టుకుని కార్యకర్తల నినాదాలతో బేగంపేట విమానాశ్రయం నుంచి మాజీ లోక్‌సభ సభ్యులతో ఊరేగింపు బయలుదేరింది.

ఎన్.టి.ఆర్.కు పాదాభివందనాలు

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తె.దే. పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యులు శ్రీమతి కల్పనాదేవి, శ్రీమతి జాన్సీ, శ్రీ బుచ్చి మహేశ్వరరావు, ప్రభృతులు కొందరు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు పాదాభివందనాలు చేశారు.

ఢిల్లీ నుంచి వచ్చిన విమానం ఉదయం 8.35 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోగా ముఖ్యమంత్రి శ్రీ రామారావు మిత్ర పక్షాల రాష్ట్ర శాఖల అధ్యక్షులతో నేరుగా విమానం దగ్గరకు వెళ్లి మాజీ ఎం.పి.లకు స్వాగతం పలికి వారితో కలసి బయట రంగు రంగుల పూలతో అలంకరించిన వాహనం దగ్గరకు వచ్చారు. తొలుత శ్రీ ఎన్. టి. ఆర్. ఆ వాహనంలోకి ఎక్కగా ఆ తరువాత పార్లమెంటులో తె.దే. పార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్ర, తె.దే. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అశోకగజపతిరాజు, తె.దే. పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, శ్రీ వెంకయ్యనాయుడు ప్రభృతులు వాహనంలోకి ప్రవేశించారు.

ఉదయం

7-00 ఉదయం ప్రసారాలు
8-00 ప్రత్యేక కార్యక్రమం
8-26 జానపద నృత్యం
8-35 సమర్పిత కార్యక్రమం
9-00 భారతకి భావే (హిందీ సీరియల్)
9-50 మేరా భారత్
10-00 మోభారత్
11-00 స్నేహ్ సిటీ (హిందీ సీరియల్)
11-30 భారత్ ఏక్ ఖోజ్

మధ్యాహ్నం

12-15 ఇంద్ర ధనుస్సు (హిందీ సీరియల్)
1-30 సమర్పి (మరాఠీ చిత్రం)
3-45 క్రీడా ప్రపంచం

సాయంత్రం

5-00 ఆంధ్ర సీరియల్
5-15 మిక్కీ అండ్ డొనాల్డ్
5-45 మా అప్పుర్ మాతి (హిందీ చిత్రం) నూతన్, జితేంద్ర, ముంతాజ్, జయంతి
7-30 తెలుగులో వార్తలు

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 ది వెస్సు కథ
9-30 ఆంధ్ర వార్తలు
9-50 ఫోకస్
10-20 కథక్ నృత్యం: శ్యామాభట్
10-50 బరన్ అండ్ స్టీల్ (డాక్యుమెంటరీ)
11-15 వార్తల్లో ముఖ్యాంశాలు

ఆకాశవాణి 30-7-89 ఆదివారం

ఉదయం

6-10 సూర్యస్తుతి
7-00 భక్తిమధ
7-30 అమరవాణి
7-40 ఈ నెల పాట
8-30 సైన్స్ సీరియల్
8-50 శ్రీమతి పేమూరి వనజాక్షి గాత్ర కచేరి
10-15 రంగస్థలి: శ్రీ ఆర్. ఎల్. కాంతారావు, శ్రీ వై. గోపాలరావు

మధ్యాహ్నం

12-05 కృష్ణ కథా తరంగిణి: ఉషశ్రీ
2-10 శ్రీ అట్లూరి మల్బారావు బృందం: నాదస్వరం

సాయంత్రం

6-25 పల్లె సీమలు
7-15 పంటసీమలు
8-00 వయోజన విద్య